విశాలాంధ్ర
కృష్ణా జిల్లా

పోలియో డే విజయవంతం చేద్దాం

విశాలాంధ్ర-గుడివాడ : ఈనెల 21వ తేదీన జరిగే పోలియో డేను అందరం కలిసి విజయవంతం చేద్దామని గుడివాడ పామర్రు ఎమ్మెల్యేలు వెనిగండ్ల రాము, వర్ల కుమార్ రాజాలు పిలుపునిచ్చారు. గురువారం స్థానిక ఏలూరురోడ్డులోని టిడిపి కార్యాలయంలోని ప్రజా వేదికలో పోలియో డే ప్రచార పోస్టర్లను ఎమ్మెల్యేలు రాము, కుమార్ రాజా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గుడివాడ, పామర్రు నియోజకవర్గాల ప్రజలందరూ పోలియో డే సందర్భంగా ఈనెల 21వ తేదీన తమ సమీప ప్రాంతాల్లో ఏర్పాటు చేసే పోలియో బూత్ లలో ఐదేళ్ల లోపు చిన్నారులు అందరికీ పోలియో చుక్కలు తప్పనిసరిగా వేయించాలని విజ్ఞప్తి చేశారు. పోలియోపై నిరంతర విజయం పేరుతో ప్రభుత్వం పెద్ద ఎత్తున నిర్వహిస్తున్న పోలియో డే కార్యక్రమాలను మనందరం కలిసి విజయవంతం చేద్దామని పిలుపునిచ్చారు. అధికారులతో పాటుగా, కూటమి శ్రేణులు కూడా స్వచ్ఛందంగా ముందుకు వచ్చి ప్రజలకు అవగాహన కల్పించి చిన్నారులు పోలియో చుక్కలు వేయించుకునేలా కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ ఎస్ మనోహర్, మెడికల్ ఆఫీసర్ సురేష్, మున్సిపల్ ఎంఈ ప్రసాద్, డాక్టర్ శ్వేత,ఎంవి ప్రసాద్, జనసేన నాయకులు బూరగడ్డ శ్రీకాంత్, టిడిపి నాయకులు చాట్ల రమేష్, ఏఎన్ఎం, ఆశ వర్కర్స్, మున్సిపల్ ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు.

ఉద్యం రిజిస్ట్రేషన్‌పై అవగాహన

విశాలాంధ్ర-అవనిగడ్డ : ఔత్సాహిక పారిశ్రామికవేత్తలను ప్రోత్సహించి వారికి వివిధ రాయితీలు అందించాలనే లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం పలు చర్యలు చేపడుతోందని జిల్లా పరిశ్రమల కేంద్రానికి చెందిన పరిశ్రమల ప్రోత్సాహక అధికారి వై. నాగేంద్ర భూపాల్ అన్నారు. అందులో భాగంగా ఇప్పటివరకు ఉద్యం రిజిస్ట్రేషన్ పొందని సూక్ష్మ, చిన్న మరియు మధ్య తరహా పరిశ్రమలు, వ్యాపార సంస్థలను ఉద్యం రిజిస్ట్రేషన్ పోర్టల్‌లో నమోదు చేయించేందుకు జిల్లా పరిశ్రమల కేంద్రం ఆధ్వర్యంలో, ఏపీఎం శ్రీనివాస్ ఆధ్వర్యంలో గురువారం స్థానిక స్త్రీ శక్తి భవన్ మీటింగ్ హాల్‌లో ఉద్యం రిజిస్ట్రేషన్ అవగాహనా సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న నాగేంద్ర భూపాల్ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం సూక్ష్మ, చిన్న పరిశ్రమల అభివృద్ధి కోసం అమలు చేస్తున్న ప్రోగ్రాం ద్వారా అందిస్తున్న వివిధ ప్రోత్సాహకాలను వినియోగించుకుని రంగం మరింత అభివృద్ధి చెందాలని ఆయన ఆకాంక్షించారు. ప్రాధాన్యతా రంగంలోని ప్రభుత్వం అందించే రుణ సదుపాయాలు, సబ్సిడీలు పొందాలంటే ఉద్యం రిజిస్ట్రేషన్ సర్టిఫికెట్ తప్పనిసరి అని స్పష్టం చేశారు. అందువల్ల ప్రతి పారిశ్రామికవేత్త, వ్యాపారవేత్త తమ వ్యాపారాలకు సంబంధించిన ఉద్యం రిజిస్ట్రేషన్ సర్టిఫికెట్‌ను తప్పనిసరిగా పొందాలని సూచించారు. అనంతరం ఏపీఎం శ్రీనివాస్ మాట్లాడుతూ, ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాల ద్వారా అందించే సహకారాన్ని సద్వినియోగం చేసుకుని అర్హులైన ప్రతి ఒక్కరూ లబ్ధి పొందాలని కోరారు. ఈ అవగాహనా సదస్సుకు పలువురు పారిశ్రామికవేత్తలు, వ్యాపారవేత్తలు హాజరై ఉద్యం రిజిస్ట్రేషన్ ప్రక్రియపై వివరాలు తెలుసుకున్నారు.

రోడ్లు పరిశీలించిన చీఫ్ ఇంజినీర్

విశాలాంధ్ర, కూచిపూడి : పామర్రు నియోజకవర్గంలోని మువ్వ మండలంలో జరుగుతున్న రెండు రహదారుల పనులను గురువారం సాయంత్రం రోడ్లు భవనాలశాఖ చీఫ్ ఇంజనీర్ వి.కే విజయశ్రీసిబ్బందితో కలిసి పరిశీలించారు. ఎస్ఈ జీవి భాస్కరరావు, ఈ.ఈ. ఎస్.లోకేశ్వరరావు, డి.ఈ. ఈ.టి.సంగీత, ఏ.ఈ.ఈ. పిసురేష్ బాబు (మొవ్వ సెక్షన్) పాల్గొన్నారు. ఈ సందర్భంగా మహాకవి క్షేత్రయ్య ఆరాధ్య దైవమైన మొవ్వ శ్రీ రుక్మిణీ సత్యభామ సమేత శ్రీ వేణుగోపాలస్వామి దేవాలయాన్ని సందర్శించి అర్చకులు నిర్వహించిన ప్రత్యేక పూజలోపాల్గొన్నారు.

బాల్యవివాహాలు వద్దు.. చదివే ముద్దు

విశాలాంధ్ర, కూచిపూడి : మొవ్వ పిఎంశ్రీ శ్రీ మండవ కనకయ్య జెడ్పీ హైస్కూల్లో గురువారం సాయంత్రం మొవ్వ ఐసిడిఎస్ ప్రాజెక్టు ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న బాల్య వివాహ రహిత ఆంధ్రప్రదేశ్ వందరోజుల ప్రోగ్రాంలో భాగంగా గురువారం విద్యార్థులతో ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు నిమ్మగడ్డఉమాశ్రీ, ఐసిడిఎస్ సూపర్వైజర్లు ఏఎస్ కళ్యాణి, వి రత్నమాల, అంగన్వాడీ కార్యకర్తలు పాల్గొన్నారు.

వేములపల్లికి నివాళులు

విశాలాంధ్ర-మోపిదేవి : మోపిదేవి మండలం నాగాయతిప్పలో గురువారం మాజీ పీఏసీఎస్ అధ్యక్షులు, టీడీపీ సీనియర్ నాయకులు వేములపల్లి వెంకట్రామయ్య సంస్మరణ సభ జరిగింది. ఈ సందర్భంగా వారి చిత్రపటానికి ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్, నియోజకవర్గ యువనాయకులు మండలి వెంకట్రామ్ పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఎమ్మెల్యే బుద్ధప్రసాద్ మాట్లాడుతూ వెంకట్రామయ్య టీడీపీ ఆవిర్భావం నుంచి నందమూరి తారక రామారావుతో సాన్నిహిత్యం ఉన్నప్పటికీ, ఏనాడూ పదవుల కోసం పైరవీలు, సిఫార్సులకు పోకుండా పార్టీ అభివృద్ధి, గ్రామ అభివృద్ధికే ప్రాధాన్యత ఇచ్చే వారని తెలిపారు. వెంకట్రామయ్య మృతి టీడీపీకి, ఈ ప్రాంతానికి తీరని లోటు అన్నారు. ఈ కార్యక్రమంలో మోపిదేవి మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు నడకుదిటి జనార్ధన్ రావు, మాజీ సర్పంచ్ రావి నాగేశ్వరరావు, పిఎసిఎస్ అధ్యక్షులు బల్లా ప్రసాద్, పుప్పాల ఏసు, డోగుపర్తి బాల కోటేశ్వరరావు,శివరాం పాల్గొన్నారు.

నేటి ఆధునిక యుగంలో సాంకేతికతతో
విద్యావ్యవస్థలో అనేక మార్పులు

వెంకయ్యనాయుడు

విశాలాంధ్ర-గుడివాడ : ఏఎన్ఆర్ కళాశాల ముగింపు వజ్రోత్సవ వేడుకల్లో ముఖ్యఅతిథిగా పాల్గొన్న మాజీ ఉపరాష్ట్రపతి ముప్పవరపు వెంకయ్య నాయుడు. కళాశాల వజ్రోత్సవ పైలాన్ ఆవిష్కరించారు. ఈ వేడుకల్లో పాల్గొన్న హైకోర్టు న్యాయమూర్తి బట్టు దేవానంద్, ఎమ్మెల్యేలు డాక్టర్ కామినేని శ్రీనివాస్, వెనిగండ్ల రాము, వర్ల కుమార్ రాజా, మాజీ కేంద్ర మంత్రి కావూరి సాంబశివరావు, రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రావి వెంకటేశ్వరరావుతో పాటు వివిధ రంగాల ప్రముఖులు,అక్కినేని కుటుంబ సభ్యులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో మాజీ ఉప రాష్ట్రపతి వెంకయ్య నాయుడు మాట్లాడుతూ దేశంలో విద్యా వ్యవస్థలో వస్తున్న మార్పులను గమనించాలన్నారు. రానున్న ఏ.ఐ సాంకేతికతతో విద్యా వ్యవస్థలో అనేక మార్పులు రానున్నాయి. నేటి ఆధునిక యుగంలో స్కిల్ డెవలప్మెంట్ ఎంతో అవసరం. నైపుణ్యం లేకుంటే ఎంత టెక్నాలజీ ఉన్న ఉపయోగం ఉండదన్నారు. ఇప్పుడు సోషల్ మీడియా పోకడలు చూస్తున్నాం. ఏ.ఐ రాకతో మన ప్రమేయం లేకుండానే మరిన్ని విచిత్రాలను చూస్తామన్నారు. విద్యా ఉపాధితో పాటు విజ్ఞానం కూడా నేర్పాలి. ఉపాధ్యాయులు, పిల్లలకు సంస్కారంతో కూడిన చదువు నేర్పాలి. చరిత్రలో మనం అనేక సవాళ్లను విజయవంతంగా ఎదుర్కొన్నాం. ఇతర భాషలకు ప్రాధాన్యమిస్తూనే, మన ప్రాంతాల్లో అమ్మ భాషతో మాట్లాడాలి. ప్రజలు సాంకేతిక పరిజ్ఞానాన్ని సద్వినియోగం చేసుకుంటూనే, మన పద్ధతులు, సంప్రదాయాలు వైపు పయనించాలన్నారు. పూర్వం రాజులు కలిసి లేక పోవడంతోనే దేశాన్ని దోచుకున్నారు. నేడు ప్రతి ఒక్కరు కుటుంబం, సమాజంలో కలిసి ఉండాలన్నారు. నాటి రోజుల్లో విద్య సంపదను మనకు అందించిన మహనీయులను స్మరించుకోవాలి. నేడు వ్యక్తిత్వ వికాసానికి అవకాశం లేకుండా విద్యా సంస్థలు అపార్ట్ మెంట్ల సంస్కృతిలో నడుస్తున్నాయి. విద్యా వ్యవస్థలో మార్పులు తెచ్చే దిశగ ప్రభుత్వాలు చర్యలు తీసుకోవాలి. నేడు దేశం డిజిటల్, రోడ్లు, విమానయాన, ఇలా అన్ని రంగాల్లో దేశం ముందుకు దూసుకు పోతుంది. నేడు భారతీయ దృక్కోణంలో చరిత్రను తిరిగి రాస్తున్నారు. ఇంగ్లీషు వాడి చరిత్రను చెత్త బుట్టలో పడేయాలన్నారు. అక్కినేని కళాశాల విశ్వవిద్యాలయంగా అభివృద్ధి చెందాలి. గొప్ప నటుడిగానే కాక విద్యా దాతగా, మరణించిన తర్వాత కూడా నేటికి చిరస్థాయిగా నిలిచి ఉన్నారన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల యాజమాన్యం, పూర్వ విద్యార్థులు, ఉపాధ్యాయులు. విద్యార్థులు పాల్గొన్నారు.

రైతులను దోచేస్తున్న మిల్లర్లు

విశాలాంధ్ర-గన్నవరం : తేమ శాతం పేరుతో రైతులను మిల్లర్లు దోచేస్తున్నారని సీపీఐ నియోజకవర్గ కార్యదర్శి కాట్రగడ్డ రామచంద్ర జోషి విమర్శించారు. గురువారం ముదిరాజ్‌పాలెం గోపవరపుగూడెం రైతులతో ప్రభుత్వం ధాన్యం కొనుగోలు పై రైతులను అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా రైతు మాట్లాడుతూ మిషన్ కోత కోసి ధాన్యం ఆరబెట్టిన ధాన్యాన్ని రైతు భరోసా కేంద్రంలో తేమ శాతం చూపించి 17% ఉన్న తేమ శాతం ని మిల్లర్లకు ట్రాక్టర్లు లారీలతో తీసుకువెళ్లగా అక్కడ మిల్లర్లు తేమశాతం చూసి 20% శాతం చూపిస్తుందని తీసుకువెళ్లి 17%తో తీసుకురావాలని రైతులను తిప్పి పంపుతున్నారని రైతు తెలిపారు. లేని పక్షంలో బస్తాకి నాలుగు కేజీలు నుండి లేక వంద రూపాయలు తగ్గిస్తామని రైతుల్ని డిమాండ్ చేస్తున్నాం మిల్లర్లు అని రైతు తెలిపారు. చేసేదేమీ లేక చిన్నసన్నకారు రైతులు అక్కడకే అమ్మేస్తూ వస్తున్నారు. బ్లాక్ మార్కెట్లో యూరియా కొని పంట పండిస్తే ఎకరకు 20 వేలు నుండి 25 వేలు ఖర్చులు అసలే ముంతా తుఫాన్ వలన మాసు గాయి వచ్చి రైతులు దిగుబడి రాక గిట్టుబాటు ధర లేక అప్పులు ఊబీలో కురికి . పోతున్నారని ఆయనకు తెలిపారు. ప్రభుత్వం చెప్పేది ఒకటి ఇక్కడ మిల్లర్లు చేసేది ఒకటి ని రైతు అంటున్నారు. సరైన మార్కెట్ ధర ఇవ్వపోగా రైతు నుండి కోత విధిస్తున్న మిల్లర్లు అని రైతులు వాపోతున్న. ప్రభుత్వము రైతుకు గిట్టుబాటు ధర మార్కెట్ ధర అందేల చర్యలు తీసుకుని రైటును పిడిస్తున్న మిల్లర్లపై సరైన చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. పట్టణ కార్యదర్శి నూతక్కి రామ్మోహన్రావు సహాయ కార్యదర్శి చాగంటిపాటి వెంకటేశ్వరరావు పాల్గొన్నారు.

బాల్య వివాహ రహిత సమాజాన్ని నిర్మిద్దాం : ప్రశాంతి

విశాలాంధ్ర-ఉయ్యూరు : బాల్య వివాహాల రహిత ఆంధ్రప్రదేశ్ గా తీర్చిదిద్దేందుకు విద్యార్థులు అవగాహన కలిగి ఉండాలని జిల్లా బాలల ప్రొటెక్షన్ ఆఫీసర్ ప్రశాంతి అన్నారు. బాలల రక్షణ సంస్థ, ఐసిడిఎస్ సంయుక్త ఆధ్వర్యంలో బాల్య వివాహ ముక్తభారత్ 100 రోజుల ప్రచార కార్యక్రమంలో భాగంగా గ్రామ గ్రామాన ప్రజలకు విద్యార్థులకు అవగాహన కల్పిస్తున్నారు. దీనిలో భాగంగా మండలంలోని కడవకొల్లు, ముదునూరు జిల్లా పరిషత్తు పాఠశాలలో గురువారం అవగాహన కార్యక్రమం నిర్వహించారు. అనంతరం విద్యార్థులలో మానవ హారం నిర్వహించి ప్రతిజ్ఞ చేశారు. కార్యక్రమంలో ఐసిడిఎస్ సూపర్వైజర్ బేబీ సరోజినీ, ఆయా సచివాలయ మహిళా సంరక్షణ కార్యదర్శులు, ముదునూరు పాఠశాల ప్రధానోపాధ్యాయులు శకుంతలా దేవి, కడవకొల్లు హెచ్ఎం ఉపాధ్యాయులు, విద్యార్థులు, పాల్గొన్నారు.

నైపుణ్యాన్ని వెలికి తీసేందుకు సైన్స్ ప్రదర్శన : ఎంఈఓ

విశాలాంధ్ర-పెడన : విద్యార్థుల్లో దాగి ఉన్న నైపుణ్యాన్ని వెలికి తీసేందుకు సైన్స్ ప్రదర్శనలు ఉపయోగపడతాయని మండల విద్యాశాఖ అధికారిణి ఎస్. సలోమి అన్నారు. ఈ మేరకు గురువారం పెడన మండలంబల్లిపర్రు గ్రామంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్, గురుకుల పాఠశాల లో సైన్స్ ఫెయిర్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంఈఓ మాట్లాడుతూ విద్యార్థులు ప్రయోగాల పట్ల ఆసక్తిని పెంపొందించుకోవాలని మరియు భావి భారత శాస్త్రవేత్తలుగా ఎదగాలని సూచించారు. మండల విద్యాశాఖ అధికారి -2 వై.వి. హరనాథ్ మాట్లాడుతూ విద్యార్థులు శాస్త్ర సాంకేతిక రంగాల్లో రాణించేలా ప్రోత్సహించాలని ఉపాధ్యాయులకు సూచించారు. కాగా పలు పాఠశాలలకు చెందిన విద్యార్థుల ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి. ప్రతిభ చూపిన వారికి ఎంఈఓలు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో పెడన మండల సైన్సు ఉపాధ్యాయులు, బల్లి పర్రు. గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్ తదితరులు పాల్గొన్నారు

యూనిఫైడ్ ఫ్యామిలీ సర్వే

విశాలాంధ్ర-కూచిపూడి : మొవ్వ మండలంలోని 16 సచివాలయాలలో గురువారం నుంచి యూనిఫైడ్ ఫ్యామిలీ సర్వేను సచివాలయ సిబ్బంది ప్రారంభించారు. ఈ ఏడాది డిసెంబర్ 18వ తేదీ నుంచి ప్రారంభించి 2026వ సంవత్సరం జనవరి 12 వరకు నిర్వహించే ఈ సర్వేలో ఆ కుటుంబ సభ్యుల పూర్తి వివరాలను సేకరించి త్వరలో ఫ్యామిలీ బెనిఫిట్ కార్డ్ అందించనున్నట్లు అధికారులు వెల్లడించారు. బుధవారం ఎంపీడీవో డి సుహాసిని ఆధ్వర్యంలో అవగాహన సమావేశం నిర్వహించగా డిప్యూటీ ఎంపీడీవో ఎస్ శ్రీలక్ష్మి పర్యవేక్షణలో మండల రిసోర్స్ పర్సన్ శిక్షణ పొందినకాజ-2 వెల్ఫేర్ అండ్ ఎడ్యుయేషన్ అసిస్టెంట్ రాజశేఖర్ తన సహచర సిబ్బందికిశిక్షణనిచ్చారు..

‘పది’లో 100 రోజుల ప్రణాళిక : డివైఈఓ రవికుమార్

విశాలాంధ్ర-గుడివాడ : రాష్ట్ర ప్రభుత్వం పదవ తరగతి విద్యార్థులలో ఉత్తీర్ణతను గణనీయంగా పెంచే ఉద్దేశంతో ప్రత్యేకంగా చేపట్టిన 100 రోజుల కార్యాచరణ ప్రణాళికను ఉపాధ్యాయులందరూ చిత్తశుద్ధితో విజయవంతం చేయాలని గుడివాడ డివిజన్ ఉప విద్యాశాఖధికారి కె.రవికుమార్ అన్నారు. గురువారం ఏజికె మున్సిపల్ పాఠశాలలో గుడివాడ డివిజన్లోని హిందీ ఉపాధ్యాయులకు జరుగుతున్న ఓరియంటేషన్ క్లాసెస్‌ను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ 10వ తరగతి విద్యార్థులు 100శాతం ఉత్తీర్ణత కోసం సబ్జెక్టు ఉపాధ్యాయులకు ఈనెల 18 నుండి 30వ తేదీ వరకు ప్రత్యేక ఓరియంటేషన్ తరగతులు నిర్వహిస్తున్నామన్నారు. రాష్ట్రవ్యాప్తంగా హిందీ సబ్జెక్టులో 98శాతం ఉత్తీర్ణత శాతం ఉంటుందని, దానికి తగ్గట్టుగా ప్రతి విద్యార్థికి కూడా ఎక్కువ మార్కులు వచ్చే విధంగా ఉపాధ్యాయుల కృషి చేయాలన్నారు. ఈ ఓరియంటేషన్ తరగతులకు గుడివాడ డివిజన్లోని 63 పాఠశాలలోని 78 మంది ఉపాధ్యాయులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కామన్ పరీక్షల బోర్డు కార్యదర్శి విజయ్, గుడివాడ ఎంఈఓ 1 సిహెచ్ రజిని, ఎంఈఓ 2 బి.బాలాజీ, పాఠశాల ప్రధానోపాధ్యాయుడు టి.నరేంద్రబాబు, అప్ కాస్ట్ కోఆర్డినేటర్ ఎం.శ్రీనివాసరావు, సబ్జెక్టు రిసోర్స్ పర్సన్లు షేక్ మేరా హుస్సేన్, రమణ తదితరులు పాల్గొన్నారు.

చంద్రబాబుకు ఎకనామిక్ టైమ్స్ అవార్డు గర్వకారణం : మండలి

విశాలాంధ్ర-అవనిగడ్డ: రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకు ‘ది ఎకనామిక్ టైమ్స్’ ప్రతిష్టాత్మకమైన ‘బిజినెస్ రిఫార్మర్ ఆఫ్ ది ఇయర్ - 2025’ అవార్డును ప్రకటించడం గర్వకారణమని అవనిగడ్డ ఎమ్మెల్యే డాక్టర్ మండలి బుద్ధప్రసాద్ అన్నారు. గురువారం అవనిగడ్డలో తమ కార్యాలయంలో ఆయన మీడియాతో మాట్లాడుతూ గత 18 నెలల్లో రాష్ట్రానికి దాదాపు రూ.10.7 లక్షల కోట్ల విలువైన పెట్టుబడులను ఆకర్షించి రికార్డు సృష్టించారని హర్షం వ్యక్తం చేశారు. ముఖ్యమంత్రి చంద్రబాబు రాష్ట్రానికి నిజమైన సీఈఓ పాలనలో వేగం, పారదర్శకత, టెక్నాలజీని జోడించి ఒరిజినల్ సీఈఓ ముఖ్యమంత్రిగా తన ప్రత్యేకతను మరోసారి చాటుకున్నారని తెలిపారు. ఈ అవార్డుఆంధ్రప్రదేశ్ పునర్నిర్మాణానికి మరియు అభివృద్ధికి దక్కిన గుర్తింపుగా, తెలుగు ప్రజలకు, తెలుగుజాతికి దక్కిన గౌరవంగా నిలుస్తుందని బుద్ధప్రసాద్ తెలిపారు.

వందరోజుల ప్రణాళికపై ప్రత్యేక పర్యవేక్షకులు

విశాలాంధ్ర-పమిడిముక్కల: రాష్ట్ర ప్రభుత్వం పదవ తరగతి విద్యార్థులు నూటికి నూరు శాతం ఉత్తీర్ణత సాధించాలని ఉద్దేశ్యంతో ఉన్నత పాఠశాల లో వంద రోజులు ప్రణాళిక సరిగా అమలు చేయుటకు జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ ప్రత్యేక పర్యవేక్షకులను నియమించారు.ఈ సందర్భంగా మండలంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల తాడంకి-జి.బి.రామకృష్ణ, కపిలేశ్వరపురం - వి.సీతారామరాజు హనుమంతపురం -కె.పిచ్చయ్య పమిడిముక్కల-కె.నవీన్ కుమార్ అగినపర్రు -కె.జోబాబు మేడూరు- జి.గణేష్ రెడ్డి చోరగుడి- డాక్టర్ అఖిల ఐనపూరు-డి.తవీర్యా లను నియమించారు. ఈ ప్రత్యేక అధికారులు ప్రతిరోజు పాఠశాలలో వంద రోజుల ప్రణాళిక అమలు అవుతున్నదా లేదా అని పరివేక్షించాలని ఆదేశాల్లో పేర్కొన్నారు.

పల్స్ పోలియోకి పూర్తిస్థాయి ఏర్పాట్లు

విశాలాంధ్ర-పమిడిముక్కల: అప్పుడే పుట్టిన బిడ్డ నుండి ఐదు సంవత్సరాల లోపు పిల్లలకు ఈనెల 21 తేదీ ఆదివారం పల్స్ పోలియో చుక్కలు వేసేందుకు మండల స్థాయిలో పూర్తి ఏర్పాట్లు చేసినట్లు ఎంపీడీవో సీతారామరాజు తెలిపారు. గురువారం మండల పరిషత్ కార్యాలయంలో పల్స్ పోలియోపై

వైద్యాధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మండలములో 38 పోలియో బూత్ ల ద్వారా 3629 మంది చిన్నారులకు పోలియో చుక్కలు వేయుటకు సిద్ధం చేసినట్లు వైద్యాధికారులు తెలిపారు. పోలియో చుక్కలు అనంతరం ఇంటింటి సర్వే కూడా చేస్తారని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో తాసిల్దార్ నవీన్ కుమార్ ఎంఈఓ శ్రీనివాస్ వైద్యాధికారులు డాక్టర్ అఖిల (వీరంకిలాకు) యం.బాలాజీ(కపిలేశ్వరపురం) అంగన్వాడి కార్యకర్తలు వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

విద్యార్థులను ఉత్తేజపరిచిన ఎగ్జిబిట్స్

విశాలాంధ్ర, కూచిపూడి : మొవ్వ మండల విద్యాశాఖ ఆధ్వర్యంలో గురువారం జెడ్పీ పాఠశాలలో నిర్వహించిన మండల స్థాయి సైన్స్ ప్రదర్శనలలో ప్రదర్శించిన అంశాలు పిల్లలలో ఉత్తేజ కలిగించాయి. మండలంలోని 9 హైస్కూల్స్, ఒక ఎయిడెడ్ ఉన్నత పాఠశాల నుంచి ఎగ్జిబిట్స్.ను ప్రదర్శించారు. జిల్లా స్థాయి/డివిజన్ పోటీలకు పాల్గొంటారు. ఈకార్యక్రమాలనుమొవ్వ ఎంఈఓ-2 కే శ్రీలక్ష్మి, మొవ్వ హై స్కూల్ హెచ్ఎం నిమ్మగడ్డ ఉమాశ్రీపర్యవేక్షించారు.

గూడూరు మండలంలో ఎమ్మెల్యే కాగిత సుడిగాలి పర్యటన

విశాలాంధ్ర మచిలీపట్నం టౌన్ : పెడన నియోజకవర్గం గూడూరు మండలంలో శాసనసభ్యులు కాగిత కృష్ణప్రసాద్ గురువారం సుడిగాలి పర్యటన చేసారు. గూడూరు పంచాయితీ పరిధిలో ఇల్లు కాలిపోయిన కుటుంబాన్ని పరామర్శించి ఆర్థిక సాయం చేసారు. అనంతరం స్థానిక కమ్యూనిటీ హెల్త్ సెంటర్ ను ఆకస్మికంగా తనిఖీ చేసి అక్కడి రోగులను వైద్యులను అడిగి సమస్యలను తెలుసుకున్నారు. ఈ సందర్భంగా వైద్య బృందానికి పలు సూచనలు చేసారు. తన కృషితో వచ్చిన ట్రాన్స్ఫర్ సోలార్ సిస్టం ఏర్పాట్లు పరిశీలించిన ఎమ్మెల్యే ఇటీవల గూడూరులో చనిపోయిన వారింటికి వెళ్లి పరామర్శించారు. కలపటం, తరకటూరు గ్రామాల్లో అస్వస్థతకు గురైన తెలుగుదేశం పార్టీ నాయకులను పరామర్శించడం జరిగింది. ఈ కార్యక్రమంలో గూడూరు మండల పార్టీ అధ్యక్షులు డిసి చైర్మన్ పోతన స్వామి, మాజీ సర్పంచ్ రామోజీ, కోలపల్లి రజని, ఎస్ఎస్‌కె. ఆంజనేయులు, బేతాళ స్వామి, రాసిశెట్టి దుర్గారావు, కాట్రగడ్డ సత్యన్నారాయణ, సోమయ్య, మత్తి సుబ్రహ్మణ్యం, కాట్రగడ్డ కృష్ణ, సలీం, కట్టరెడ్డి నాగ మురళి, కేశవ, అంబటి అప్పయ్య, మహమ్మద్ యాసిన్ అబ్దుల్లా బేగ్, బచ్చుల రామాంజనేయులు, ఎర్రబోతు శివయ్య, కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

పదవ తరగతిలో నూరు శాతం ఉత్తీర్ణతే లక్ష్యం

విశాలాంధ్ర-కూచిపూడి : పదవ తరగతి పబ్లిక్ పరీక్షలకు ప్రతి విద్యార్థి కష్టపడి చదివి నూరు శాతం ఉత్తీర్ణత సాధించి లక్ష్యాన్ని చేరుకోవాలని ఉయ్యూరు డివిజన్ ఉప విద్యాశాఖాధికారిణి ఐ. పద్మారాణివి సూచనలు ఇచ్చారు. డిసెంబర్ 5వ తేదీ నుంచి మార్చి 15వ వరకు పదవ తరగతి విద్యార్థులకు కొనసాగే వంద రోజులు యాక్షన్ ప్లాన్ అమలులో భాగంగా ఆమె గురువారం మొవ్వ మండలంలోని నిడుమోలు జెడ్పీ పాఠశాల ఫ్లస్‌లోని పదవ తరగతి విద్యార్థులను పరిశీలించారు. డి.వై.ఈ.వో, ఎంఈఓ-1 ఏ భాను ప్రకాష్, హెచ్ఎం కాసాని అరుణ పాల్గొన్నారు.

తహశీల్దార్ హరినాథ్‌కు సన్మానం

విశాలాంధ్ర-మోపిదేవి : మోపిదేవి ఖరీఫ్ సీజన్ కు సంబంధించి ధాన్యం కొనుగోలు ప్రక్రియ రైతులకు ఏ విధమైన ఇబ్బందులు కలుగకుండా విజయవంతంగా పూర్తయ్యేలా సహకరించినందుకు మోపిదేవి తాసిల్దార్ యం హరినాథ్‌ను రావివారి పాలెం (మోపిదేవి) పిఎసిఎస్ అధ్యక్షులు పరుచూరి శ్రీనివాస రావు ఘనంగా సత్కరించారు. గురువారం ఉదయం మోపిదేవి రెవెన్యూ కార్యాలయంలో తాసిల్దార్‌ను కలిసి ఈ ఏడాది ఖరీఫ్ సీజన్ లో వెంకటాపురం రైతు సేవా కేంద్రం పరిధిలో 90% పైగా వరి కోతలు యంత్రము ద్వారా పూర్తిచేయగా, రైతులకు అసౌకర్యం కలగకుండా పూర్తిస్థాయిలో కొనుగోలు చేసి నగదు చెల్లించడం జరిగింది అన్నారు. రైతులకు అవసరమైనంత మేర గోనెసంచులు, తుఫాను సమయంలో టార్పాలిన్లు పంపిణీ చేయడం , వాహనాలు సమకూర్చి ధాన్యాన్ని సకాలంలో రైతు సేవా కేంద్రం నుండి మిల్లు కు తరలించేలా పూర్తిస్థాయిలో సహకరించిన తాసిల్దార్ కు పిఏసిఎస్ చైర్ పర్సన్ శ్రీనివాసరావు అభినందనలు తెలియజేసి శాలువా, పూలమాలలతో సత్కరించారు.

వ్యాసరచన పోటీల్లో విజేతలకు బహుమతులు

విశాలాంధ్ర, మచిలీపట్నం : స్థానిక ఈడేపల్లి భగవాన్ శ్రీ సత్య సాయి బాబా వారి మందిరంలో శ్రీ సత్య సాయి మందిర వార్షికోత్సవం, రాష్ట్రస్థాయి శ్రీ సత్యసాయి వ్యాసరచన పోటీల జిల్లా బహుమతి ప్రదానోత్సవం అత్యంత వైభవంగా గురువారం నిర్వహించినారు. ఈ సందర్భంగా విశిష్ట అతిథిగా విచ్చేసిన, జిల్లా విద్యాశాఖ అధికారి యు వి సుబ్బారావు మాట్లాడుతూ, రాష్ట్రస్థాయిలో వ్యాసరచన పోటీలు నిర్వహించడం, మన జిల్లా నుంచి ఎక్కువమంది విద్యార్థిని విద్యార్థులు అందులో పాల్గొనడం, ఆనంద దాయకమని ఆయన అన్నారు. 15 రోజులు ముందు ఎన్టీఆర్ జిల్లా డీఈఓగా ఉన్న సమయంలో, అక్కడ కార్యక్రమంలో కూడా పాల్గొన్నానని, ఈ అవకాశాన్ని ఇచ్చిన బాబాకి భక్తి పూర్వక నమస్కారాలు తెలియజేసుకుంటూ, బుడమేరు, వరదల సమయంలో శ్రీ సత్యసాయి సేవా సంస్థలు చేసిన సేవలు అనిర్వచనీయమైన ఆయన కొనియాడారు. జిల్లా అధ్యక్షులు కొమరగిరి చంద్రశేఖర్ మాట్లాడుతూ, శ్రీ సత్యసాయి సేవా సంస్థలు ప్రపంచవ్యాప్తంగా, అనేక కార్యక్రమాలు నిర్వహిస్తూ .. ప్రశాంతి నిలయంలో స్వామివారి శతవాసి జన్మదిన ఉత్సవాలు వైభవంగా నిర్వహించినట్లు ఆయన తెలిపారు. జిల్లా విద్యా విభాగ సమన్వయకర్త, డి.సాయి జ్యోతి మాట్లాడుతూ, గత మూడు సంవత్సరాలుగా కృష్ణాజిల్లాలో వ్యాసరచన పోటీలకి హాజరైన విద్యార్థినీ, విద్యార్థు లకు వివరములను బహుమతులను నివేదికను అందించారు. సమితి కన్వీనర్ పోతు కూచి ఆంజనేయ కుమార్ మాట్లాడుతూ, మచిలీపట్నం సత్యసాయి సేవా సమితి నిర్వహిస్తున్న కార్యక్రమాలను వివరించారు.శ్రీ సత్య సాయి బాలవికాస్ చిన్నారులచే, సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో, శరత్ చంద్ర ఐఏఎస్ అకాడమీ డైరెక్టర్, శరత్చంద్ర, ప్రగతి విద్యాసంస్థల డైరెక్టర్, యస్ పూర్ణచంద్రరావు, జిల్లా ఆధ్యాత్మిక సమన్వయకర్త, డి. మోహన్ రావు, పి వరప్రసాద్ శ్రీమతి కళ్యాణి, కాళికాదేవి,బొడ్డపాటి శైలజ , పోతుకుచి నాగమణి , వై సాయిబాబు ఎంపీ రామ్మూర్తి, కురాళ్ళఅనిల్, సమితి కన్వీనర్లు, జిల్లా పదాధికారులు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

గంజాయి మత్తులో యువకుడు వీరంగం!

విశాలాంధ్ర-విజయవాడ (క్రైం): విజయవాడ అజిత్ సింగ్‌నగర్‌లో గంజాయి ముఠాల ఆగడాలు మితిమీరిపోతున్నాయి. పట్టపగలే అజిత్ సింగ్ నగర్ లూనా సెంటర్‌లో గంజాయి మత్తులో యువకుడు సృష్టించిన బీభత్సం స్థానికులను తీవ్ర భయాందోళనలకు గురి చేసింది. పాత గొడవల నేపధ్యంలో రామకృష్ణాపురంకు చెందిన యోగేష్ గంజాయి ముత్తులో ఓ ఇంటికి వెళ్లి వీరంగం సృష్టించాడు. ఓ మహిళా నివాసమంటున్న ఇంటి వద్దకు వెళ్లి రాళ్లతో తలుపులు, కిటికీలు ధ్వంసం చేశాడు. భయంతో బాధితులు ఇంటి లోపలే ఉండిపోయారు. మహిళ కుమాడిని చంపేస్తానంటూ బెదిరించినట్లు స్థానికులు తెలిపారు. గంట పాటు అక్కడే ఉండి హల్‌చల్ చేశాడు. బాధితుల ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేశారు. అజిత్ సింగ్ నగర్ ప్రాంతాల్లో గంజాయి విక్రయాలు, వాడకం పెరిగిపోవడం వల్లే ఇలాంటి ఘటనలు తరుచు జరుగుతున్నాయని, గంజాయి బ్యాచ్ పై ఉన్నతాధికారులు చర్యలు తీసుకోవాలని స్థానిక ప్రజలు కోరుతున్నారు.

'పీపీపీ' వెంటనే రద్దు చేయాలి

వైద్య కళాశాలల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా.. సీపీఐ ధర్నా

విశాలాంధ్ర-విజయవాడ: రాష్ట్రంలోని ప్రభుత్వ వైద్యకళాశాలలను పబ్లిక్- ప్రైవేట్- పార్టనర్‌షిప్ (పీపీపీ) విధానంలో చంద్రబాబు ప్రభుత్వం చేపడుతున్న ప్రైవేటీకరణ విధానాలకు వ్యతిరేకంగా రాష్ట్ర వ్యాప్తంగా పిలుపులో భాగంగా గురువారం విజయవాడ ధర్నా చౌక్‌లో సీపీఐ విజయవాడ నగర సమితి ఆధ్వర్యాన ధర్నా నిర్వహించారు. పీపీపీ విధానాన్ని వెంటనే రద్దు చేసి, ప్రభుత్వ వైద్య కళాశాలలను ప్రభుత్వ ఆధ్వర్యంలోనే కొనసాగించాలని, తక్షణమే ప్రభుత్వం జారీజేసిన జీవోలు రద్దు చేయాలని నేతలు నేతలు నినదించారు. ఈ ప్రభుత్వం తన నిర్ణయాన్ని ఉపసంహరించుకునే వరకు రాష్ట్రవ్యాప్తంగా ఉద్యమం కొనసాగుతుందని హెచ్చరించారు. అనంతరం సీపీఐ విజయవాడ నగర కార్యదర్శి జి.కోటేశ్వరరావు అధ్యక్షతన జరిగిన సభ జరిగింది. సీపీఐ జాతీయ కార్యదర్శి కె.రామకృష్ణ మాట్లాడుతూ, పీపీపీ పేరిట ప్రభుత్వరంగ ఆస్తులను కారుచౌకగా కార్పొరేట్లకు ధారాదత్తం చేయడం తగదన్నారు. విద్య, వైద్య రంగాలతో పాటు కీలక ప్రభుత్వ రంగ సంస్థలనూ ప్రైవేటీకరించే ప్రమాదకర విధానాలను ప్రభుత్వం అమలు చేస్తోందని, వాటికి వ్యతిరేకంగా భవిష్యత్‌లో మరిన్ని పోరాటాలు చేస్తామని వెల్లడించారు. సీపీఐ విజయవాడ నగర కార్యదర్శి జి.కోటేశ్వరరావు మాట్లాడుతూ గత వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రభుత్వ హయాంలో వైద్య కళాశాలలకు సంబంధించిన ప్రభుత్వ జీవోలు 107, 108 ద్వారా పేమెంట్ సీట్ల విధానం తీసుకురావడంతో పేద, మధ్యతరగతి విద్యార్థులు తీవ్రంగా నష్టపోయారని ఆందోళన వ్యక్తం చేశారు. నాడు ప్రతిపక్షంలో ఉన్న చంద్రబాబు నాయుడు, నారా లోకేష్..ఈ జీవోలను రద్దు చేస్తామని హామీ ఇచ్చారని, అధికారంలోకి వచ్చిన తర్వాత ఇప్పుడు కొత్తగా జీవో నంబర్ 590 తీసుకువచ్చి వైద్య సీట్లను పూర్తిస్థాయిలో విక్రయానికి పెడుతున్నారని విమర్శించారు.

రాష్ట్ర మేధావుల ఫోరం నాయకులు చలసాని శ్రీనివాసరావు, సీపీఐ ఎన్టీఆర్‌జిల్లా కార్యదర్శి దోనేపూడి శంకర్, ఏఐఎస్ఎఫ్ జాతీయ కార్యవర్గ సభ్యులు వి.జాన్సన్‌బాబు, ఏఐటీయూసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎస్.వెంకట సుబ్బయ్య తదితరులు మాట్లాడుతూ, పీపీపీతో ప్రైవేట్ పరం చేసే ప్రభుత్వ రంగ విధానాల్ని తూర్పారబట్టారు. ఈ ధర్నాలో సీపీఐ విజయవాడ నగర సహాయ కార్యదర్శులు లంకా దుర్గారావు, నక్కా వీరభద్రరావు, నగర కార్యదర్శివర్గ సభ్యులు కేవీ భాస్కరరావు, తాడి పైడయ్య, మూలి సాంబశివరావు, అప్పురుబోతు రాము, కొట్టు రమణారావు, సంగుల పేరయ్య, కార్యవర్గ సభ్యులు డీవీ రమణబాబు, తూనం వీరయ్య, కోడలి ఆనందరావు, దోనేపూడి సూరిబాబు, సింగరాజు సాంబశివరావు, బుద్దే రాజా, మండలపు శ్రీనివాస్, కేఆర్ ఆంజనేయులు, దళిత హక్కుల పోరాట సమితి (డీహెచ్‌పీఎస్) రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కరవది సుబ్బారావు, బుట్టి రాయప్ప, ఇన్సాఫ్ రాష్ట్ర కన్వీనర్ సయ్యద్ అఫ్సర్, విజయవాడ నగర ఏఐవైఎఫ్ విజయవాడ నగర అధ్యక్ష, కార్యదర్శులు కంచర్ల భార్గవ్, లంకా గోవిందరాజులు, ఏఐఎస్ఎఫ్ నగర అధ్యక్ష, కార్యదర్శులు రంజిత్, జగదీశ్, ఆంధ్రప్రదేశ్ మహిళా సమాఖ్య నగర అధ్యక్షులు ఓర్సు భారతి, ఆటో కార్మిక సంఘ నేత గూడేల జనార్థన్, బిల్డింగ్ వర్కర్స్ యూనియన్ అధ్యక్ష, కార్యదర్శులు చీర్ల రామస్వామి, బెవర శ్రీను, హాకర్స్ యూనియన్ కృష్ణ, మారుతీ, మల్లేశ్వరి, ముఠాకార్మిక సంఘ నాయకులు కాకి శ్రీనివాస్, శ్రీనివాసరెడ్డి, బోను శ్రీరాములు పళ్ల ముఠా నాయకులు, విద్యార్థులు, వివిధ ప్రజా సంఘాల నేతలు పెద్దఎత్తున పాల్గొన్నారు. ముందుగా ప్రజానాట్యమండలి రాష్ట్ర అధ్యక్షులు పి.చంద్రానాయక్, నాయకులు ఆర్.పిచ్చయ్య అభ్యుదయ గీతాలు ఆలపించారు.

విశాలాంధ్ర ఎన్టీఆర్ జిల్లా

ప్రతిరోజు నీటి పరీక్షలు ఖచ్చితంగా నిర్వహించాలి

నగరపాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర

విశాలాంధ్ర-విజయవాడ కార్పొరేషన్ : ప్రతిరోజు నీటి పరీక్షలు ఖచ్చితంగా నిర్వహించి ప్రజలకు సురక్షితమైన నీటిని అందించాలని నగరపాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర అధికారులను ఆదేశించారు. నగర పర్యటనలో భాగంగా కమిషనర్ గురువారం వేముల శ్యామలాదేవి రోడ్డు, ఏఎస్ రామారావు రోడ్డు, క్రీస్తురాజపురం, గంగిరెద్దుల దిబ్బ, మహానాడు రోడ్డు ప్రాంతాల్లో పర్యటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతిరోజు నీటి పరీక్షలు ఖచ్చితంగా నిర్వహించాలని, పాత పైప్ లైన్లతో లీకేజీ సమస్యలు ఉంటే వాటిని మార్చి కొత్త పైప్ లైన్లు వేసి నీరు కలుషితం కాకుండా ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలని ఆదేశించారు. ప్రతి ఒక్కరికి శుద్ధమైన త్రాగునీరు సరఫరా అవుతున్నదీ లేనిదీ ప్రతి రోజు నిర్ధారించుకోవాలని, ప్రత్యేకంగా కొండప్రాంతాల్లో త్రాగునీటి సమస్య లేకుండా ప్రతిరోజు ఏఈలు, ఎమినిటీలు పరిశీలించి ప్రజలతో మాట్లాడి వారికున్న సమస్యలను తెలుసుకుంటూ పరిష్కరించి ఎలాంటి సమస్యలు లేకుండా చూడాలని ఆదేశించారు. నగరంలోని అన్ని ప్రాంతాల్లో ఎమినిటీ సెక్రటరీలు ప్రతిరోజు త్రాగునీటిపై ప్రజల అభిప్రాయాలు తీసుకుని ఎక్కడైనా దుర్వాసన వస్తే అది కలుషితమా లేక క్లోరిన్ కలిపిన నీరా అనేది తెలుసుకుని కలుషితం కాకుండా క్లోరిన్ ద్వారా వస్తున్న వాసన అయితే ప్రజలకు వివరించాలని, ఒకవేళ కలుషితమైన పక్షంలో వెంటనే తగిన చర్యలు తీసుకోవాలని, ఈ ప్రక్రియ ప్రతిరోజు జరిగేలా అధికారులు పర్యవేక్షిస్తుండాలని ఆదేశించారు. హెడ్ వాటర్ వర్క్స్‌లో శుద్ధమైన త్రాగునీరు పంపిణీ చేస్తున్న విధంగా ప్రజల వద్దకు చేరే నీరుకూడా శుద్ధమైనదై ఉండాలని, అందుకు ఈ ప్రక్రియ ఎంతో అవసరమని, దీనికి ఖచ్చితంగా అధికారులందరూ చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఈ పర్యటనలో జోనల్ కమిషనర్ కె.షమ్మీ, ఇంచార్జ్ సీఈ పి.సత్యకుమారి, ఈఈ సామ్రాజ్యం, ఏసీపీ మోహన్‌బాబు, ఎంహెచ్ఓ డాక్టర్ గోపాలనాయక్, సిబ్బంది పాల్గొన్నారు.

అగ్ని ప్రమాద నివారణ చర్యలు పాటించాలి

విశాలాంధ్ర-విజయవాడ కార్పొరేషన్ : నగరంలోని వివిధ వ్యాపార, వాణిజ్య, విద్యా సంస్థలు, ఆసుపత్రులు, గృహ సముదాయాల్లో ముందస్తు అగ్ని ప్రమాదాల నివారణ చర్యలు ఖచ్చితంగా పాటించాలని నగరపాలక సంస్థ జిల్లా ఫైర్ ఆఫీసర్ మాలాద్రి తెలిపారు. నగరపాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర ఆదేశాల మేరకు గురువారం స్థానిక వివిఎస్ఎన్ మాల్, గాయత్రీ నగర్‌లోని వాల్ట్ పబ్‌లను ఆకస్మికంగా తనిఖీచేసి వాటిలో ఏర్పాటు చేసిన అగ్నిప్రమాద నివారణ చర్యలను పరిశీలించారు. వివిఎస్ఎన్ మాల్, వాల్ట్ పబ్‌లలో అగ్నిప్రమాదం జరగకుండా తీసుకోవాల్సిన నివారణ చర్యలు, వాటిలో ఏర్పాటు చేసిన అగ్నిప్రమాద నివారణ సామాగ్రిని పరిశీలించి అగ్ని ప్రమాదం జరగకుండా తీసుకోవాల్సిన నివారణ జాగ్రత్తలపై వారికి అవగాహన కల్పించడమే కాకుండా వారిచే ఆయా పరికరాలను ఎలా ఉపయోగించాలో శిక్షణ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో స్టేషన్ ఫైర్ ఆఫీసర్ నరేష్, సిబ్బంది పాల్గొన్నారు.

బైక్‌ను ఢీకొన్న లారీ - ఒకరి మృతి

విశాలాంధ్ర, విస్సన్నపేట : విస్సన్నపేటలో గురువారం జరిగిన రోడ్డు ప్రమాదంలో ఒక యువకుడు అక్కడికక్కడే మృతి చెందారు. ఒరిస్సా రాష్ట్రంలోని పూరీ జిల్లాకు చెందిన సురేష్ మహాపాత్రో కుటుంబంతో సహా మండలంలోని కొండపర్వ గ్రామంలో స్థిరపడ్డారు. ఆయన కుమారుడు గురుదేవ్ మహాపాత్రో(24) విస్సన్నపేటలోని ఒక కార్ల షోరూంలో పనిచేస్తున్నారు. ఈ నేపథ్యంలో గురుదేవ్ మహాపాత్రో కొండపర్వ నుంచి విస్సన్నపేటకు ద్విచక్రవాహనంపై వస్తుండగా, స్థానిక రాణి సెలబ్రేషన్స్ సమీపంలో వెనుక నుంచి వస్తున్న లారీ అతనిని ఢీకొంది. ఈ క్రమంలో లారీ వెనుక వస్తున్న ఒక డీసీఎం వ్యాన్ లారీని ఢీకొట్టగా, ఆ వెనుక ఉన్న ఒక ప్రైవేటు విద్యాసంస్థ బస్సు ఈ వ్యాన్‌ను కూడా ఢీకొంది. ఈ ప్రమాదంలో ద్విచక్రవాహనంపై వస్తున్న గురుదేవ్ మహాపాత్రో అక్కడికక్కడే మృతి చెందగా, మిగిలిన వాహనాల్లో ఉన్నవారికి గాయాలు కాలేదు. మృతుని తల్లి మధుస్మిత మహాపాత్రో ఫిర్యాదు మేరకు విస్సన్నపేట పోలీసులు కేసు నమోదు చేసి, దర్యాప్తు చేస్తున్నారు.

స్మృతి వనంలో 6 అడుగుల అంబేద్కర్ కాంస్య విగ్రహం పెట్టాలి

విశాలాంధ్ర-విజయవాడ (వన్‌టౌన్): డాక్టర్ బీ.ఆర్ అంబేద్కర్ జయంతి, వర్ధంతికి నివాళులు అర్పించేందుకు స్మృతి వనంలో 6అడుగులు అంబేద్కర్ కాంస్య విగ్రహాన్ని ఏర్పాటు చేయాలని ఇండియన్ అంబేద్కర్ సొసైటీ రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ ఉప్పులేటి తారక ప్రసాద్ ముఖ్యమంత్రి చంద్రబాబుకు విజ్ఞప్తి చేశారు. నివాళులు అర్పించేందుకు అక్కడ చిత్రపటాలు కానీ, చిన్న విగ్రహం కానీ అందుబాటులో లేక అంబేద్కర్ అభిమానులు ఇబ్బంది పడుతున్నారని పేర్కొన్నారు. జిల్లా కలెక్టర్ ఈ విషయాన్ని రాష్ట్ర ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి సమస్యను పరిష్కారించాలని కోరారు. స్మృతి వనంలో అభివృద్ధికి మరిన్ని చర్యలు తీసుకోలేదని, పెండింగ్‌లో ఉన్న కన్వెన్షన్ సెంటర్‌ను వెంటనే పూర్తి చేసి అందుబాటులో తీసుకురావాలని విజ్ఞప్తి చేశారు.

ప్రజా దర్బార్‌లో అర్జీ సమస్య పరిష్కారం

విశాలాంధ్ర-ఎ కొండూరు : గత నెలలో తిరువూరు ఆర్యవైశ్య కళ్యాణ మండపంలో జరిగిన ప్రజా సమస్యల వేదిక ప్రజా దర్బాను ఎమ్మెల్యే కొలికపూడి శ్రీనివాసరావు అధ్వరంలో నిర్వహించారు. ఎ కొండూరు మండలం రామచంద్ర పురం గ్రామంలో ఇండియన్ ఆయిల్ కార్పొరేషన్ లిమిట్ వారు 2017 వ సంవత్సరంలో రూ.13 లక్షలతో నిర్మించిన వాటర్ ప్లాంట్ మర్మతులకు గురయ్యాయి. అదే గ్రామానికి చెందిన టిడిపి సీనియర్ నాయకులు గద్ది కృష్ణారెడ్డి ప్రజా దర్బార్ లో ఎమ్మెల్యేకు అర్జీ ఇచ్చాడు. ఎ కొండూరు మండల అభివృద్ధి అధికారి బొజ్జగనీ శ్రీనివాసరావుకు వాటర్ ప్లాంట్ మరమ్మతుకు నిధులు కేటాయించాలని ఎమ్మెల్యే ఆదేశాలు జారి చేశాడు. దీంతో వాటర్ ప్లాంట్ మర్మతులకు మండల పరిషత్ తీర్మానంతో రూ.3లక్షలను నిధులను కేటాయించారని గద్ది కృష్ణారెడ్డి తెలిపారు. పూర్తి స్థాయిలో వాటర్ ప్లాంట్ మరమ్మతులు పూర్తి అవ్వడంతో ప్రజలకు మంచినీరు అందించే విధంగా గురువారం వాటర్ ప్లాంట్‌ను గద్ది కృష్ణారెడ్డి ప్రారంభించారు. ఆయన మాట్లాడుతూ వాటర్ ప్లాంట్ మరమ్మతులకు అడిగిన వెంటనే నిధులు కేటాయింపులో జాప్యం చేయకుండా నిధులు మంజూరు చేసిన ఎంపీడీవో బి శ్రీనివాసరావుకు ఆర్‌డబ్ల్యూఎస్ అధికారి సిహెచ్ లక్ష్మికి పంచాయతీ కార్యదర్శి కోటిరెడ్డికి ఇంజనీరింగ్ అసిస్టెంట్ కస్తూరికి ఆయన అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ పార్టీ అధ్యక్షుడు ఒంటేరు రామారావు డీసీ కమిటీ డైరెక్టర్ టీ కృష్ణ, దాసరి నరేష్ కుమార్ మహిళలు గ్రామస్థులు పాల్గొన్నారు.

హెడ్ కానిస్టేబుల్‌ను హత్య చేసిన ఐదుగురికి జైలు

నలుగురికి ఏడేళ్లు, ఒకరికి ఐదేళ్లు జైలు

విశాలాంధ్ర-విజయవాడ (క్రైం): ఏఆర్ హెడ్ కానిస్టేబుల్ హత్య కేసులో కుటుంబ సభ్యుల్లో ఐదుగురు ఏడేళ్లు, ఒకరికి ఐదేళ్లు కఠిన కారాగార శిక్ష విధిస్తూ 7వ అడిషనల్ డిస్ట్రిక్ట్ సెషన్స్ జడ్జీ బి.అబ్రహాం తీర్పును వెల్లడించారు. లబ్బీపేట పోలీస్ క్వాటర్స్‌కు చెందిన షేక్.నీలోఫర్ సుల్తానా(35), షేక్.సద్దాం హుస్సేన్(32), షేక్.ఇమ్రాన్ హుస్సేన్ (31), షేక్.నజీయా సుల్తానా(33)లకు ఏడేళ జైలు శిక్ష, షేక్.జకీరున్నిసా (53)కు ఐదేళ్లు జైలు శిక్ష పడింది. డిసెంబర్ 21వతేదీ 2016 సంవత్సరంలో జీ.కొండూరు హెడ్ కానిస్టేబుల్ అయూబ్ రోడ్డు ప్రమాదంలో మరణించినట్లు ఇచ్చిన ఫిర్యాదు పై జి.కొండూరు పోలీసులు వారు రోడ్డు ప్రమాదం కేసు నమోదు చేసి విచారణ చేస్తున్న సమయంలో ప్రత్యక్ష సాక్షి అయిన ఆయూబ్ తండ్రి ఇచ్చిన సమాచారంతో ఇంటి పరిసర ప్రాంతాల్లో సీసీ కెమెరాలను పరిశీలించిన పోలీసులు రోడ్డు ప్రమాదం జరగలేదని, కుటుంబ సభ్యులే హత్య చేసి రోడ్డు ప్రమాదంగా చిత్రీకరించారని గుర్తించి కేసును హత్య కేసుగా మార్చి కృష్ణలంక పోలీసులకు బదిలీ చేశారు. అప్పటి సీఐ చంద్రశేఖర్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేశారు. డిసెంబర్ 19వతేదీన జరిగిన ఓ దిన కార్యక్రమంలో మృతుడైన ఆయూబ్ తమ్ముళ్లకు, కుమారులకు గొడవ జరిగింది. ఈ గొడవలో ఆయూబ్ తన కుటుంబ సభ్యులను తిట్టి పంపిం చేశాడు. అంతేకాకుండా ఆస్తి తగదాలు కూడా ఉన్నాయి. ఇంటి వచ్చిన ఆయూబ్‌తో కుటుంబ సభ్యులు గొడవకు దిగారు. అతని పెద్ద కుమార్తె నీలోఫర్ సుల్తానా క్రికెట్ బ్యాట్ తీసుకుని ఆయూబ్ తల పై బాదడంతో అక్కడిక్కడే మృతి చెందాడు. ఈక్రమంలో కుటుంబ సభ్యులు అందరూ కలిసి హత్య విషయాన్ని బయటకు రాకుండా రోడ్డు ప్రమాదంలో మరణించినట్లు చిత్రీకరించాలనే ఉద్దేశ్యంతో హతుడిని కారులో వేసుకుని జీ.కొండూరు మండలం వెలగలేరు వద్ద రోడ్డు పక్కన బాదులలో శవాన్ని పడేసి, శివం పక్కన బైక్‌ను పడేసి రోడ్డు ప్రమాదంలా చిత్రీకరించారు. ఈ కేసులో నిందితులకు శిక్ష పడటంలో కీలకంగా వ్యవహరించిన పోలీసు అధికారులను సిబ్బందిని నగర పోలీస్ కమిషనర్ అభినందించారు.

40 వసంతాలు పూర్తి చేసుకున్న కాకతీయ-అపోలో విద్యాసంస్థలు

విశాలాంధ్ర నందిగామ:- నందిగామ ప్రాంతంలో ఉన్న ఎందరినో ఉన్నతమైన శిఖరాలు అందించటలో కాకతీయ విద్యాసంస్థల ప్రత్యేకమైన ఘనత సంపాదించుకుందని కాకతీయ-అపోలో విద్యాసంస్థల వ్యవస్థాపకులు కాపా రవీంద్ర బాబు అన్నారు. గురువారం కాకతీయ అపోలో విద్యాసంస్థల ప్రధాన స్కూల్ ఆవరణలో నిర్వహించిన పత్రిక సమావేశంలో ఆయన మాట్లాడుతూ 40 సంవత్సరాల సుదీర్ఘ చరిత్ర సృష్టించిందిలో ఎంతోమంది విద్యార్థులను తీర్చి దిద్దిన ఘనత కాకతీయ విద్యాసంస్థలు దక్కింది.భారత దేశంలో కాకుండా ప్రపంచ నలుమూలల అమెరికా,లండన్,కెనడా, ఆస్ట్రేలియా ఇలా ఎన్నో దేశాల్లో మా విద్యార్థులు స్థిరపడ్డారు.మా కాకతీయ విద్యాసంస్థలు ఇంతా అభివృద్ధి చెందింది అంటే మా ఉపాధ్యాయులకు ప్రాధాన్యత ఎంతో ఉంది.2019 కాకతీయ విద్యాసంస్థలను విద్యార్థుల తల్లిదండ్రుల మేరకు సిబిఎస్ ప్రవేశం పెట్టాడం జరిగింది.మా కుటుంబం కాకతీయ- అపోలో సంస్థల విద్యార్థులు అభివృద్ధికి ఎంతో కృషి చేశారు.కాకతీయ విద్యాసంస్థల్లో చదవే పిల్లలు అందరూ రైతు కుటుంబంలో నుంచి వచ్చిన వారు ఉన్నారు.కాకతీయ -అపోలో విద్యాసంస్థల్లో చదివిన విద్యార్థులు ఎక్కడ ఉన్న ఒక బ్రాండ్ ఇమేజ్ ఉందన్నారు. స్కూల్ తరపున అనేక సేవా కార్యక్రమాలు నిర్వహించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ కాపా భారతి, డైరెక్టర్లు కాపా కార్తీక్, కాపా స్ఫూర్తి తదితరులు పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదంలో ఒకరి మృతి

విశాలాంధ్ర -కంచికచర్ల : రహదారిపై నడుచుకుంటూ వెళ్తున్న వ్యక్తిని వెనక నుండి ద్విచక్ర వాహనం ఢీ కొట్టిన ఘటనలో ఒక వ్యక్తి మృతి చెందిన సంఘటన మండలంలోని పరిటాల గ్రామ శివారు నక్కలంపేట అడ్డరోడ్డు వద్ద చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం పశ్చిమ బెంగాల్, మంగల్ బడి ప్రాంతానికి చెందిన జాయ్ కుమార్ సాహా దొనబండ ప్రాంతంలో ఒక క్రషర్ లో పనిచేస్తున్నాడు. బుధవారం రాత్రి సమయంలో కంచికచర్ల నుండి దొనబండ కాలి నడకన వెళుతుండగా అదే వైపుగా విజయవాడ వెళుతున్న ద్విచక్ర వాహనం వెనుక నుండి కుమార్ సాహను ఢీ కొట్టింది. కుమార్ సాహ తల వెనుక భాగం గాయమై రక్తస్రావం కావడంతో అపస్మారకస్థితికి చేరుకున్నాడు. నందిగామ ప్రభుత్వ హాస్పిటల్ కు తరలించగా ప్రథమ చికిత్స అనంతరం మెరుగైన చికిత్స కోసం విజయవాడ ప్రభుత్వ హాస్పిటల్ కు తరలించారు. చికిత్స పొందుతూ కుమార్ సహా మృతి చెందినట్లు, ప్రమాదంపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని ఎస్సీ విశ్వనాథ్ తెలిపారు.

పూర్ణాకు నివాళులు

విశాలాంధ్ర వీరులపాడు: మండల వైసీపీ పార్టీ కార్యకర్త పూలా పూర్ణ బుధవారం అనారోగ్యంతో మృతిచెంచాడు. పూర్ణ మృతదేహాన్ని ఎమ్మెల్సీ మొండితోక అరుణ్‌కుమార్, మాజీ ఎమ్మెల్యే మొండితోక జగన్మోహన్‌రావు గురువారం సందర్శించి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా పూర్ణ కుటుంబ సభ్యులకు వైసీపీ పార్టీ అండగా ఉంటుందని వారు తెలిపారు. మాజీ మార్కెటింగ్ యాడ్ చైర్మన్ ఆవుల రమేష్‌బాబు, బొమ్మిశెట్టి భాస్కరరావు, పసుపులేటి పుల్లారావు, సాయిబాబు, కంచికచర్ల వైసీపీ పార్టీ అధ్యక్షులు వేమ సురేష్, డీసీ చైర్మన్ కాపా రాంబాబు, పెద్దాపురం పీఏసిఎస్ అధ్యక్షులు నిమ్మల రాజేంద్ర, జుజ్జూరు పిఎసియస్ అధ్యక్షులు షేక్ రహమతుల్లా పూర్ణ మృతదేహాన్ని సందర్శించి నివాళులర్పించారు. శ్మశానానికి తరలించే సందర్భంలో ఎమ్మెల్సీ అరుణ్‌కుమార్ కొంత దూరం భుజం పట్టి పాడే మోశారు. పూర్ణ అంతిమయాత్రలో పార్టీలకు, కులాలకు, మతాలకు అతీతంగా వేలాదిమంది ప్రజలు పాల్గొని నివాళులు అర్పించారు.

విద్యార్థులకు కెరీర్ గైడెన్స్

విశాలాంధ్ర, విస్సన్నపేట : విస్సన్నపేట గిరిజన బాలికల గురుకుల పాఠశాల విద్యార్థినులకు గురువారం ఎంఎన్ఆర్ ఫౌండేషన్ కెరీర్ గైడెన్స్ కార్యక్రమం నిర్వహించింది. పాఠశాల ప్రాంగణంలో జరిగిన ఈ కార్యక్రమలో ఫౌండేషన్ నిర్వాహకుడు ముప్పిడి నాగేశ్వరరెడ్డి పదవ తరగతిలో అధిక మార్కుల సాధన, విద్యార్జనలో ప్రామాణిక అంశాల పరిశీలన, ప్రణాళిక అమలుపై వివరించారు. అనంతరం విద్యార్థినులకు ఉచిత స్టడీ మెటీరియల్‌ను అందజేశారు. కార్యక్రమంలో ప్రిన్సిపల్ ఎస్.వాణి, ఉపాధ్యాయసంఘం నాయకులు బి.సిహెచ్.సూర్యనారాయణ, చంటిబాబు, ప్రకాష్, పలువురు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

జిల్లా విజ్ఞాన శాస్త్ర ప్రదర్శనకు ఏడు అంశాలు ఎంపిక

విశాలాంధ్ర -పమిడిముక్కల: మండల స్థాయి విజ్ఞాన శాస్త్ర ప్రదర్శనలో ఏడు అంశాలు జిల్లా స్థాయికి ఎంపికైనట్లు మండల విద్యాధికారి ఎస్ శ్రీనివాస్ తెలిపారు. గురువారం పమిడిముక్కల పాఠశాలలో జరిగిన విజ్ఞాన శాస్త్ర ప్రదర్శనలో 8 పాఠశాలలకు 7 విభిన్న అంశాలపై 70 మంది విద్యార్థులు 35 ప్రాజెక్టులను ప్రదర్శించారు. ఈ ప్రదర్శనలో ఏడు ఎంపికైనట్లు తెలిపారు.ఈ సందర్భంగా తాడంకి (డ్రిప్ ఇరిగేషన్) కపిలేశ్వరపురం (వ్యాక్యూమ్ క్లీనర్) పమిడిముక్కల (సోలార్ ఎనర్జీ, టైప్స్ ఆఫ్ యాంగిల్స్, వాటర్ ప్యూరిఫికేషన్) చోరగుడి(బ్లైండ్ మాన్ సేఫ్టీ డివైస్) మేడూరు(సేవింగ్ సిస్టం ఫ్రం వైల్డ్ అనిమల్స్) ఎంపిక కాగా ఉపాధ్యాయుడు శ్యామ్ కుమార్ తయారు చేసిన అంశం "లెట్ మీ లీవ్" అంశాన్ని ఈనెల 20వ తేదీన జిల్లాస్థాయి వైద్య విజ్ఞాన ప్రదర్శనలో ప్రదర్శిస్తారని శ్రీనివాస్ తెలిపారు.

మిరప పంటపై తామర పురుగు నివారణకి లాంపాం సూచనలు

విశాలాంధ్ర-నందిగామ:- మిరప పంటపై ఆశించు తామర పురుగుల నివారణలో రైతులు ఉద్యానవన శాఖ అధికారుల సూచనలు పాటించాలని గుంటూరు లాంపాం హార్టికల్చర్ యూనివర్సిటీ పరిశోధనా సంస్థ అధికారిని క్రాంతి రేఖ అన్నారు రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి అచ్చం నాయుడు ఆదేశాలనుసారం మిరప తోటల పరిశీలన కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని అన్నారు గురువారం నియోజకవర్గ పరిధిలోని చందర్లపాడు, కోనాయపాలెం,కొడవటికల్లు, పొక్కునూరు,కాంద్రపాడు, చెరువుకొమ్ముపాలెం, రామిరెడ్డిపల్లి,జొన్నలగడ్డ గ్రామాలలోని మిరప రైతులతో కలిసి ఆమె పరిశీలించారు ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ నల్ల తామర పురుగు నివారణకి రైతులు వేప పూత సంబంధించిన మందులు పిచికారి చేయాలని సూచించారు మిరపలో సమగ్ర సాగు పద్ధతులు పాటిస్తేనే నల్ల తామర ప్రభు అభివృద్ధి తగ్గించవచ్చని అలాగే విచక్షణారహితంగా పురుగుమందుల వాడకాన్ని తగ్గించాలని తెలిపారు నేల సామర్థ్యం మట్టి పరీక్ష ద్వారా మాత్రమే ఎరువులు వినియోగించాలని రైతులకు అవగాహన కల్పించారు నల్ల తామర పురుగు నివారణకు మరిన్ని పిచికారి చేసే రసాయనాలను ఆమె వివరించారు బ్రాఫ్లానిలైడ్ 34 మిలీ, ఫ్లక్సమేటమైడ్ 160 మీ లీ,స్పైనటోరం 200 మీ లీ, స్పైరో టెట్రామ్యాట్ 200 మీ లీ వాటి తీవ్రత ఎక్కువ ఉన్నప్పుడు పిచికారి చేసుకోవాలని అలాగే ప్రతి పిచికారీలో వేపకు సంబంధించిన పురుగు మందులను వాడాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక హార్టికల్చర్ అధికారిని తదితరులు రైతులు విరివిగా పాల్గొన్నారు.

దుర్గమ్మకు భారీ ఆదాయం

విశాలాంధ్ర-విజయవాడ (వన్‌టౌన్): విజయవాడ కనకదుర్గమ్మ భారీగా ఆదాయం లభించింది. ఇంద్రకీలాద్రిపై దుర్గామల్లేశ్వర దేవస్థానం హుండీల్లో భవానీ దీక్షల సందర్భంగా భక్తులు సమర్పించిన కానుకలను ఆలయ అధికారులు లెక్కించారు. మహామండపంలో ఆరో అంతస్తులో ఈవో శీనా నాయక్ పర్యవేక్షణలో ఈ లెక్కింపు జరిగింది. రెండు రోజుల్లో మొత్తం నగదు రూ.4,49,13,187, బంగారు 218గ్రాములు, వెండి 17 కీలోల 324 గ్రాములు లభించాయి. అదేవిధంగా అమెరికా, ఆస్ట్రేలియా, కెనడా, ఖతార్, సహా పలు దేశాల విదేశీ కరెన్సీ సమర్పణలు వచ్చినట్లు దేవస్థానం ఈవో శీనా నాయక్ తెలిపారు.

పెంజెండ్రలో స్వచ్ఛ రథానికి విశేష స్పందన

విశాలాంధ్ర-గుడ్లవల్లేరు: పెంజెంద్ర గ్రామ పంచాయతీలో స్వచ్ఛరథం ద్వారా గురువారం పొడి చెత్తకు గృహోపకరణకు సంబంధించిన వస్తువులతో పాటు నిత్యావసరాలను స్థానికులకు గ్రామ కార్యదర్శి పామర్తి దుర్గా నాగ మల్లేశ్వరరావు చేతుల మీదుగా అందజేశారు. ఈ కార్యక్రమానికి ప్రజల నుంచి విశేష స్పందన లభించిందన్నారు. ఈ స్వచ్ఛ రథం ద్వారా గ్రామస్తులు ఎందుకు ఉపయోగం లేని వస్తువులు స్క్రాప్ ఇచ్చి నిత్యవసర వస్తువులు పొందుతున్నారని ఆయన చెప్పారు. పనికి రాని ప్లాస్టిక్ ఇతర వస్తువులు ఎక్కడ పడితే అక్కడ వెయ్యకుండా స్వచ్ఛ రథానికి అందించడం ద్వారా నిత్యవసర వస్తువులు పొందవచ్చునని తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు అధికసంఖ్యలో పాల్గొన్నారు.

మహారాజశ్రీ తెలంగాణ రాష్ట్ర వినియోగదారుల సమస్యల పరిష్కార కమీషన్ గారి కోర్టు, హైదరాబాద్‌లో
ఎఫ్.ఎ. నెం. 293 ఆఫ్ 2025 ఇన్
సి.సి. నెం. 345 ఆఫ్ 2023
బిట్వీన్:
మెస్సర్స్ టయోటా కిర్లోస్కర్ మోటార్ ప్రైవేట్ లిమిటెడ్ ... పిటీషనర్ / అప్పిలెంట్ / అపోజిట్ పార్టీ
మరియు
మెస్సర్స్ జి.ఆర్. కన్స్ట్రక్షన్స్ & ఇతరులు .... రెస్పాండెంట్స్ / రెస్పాండెంట్స్
టు:
ఆర్-2:
మెస్సర్స్ లీలా కృష్ణ ఆటోమొబైల్స్ ప్రైవేట్ లిమిటెడ్, దాని మేనేజింగ్ డైరెక్టర్ ద్వారా, ఆఫీస్: డోర్ నెం. 4-151, ఎన్.హెచ్.-5, ప్రసాదంపాడు, విజయవాడ - 521108.
ఆర్-5:
శ్రీ మాగంటి సుబ్రహ్మణ్యం, డైరెక్టర్, మెస్సర్స్ లీలా కృష్ణ ఆటోమొబైల్స్ ప్రైవేట్ లిమిటెడ్, డోర్ నెం. 27-33-46, గుడవల్లి వీధి, గవర్నర్పేట, విజయవాడ.
పై నెంబరు ఎఫ్.ఏ. నెం. 293 ఆఫ్ 2025 లో మీరు రెస్పాండెంట్స్ గా జత చేయబడిన దృష్ట్యా, పిటీషనర్/ అప్పిలెంట్ అయిన మెస్సర్స్ టయోటా కిర్లోస్కర్ మోటార్ ప్రైవేట్ లిమిటెడ్ మీపై అప్పీల్ దాఖలు చేసినది. శ్రీ స్టేట్ కమీషన్ వారు మరియు అప్పిలెంట్ తరపున రిజిష్టరు పోస్టు ద్వారాను పంపిన నోటీసులు మీకు ముట్ట నందున, ఈ పేపర్ ప్రకటన ద్వారా నోటీసు ఇవ్వవలెనని మహారాజశ్రీ స్టేట్ కమీషన్ వారు ఆదేశించినది. సదరు కేసు 16-01-2026 ఉదయం 10:30 గంటలకు రెస్పాండెంట్స్ హాజరు కోసం వాయిదా వేయబడినది. కావున, ఆ వాయిదా తేదీన మీరు స్వయంగా గానీ లేదా మీ అడ్వకేటు/ప్లీడర్ ద్వారా గానీ హాజరై మీకు గల అక్షేపణలు తెలుపుకొని రక్షించుకోవలెను. లేని యెడల, పై స్టేట్ కమీషన్ వారు మీ పరోక్షమందు విచారణ కొనసాగించి తీర్మానం చేయబడును.
/// శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల ప్రకారం ///
వాయిదా తేది: 16-01-2026
కింగ్ స్టన్ & కసివా అడ్వకేట్స్ - హైదరాబాద్
పిటీషనర్/అప్పిలెంట్/అపోజిట్ పార్టీ తరపు న్యాయవాది, సెల్: 9847657976

మహారాజశ్రీ తెలంగాణ రాష్ట్ర వినియోగదారుల సమస్యల పరిష్కార కమీషన్ గారి కోర్టు, విజయవాడలో
ఎఫ్.ఎ. నెం. 261 ఆఫ్ 2025 ఇన్
సి.సి. నెం. 52 ఆఫ్ 2023
బిట్వీన్:
టయోటా కిర్లోస్కర్ మోటార్ ప్రైవేట్ లిమిటెడ్ .. పిటీషనర్ / అప్పిలెంట్ / అపోజిట్ పార్టీ
మరియు
నాగినేని పవన్ వీర కుమార్ & ఇతరులు ... రెస్పాండెంట్స్ / రెస్పాండెంట్స్
టు:
రెస్పాండెంట్ -2:
రాధా మాధవ్ ఆటోమొబైల్ ప్రైవేట్ లిమిటెడ్, దాని అధీకృత ప్రతినిధి కె. చైతన్య రెడ్డి ద్వారా, డోర్ నెం. 5-110, ఎ.పి. సీడ్స్ కార్పొరేషన్ పక్కన, ప్రసాదంపాడు గ్రామం, విజయవాడ రూరల్ మండలం - 521108.
పై నెంబరు ఎఫ్.ఏ. నెం. 261 ఆఫ్ 2025 లో మీరు రెస్పాండెంట్గా జత చేయబడిన దృష్ట్యా, పిటీషనర్/ అప్పిలెంట్ అయిన టయోటా కిర్లోస్కర్ మోటార్ ప్రైవేట్ లిమిటెడ్ మీపై అప్పీల్ దాఖలు చేసినది. శ్రీ స్టేట్ కమీషన్ వారు మరియు అప్పిలెంట్ తరఫు నుండి పంపిన రిజిష్టరు పోస్టు నోటీసులు మీకు ముట్టనందున, ఈ పేపర్ ప్రకటన ద్వారా నోటీసు ఇవ్వవలెనని మహారాజశ్రీ స్టేట్ కమీషన్ వారు ఆదేశించినది. సదరు కేసు 02-01-2026 ఉదయం 10:30 గంటలకు రెస్పాండెంట్స్ హాజరు కోసం వాయిదా వేయ బడినది. కాబట్టి, ఆ వాయిదా తేదీన మీరు స్వయంగా గానీ, లేక మీ అడ్వకేటు/ ప్లీడర్ ద్వారా గానీ హాజరై మీ అక్షేపణలు తెలుపుకొనవలెను. లేని యెడల, పై స్టేట్ కమీషన్ వారు మీ పరోక్షమందు విచారణ కొనసాగించి తీర్మానము చేయబడును.
/// శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల ప్రకారం ///
వాయిదా తేది: 02-01-2026
కింగ్‌స్టన్ & కసివా అడ్వకేట్స్ - హైదరాబాద్
పిటీషనర్/ అప్పిలెంట్ / అపోజిట్ పార్టీ తరపు న్యాయవాది, విజయవాడ. సెల్: 9847657976

విశాలాంధ్ర గుంటూరు జిల్లా

వైద్య కళాశాలలు ప్రైవేటీకరణ ప్రజలకు ద్రోహం

- ఉపసంహరించే వరకు ఆందోళన తప్పదు
- ధర్నాలో సీపీఐ జాతీయ సమితి సభ్యులు ముప్పాళ్ళ నాగేశ్వరరావు

విశాలాంధ్ర-గుంటూరు కలెక్టరేట్ : పబ్లిక్, ప్రైవేట్ పార్టనర్‌షిప్(పీపీపీ) పేరుతో ప్రభుత్వ వైద్య కళాశాలలను ప్రైవేటీకరించడమంటే రాష్ట్ర ప్రజలకు ద్రోహం చేయడమేనని సీపీఐ జాతీయ సమితి సభ్యులు ముప్పాళ్ళ నాగేశ్వరరావు అన్నారు. ప్రభుత్వ వైద్య కళాశాలలను ప్రభుత్వమే నిర్వహించాలని, ప్రైవేటుకు ధారాదత్తం చేయవద్దని సూచించారు. ప్రభుత్వ వైద్య కళాశాలలను ప్రైవేటీకరించే నిర్ణయాన్ని వ్యతిరేకిస్తూ సీపీఐ జిల్లా సమితి ఆధ్వర్యంలో గుంటూరు కలెక్టరేట్ వద్ద గురువారం నిరసన ధర్నా నిర్వహించారు. సీపీఐ జిల్లా కార్యదర్శి కోట మాల్యాద్రి అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో ముప్పాళ్ళ నాగేశ్వరరావు మాట్లాడుతూ పీపీపీ విధానం భావిభారత వైద్యులకు, దళిత, గిరిజన, మైనారిటీ, ఆర్థికంగా వెనుకబడిన బలహీన వర్గాలకు చెందిన విద్యార్థులకు వైద్య విద్య దూరం చేసేలా ఉందని ఆవేదన వ్యక్తం చేశారు. ఎన్నికల ముందు జీఓ 107, 108ని రద్దు చేయాలని నారా లోకేష్ యువగళం పాదయాత్ర సందర్భంగా పదే పదే అప్పటి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారని, తాము అధికారంలోకి వచ్చిన వెంటనే ఆ జీఓలను రద్దు చేస్తామని చెప్పిన విషయాన్ని ఈ సందర్భంగా ముప్పాళ్ళ గుర్తుచేశారు. కానీ అధికారంలోకి వచ్చిన తరువాత రాష్ట్రంలో ఉన్న 17 వైద్య కళాశాల్లోని 10 కళాశాలలను పీపీపీ పేరుతో ప్రైవేటు వ్యక్తులకు ధారాదత్తం చేసేందుకు పూనుకున్నా రని విమర్శించారు. ఇది రాజ్యాంగ వ్యతిరేక చర్య అని, రాష్ట్ర ప్రజలకు ఇచ్చిన మాటకు తిరోగమన చర్యగా భావిస్తున్నామన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం పీపీపీ విధానంపై పునరాలోచన చేయాలని సూచించారు. తక్షణమే 107, 108, 590 జీఓలను ఉపసంహరించ ుకుని, ప్రభుత్వ ఆధీనంలోనే వైద్య కళాశాలలు కొనసా గించాలని డిమాండ్ చేశారు. లేకుంటే సీపీఐ, ప్రజా సంఘాలను, అన్ని వర్గాల ప్రజలను కలుపుకుని తీవ్రమైన ఆందోళనకు పూనుకుంటుందని హెచ్చరించారు.

ధర్నా శిబిరానికి మద్దతు తెలియజేసిన వైద్య కళాశాలల పరి రక్షణ కమిటీ రాష్ట్ర కన్వీనర్ డాక్టర్ ఆలా వెంకటేశ్వర్లు మాట్లాడుతూ ప్రైవేటు వ్యక్తులు ప్రైవేటు వైద్య కళాశా లలను నిర్మించుకుంటే అభ్యంతరం లేదని, అయితే ప్రభుత్వ భూములలో, ప్రభుత్వ వనరులు, మౌళిక వసతులతో నిర్మించిన వైద్య కళాశాలలను పీపీపీ విధానం పేరుతో ప్రైవేటుపరం చేస్తామంటే కుదరదన్నారు. పీపీపీ విధానం కారణంగా వైద్య కళాశాలల్లో రిజర్వేషన్ అమలు జరుగదని ఆందోళన వ్యక్తం చేశారు. పేరుకు మాత్రమే ప్రభుత్వ కళాశాలలుగా ఉండే ఈ కళాశాలలతో వారి అనుచరులకు ఆర్థిక లబ్ధి తప్పితే ప్రజలకు ప్రయోజనం ఏమిటని ప్రశ్నించారు.

జనచైతన్య వేదిక రాష్ట్ర అధ్యక్షులు వల్లంరెడ్డి లక్ష్మణరెడ్డి మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం రాజకీయ లబ్ధి కోసమే పీపీపీ విధానాన్ని తెరపైకి తెచ్చిందని ఆరోపించారు. వైద్యం ప్రైవేటు రంగంలో ఉండటం వలన జరుగుతున్న దోపిడిని చూస్తూనే ఉన్నా మని, అటువంటి వ్యవస్థకు వైద్య కళాశాలలను కట్టబెట్టా లని చూడటం తగదన్నారు. ప్రజాభిప్రాయాన్ని గౌరవించి వైద్య కళాశాలలను ప్రభుత్వ ఆధీనంలోనే నిర్వహించాలని డిమాండ్ చేశారు. ఆప్ నాయకులు వెంకట నరసింహా రావు ధర్నా శిబిరాన్ని సందర్శించి మద్దతు తెలియ జేశారు. కార్యక్రమంలో ఏఐటీయూసీ రాష్ట్ర గౌరవాధ్య క్షులు వెలుగూరి రాధాకృష్ణమూర్తి, సీపీఐ జిల్లా సహాయ కార్యదర్శులు మేడా హనుమంతరావు, చిన్ని తిరుప తయ్య, నగర కార్యదర్శి ఆకిటి అరుణ్ కుమార్, సహాయ కార్యదర్శి రావుల అంజిబాబు, ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు జంగాల చైతన్య, ఎస్‌కే వలి, ఏఐఎస్‌ఎఫ్ రాష్ట్ర మహిళా కన్వీనర్ నవ్యశ్రీ, జిల్లా అధ్యక్ష, కార్య దర్శులు శివ, శశి, నగర అధ్యక్ష, కార్యదర్శులు అమర్ నాథ్, బన్నీ, నాయకులు వెంకటేష్, కిరణ్, మహిళా సమాఖ్య జిల్లా కార్యదర్శి రెంటాల కుమారి, నగర కార్య దర్శి లక్ష్మీ, సీపీఐ పొన్నూరు నియోజకవర్గ కార్యదర్శి పుప్పాల సత్యనారాయణ, నగరనాయకులు దేవానాయక్, మహమ్మద్ మున్నా, నూతలపాటి చిన్న, మరియదాసు, గుర్రంకొండ సత్యానందం, చెవుల పున్నయ్య, పీరా, జాలాది జాన్‌బాబు, విరిగినేని వెంకటేశ్వర రావు, ఆకిటి రామచంద్రుడు, తిరుమల తదితరులు పాల్గొన్నారు.

పోస్ చట్టాన్ని పటిష్టంగా అమలు పరచాలి

- రాష్ట్ర మహిళా కమిషన్ ఛైర్‌పర్సన్ రాయపాటి శైలజ

విశాలాంధ్ర-గుంటూరు సిటీ: స్వేచ్ఛాయుత వాతావరణంలో మహిళలు విధులు నిర్వహించేలా పోస్ చట్టాన్ని పటిష్టంగా అమలుపరచాలని రాష్ట్ర మహిళా కమిషన్ ఛైర్ పర్సన్ డా.రాయపాటి శైలజ అన్నారు. గురువారం కలెక్టరేట్లోని ఎస్ ఆర్ శంకరన్ సమావేశ మందిరంలో రాష్ట్ర మహిళా కమిషన్, మహిళ అభివృద్ధి, శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో పోష్ చట్టం 2013పై జరిగిన జిల్లాస్థాయి అవగాహన కార్యక్రమంలో శైలజ మాట్లాడుతూ మహిళ రక్షణ చట్టాలపై అవగాహన రాహిత్యం వలన ఫార్మల్ ఇన్స్టిట్యూషన్స్ అయినా ప్రభుత్వ, ప్రైవేటు రంగ సంస్థల్లో ఉద్యోగులతో పాటు ఇన్ ఫార్మల్ ఇన్స్టిట్యూషన్స్ పొలం పనులు, రోజు వారి కూలి పనులు చేసే మహిళలపై అనేక వేధింపులు జరుగుతున్నాయన్నారు. నేషనల్ క్రైమ్ బ్యూరో రికార్డ్స్ ప్రకారం పని ప్రదేశాల్లో మహిళలపై లైంగిక వేధింపులు రోజురోజుకీ పెరుగుతున్నాయని, ప్రతి మూడు సంఘటనలో ఒకరు మాత్రమే ఫిర్యాదు చేయడం ఆందోళన కలిగిస్తుందన్నారు. పురుషులతో పాటు మహిళలు స్వేచ్ఛగా పనిచేయడం వల్లే 2047 నాటికి వికసిత్ భారత్, స్వర్ణాంధ్ర సాధ్యమవుతుందని తెలిపారు. ప్రభుత్వ, ప్రైవేటు సంస్థలలో అంతర్గత కమిటీలను ఏర్పాటు చేసి నిరంతరం సమావేశం నిర్వహించి పని ప్రదేశాల్లో మహిళలు భద్రత రక్షణపై నిరంతరం పర్యవేక్షిస్తూ, వేధింపులకు గురైన బాధితులు ధైర్యంగా ఫిర్యాదు చేసే వాతావరణాన్ని కల్పించాలన్నారు. సమావేశంలో పని ప్రదేశాల్లో మహిళలపై లైంగిక వేధింపుల (నిరోధం, నిషేధము, పరిహారం) చట్టం 2013 గురించి ఒన్ స్టాప్ సెంటర్ లీగల్ పర్సన్ విజయలక్ష్మి, బాల్య వివాహాల నిరోధక చట్టంపై జిల్లా చైల్డ్ ప్రొటెక్షన్ ఆఫీసర్ సీహెచ్ విజయకుమార్, సైబర్ క్రైమ్ మోసాల గురించి జిల్లా సైబర్ క్రైమ్ ఇన్ స్పెక్టర్ నిస్సార్ బాషా, గృహింస రక్షణ చట్టాల గురించి డొమెస్టిక్ వైలెన్స్ సెల్ లీగల్ కౌన్సిలర్ పద్మ, షీ బాక్స్ వెబ్ పోర్టల్ గురించి డిస్టిక్ మిషన్ కోఆర్డినేటర్ టీ శ్రీవాణి పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు. లింగ సమానత్వం పాటిస్తామని ప్రతిజ్ఞ చేయించారు. జిల్లా మహిళాభివృద్ధి, శిశు సంక్షేమ సాధికారిత అధికారి ప్రసూన, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారిణి డా. విజయలక్ష్మి, ప్రైవేటు, కార్పొరేట్ వైద్యశాలల ఉద్యోగులు, మహిళా పోలీసులు, తదితరులు పాల్గొన్నారు.

సీఎంకు 'బిజినెస్ రిఫార్మర్ ఆఫ్ ద ఇయర్' అవార్డుపై హర్షం

విశాలాంధ్ర-గుంటూరు వైద్యం : రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకు 'బిజినెస్ రిఫార్మర్ ఆఫ్ ద ఇయర్ అవార్డు'పై ఆంధ్రప్రదేశ్ ఇండస్ట్రియల్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ (ఏపీ ఐడీసీ)చైర్మన్ డేగల ప్రభాకర్ హర్షం వ్యక్తంచేశారు. ఈ మేరకు గుంటూరులోని కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. ముఖ్యమంత్రి చంద్రబాబు పని తీరుకు, నిబద్ధతకు ఎకనమిక్ టైమ్స్ సంస్థ అవార్డు నిదర్శనమన్నారు. ఆయనకు అవార్డు రావడం రాష్ట్రనికే గర్వకారణమన్నారు. సీబీఎన్ బ్రాండ్‌తో ఏపీలో పెట్టుబడులు వెల్లువలా వస్తున్నాయని, విజన్-2047కు అనుగుణంగా స్నేహపూర్వక వ్యాపార అనుకూల విధానాలు, స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్, భారీ ఇన్సెంటివ్‌లు తదితర పారిశ్రామిక సంస్కరణలతో అవార్డు దక్కిందన్నారు. ఏపీకి చంద్రబాబు బ్రాండ్ అంబాసిడర్ అని కొనియాడారు. చంద్రబాబు సమర్థత వల్లే 18 నెలల కాలంలో పెద్ద సంఖ్యలో పెట్టుబడులు వచ్చాయని, ఏపీపై ఇన్వెస్టర్లలో నమ్మకం పెరుగుతోందనడానికి వెల్లువలా వస్తున్న పెట్టుబడులే నిదర్శనమని ప్రశంసించారు.

బీమా రంగంలో విదేశీ ఈక్విటీ పెంపుదల దేశ ప్రయోజనాలకు హానికరం

విశాలాంధ్ర-గుంటూరు సిటీ: సబ్కా బీమా సబ్కీ రక్ష-2025 (ఇన్సూరెన్స్ చట్టాల సవరణ) పేరుతో కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బీమా బిల్లును పార్లమెంటు ఆమోదించడాన్ని వ్యతిరేకిస్తూ బీమా, బ్యాంకింగ్ అధికారులు మరియు ఉద్యోగ సంఘాల ఆధ్వర్యంలో గుంటూరులో గురువారం సాయంత్రం నిరసన ప్రదర్శన నిర్వహించారు. స్థానిక అరండల్ పేట 4వ లైన్ లో ఎల్ఐసి కార్యాలయం వద్ద జరిగిన ప్రదర్శనలో ఇన్సూరెన్స్ కార్పొరేషన్ ఎంప్లాయీస్ యూనియన్, మచిలీపట్నం డివిజన్ పూర్వ కార్యదర్శి వి.వి. కే. సురేష్ మాట్లాడుతూ బీమా రంగంలో విదేశీ పెట్టుబడుల పరిమితిని ప్రస్తుతమున్న 74 నుండి 100 శాతానికి దేశ ఆర్థిక ప్రయోజనాలకు హానికరమని, ఈ నిర్ణయం దేశ ప్రజల విలువైన పొదుపు మొత్తాలను విదేశీ కంపెనీల శక్తుల చేతుల్లో పెట్టడమేనని అన్నారు. ఇప్పటికే ఉన్న 74శాతం పరిమితిని కూడా బీమా కంపెనీలు పూర్తిగా వినియోగించుకోలేదని, ప్రస్తుతం సగటున 32.67శాతం వరకు మాత్రమే విదేశీ పెట్టుబడులు వచ్చాయని, కాబట్టి 100శాతం వరకు అనుమతి ఇవ్వాల్సిన అవసరం లేదన్నారు. దీని వల్ల ఎల్ఐసీకి ఉన్న సామాజిక భద్రత బాధ్యత దెబ్బతింటుందని వారు ఆందోళన వ్యక్తం చేశారు. నాలుగు లేబర్ కోడ్స్ అమలు కార్మిక హక్కుల అణచివేత కోసమేనని అన్నారు. వివిధ సంఘాల తరపున సయ్యద్ భాషా, ఎమ్.సాంబశివరావు, ఆర్.వి.ఎస్. శ్రీనివాస్, రాంబాబు, ఎమ్. నాగపావని, పి.హనుమంతరావు, సి.హెచ్. మధుబాల పాల్గొన్నారు.

స్టేట్ మాస్టర్ అథ్లెటిక్స్‌లో లాం నవమి అద్భుత ప్రదర్శన

విశాలాంధ్ర-గుంటూరు కలెక్టరేట్:బాపట్ల పట్టణంలోని ఆర్ట్స్ కాలేజీ మైదానంలో నిర్వహించిన స్టేట్ మాస్టర్ అథ్లెటిక్‌స్పోర్ట్స్ ఈవెంట్‌లో గుంటూరు నగరానికి చెందిన అథ్లెట్ లాం నవమి అద్భుత ప్రదర్శనతో పతకాలపంట పండించారు. ఈ పోటీల్లో ఆమె లాంగ్ జంప్, ట్రిపుల్ జంప్ విభాగాల్లో రెండు బంగారు పతకాలు సాధించడంతో పాటు మరో విభాగంలో రెండో స్థానం సాధించి ఒక వెండి పతకం కైవసం చేసుకున్నారు.

బహిరంగ ప్రకటన

నా క్లయింటు అయిన ఆదిత్య బిర్లా హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్ వారి సూచనలమేరకు యావన్మందికి తెలియజేయునది ఏమనగా, గుంటూరు జిల్లా, తాడేపల్లి(మం) & గ్రామం, డోర్.నెం.12-251 కాపురస్తురాలు ఎరుపిల్లి సతీష్ గారి భార్య గౌతమి గారు,ఉప్పు వెంకటేశ్వరరావు గారి కుమారుడు శివాజీ గారి వద్ద నుండి దిగువ షెడ్యూలు ఆస్తిని కొనుగోలు చేయుటకు నిర్ణయించుకొని ది.24-11-2025న విక్రయ అగ్రిమెంటును కుదుర్చుకొని సదరు ఆస్తి కొనుగోలు నిమిత్తం ఋణంకొరకు నాక్లయింటును సంప్రదించి యున్నారు. దిగువ షెడ్యూలు ఆస్తి ఉప్పు వెంకటేశ్వరరావు వారి కుమారులు ఉప్పు శివాజీ, ఉప్పు రవికుమార్, కుమార్తె కొత్తపల్లి లక్ష్మీకుమారి గార్లు అందరూ కలసి చేసుకున్న పార్టీషన్ దస్తావేజు నెం.12236/2015 ది.26-08-2015 యస్.ఆర్.ఓ. మంగళగిరి ద్వారా సదరు ఉప్పు శివాజీ గారికి బి-షెడ్యూలు ఆస్తి సంక్రమించినదని, వాస్తవంగా సదరు ఆస్తి లేటు ఉప్పు సుబ్బారావు, S/o. సూరయ్య గారు ది.22-05-1956న విక్రయ ద.నెం.817/1956 ద్వారా య.1-05సెంట్లు భూమిని కొనుగోలుచేసి అనుభవించుచూ మరణించిన దరిమిలా అతని వారసులైన ఉప్పు వెంకటేశ్వరరావు, S/o.లేటు సుబ్బారావు వగైరాలకు సంక్రమించినదని వారందరూ కలసి పై తెలపబడిన పార్టీషన్ ద.నెం. 12236/2015 యస్.ఆర్.ఓ. మంగళగిరి ద్వారా చేసుకున్న రీత్యా బి-షెడ్యూలు ఆస్తి ఉప్పు శివాజీగారికి సంక్రమించినదని అట్టి ఆస్తిని కొనుగోలు చేయుటకు ఎరుపిల్లి గౌతమి గారు నిశ్చయించుకొని యున్నారు. సదరు ఉప్పు సుబ్బారావుగారికి సంబంధించిన డెత్ మరియు ఫ్యామిలీ మెంబర్ సర్టిఫికేట్స్ లేవని తెలిపియున్నారు. కావున ఎవరికైనా ఏ విధమైన అభ్యంతరములు, తనఖాలు,తాకట్లు, కోర్టు జప్తులు ఇతర క్లయిములు వగైరాలు ఉన్న యెడల ఈ ప్రకటన తేదీ నుండి 7రోజులలోగా నాకుగాని, నాక్లయింటుకు గాని వ్రాతపూర్వకమైన ఆధారములతో తెలియజేయగలరు. గడువు లోగా ఎటువంటి క్లయిములు వగైరా రానియెడల నిష్పేచి ఆస్తులుగా భావించి నా క్లయింటు ఋణం మంజూరు చేయుదురని తదుపరి వచ్చు ఎట్టి క్లయిములు షెడ్యూలు ఆస్తులని గాని, నా క్లయింటు హక్కులను గాని బైండ్‌చేయజాలవు.

షెడ్యూలు:గుంటూరు డి॥, మంగళగిరి సబ్.డి॥,మంగళగిరి-తాడేపల్లి మున్సిపల్ పరిధిలో చేరిన,ఉండవల్లి గ్రామ సర్వేనెం. 131రు పూరా య.4-30సెంట్ల మింజుమలి ఉండవల్లి పంచాయతి 3వవార్డుకు, డోర్.నెం.3-581/ఏ రు సమీపమునగల ప్లాటునెం.18రులో మధ్యను భాగం చ.గ.88లు ఖాళీ నివేశన స్థలముకు హద్దులు.తూర్పు:ఈ ప్లాటు నెం.18రులో కావవరపు చెరిష్మా గారి స్థలము హద్దు,అ.36-6లు, దక్షిణం: అ.18లు వెడల్పుగల జాయింటు రోడ్డు హద్దు, అ.21-8లు, పడమర: ఈ ప్లాటు నెం.18రులో సాధు శారదాదేవి వగైరాల స్థలం హద్దు, అ.36-6లు, ఉత్తరం: ప్లాట్ నెం.17రు దాఖలా శ్రీ శివ రెసిడెన్సీ అపార్ట్‌మెంటు హద్దు, అ.21-8లు.

సాంబేలు ఆంజనేయ ప్రసాద్, అడ్వకేట్
AP LAW FIRM, # 54-1-7/2C/1, ఫ్లాటు నెం.FF2, శ్రీ సాయి వెంకట్ రెసిడెన్సీ, విజయలక్ష్మి కాలనీ, రోడ్డు నెం-1, ప్రతాప్ హాస్పిటల్ రోడ్డు (ల్యాండ్ మార్క్), మహానాడు రోడ్డు, విజయవాడ -520007,సెల్:9441249798
విజయవాడ. తేది: 18-12-2025

CHANGE OF NAME

I, VEERRAJAIAH DADI (Old Name), S/o. DADI MASTAN RAO, Resident of Door No.2-163, Yasam Vari Street, Near Ganesh Temple, Budampadu, Guntur, Guntur District, Andhra Pradesh - 522017. I have changed my name as DADI VEERA RAGHAVAIAH (New Name) S/o. DADI MASTAN RAO. Hereafter my name is known as DADI VEERA RAGHAVAIAH (New Name) S/o. DADI MASTAN RAO.

NOTICE

BEFORE THE HON'BLE DEPUTY REGISTRAR OF CHITS :: GUNTUR
Dispute No.36 / 2025

Between:
M/s.TVL CHIT FUND PVT.LTD.,Rep. by its Managing Director,Tavva Venkateswarlu ....Disputant
And
Saganaboina Komali and Others ....Opponents

To,
OPP. No-3: Munnangi Sri Suhas, S/o. Vidya Sagar, R/o.Flat No:308, Sanskruti Apartments, 'A' Block, Kallam Homes, Back Side of Priya Gardens, Opp:Hindu Pharmacy College Road, Amaravathi Road, Guntur.

Please take notice that the above dispute is filed against Opponents for Recovery of Rs.2,18,681/-(Rupees Two Lakhs Eighteen Thousand Six Hundered and Eighty One Only) and the same is posted to Dt. 27-01-2026 for the appearance of you before the Deputy Registrar of Chits O/o.District Registrar, Guntur at 10:30 am. If you fail to attend the office of Deputy Registrar of Chits on that day the matter will be heard and decided exparte basis on the material available.

(By order of the Deputy Registrar of Chits)

BANDLA GOPI, Advocate for Disputent, D.No.130-5-177, Lakshmi Narasimha Nilayam, Annapurna Nagar 5th Line, Gorantla, Guntur – 522 034, Cell No:9885402037.

'శ్రీ అంజలి హాస్పిటల్'లో 16 ఏళ్ల బాలుడికి పునర్జన్మ

- ఒక్క రంధ్రంతో ఊపిరితిత్తులకు అరుదైన శస్త్ర చికిత్స
- పాణపాయ స్థితిలో చేరిన బాలుడిని కాపాడిన వైద్యులు
- గుంటూరులో అరుదైన సింగిల్ హోల్ వీఏటీఎస్ లంగ్ సర్జరీ

విశాలాంధ్ర-గుంటూరు వైద్యం: గుంటూరు నగరంలోని శ్రీ అంజలి హాస్పిటల్ వైద్యులు మరోసారి అసాధ్యాన్ని సుసాధ్యాన్ని సాధించి వైద్య రంగంలో తమ ప్రతిభను నిరూపించారు. కేవలం 16 ఏళ్ల వయసులోనే అత్యంత అరుదుగా వచ్చే 'బుల్లస్ లంగ్ డిసీజ్‌తో బాధపడుతున్న ఒక బాలుడు తీవ్ర ఆయాసంతో ఆసుపత్రికి రాగ అతనికి పునర్జన్మను ప్రసాదించారు. శ్రీ అంజలి ఆసుపత్రి వైద్యులు. వివరాల్లోకి వెళితే..ఊపిరితిత్తుల్లో ఏర్పడిన గాలి బుడగలు పగిలి ఛాతీ అంతా గాలి చేరడంతో బాలుడి పరిస్థితి అత్యంత విషమంగా మారింది. ప్రాణాపాయం పొంచిఉన్న ఈపరిస్థితిలో ఆలస్యంచేయకుండా వైద్యులు వీడియో అసిస్టెడ్ థొరాసిక్ సర్జరీ (వీఏటీఎస్) అనే అత్యాధునిక విధానంతో ఒక్క చిన్న రంధ్రం ద్వారా (సింగిల్ హోల్ కీహోల్ సర్జరీ) ఎలాంటి పెద్ద కోతలు లేకుండా ఊపిరితిత్తుల శస్త్ర చికిత్సను విజయవంతంగా నిర్వహించారు. ఇంత చిన్నవయసులో బుల్లస్ లంగ్ డిసీజ్ రావడం వైద్యపరంగా అత్యంత అరుదైన ఘటన కావడం విశేషం. అంతేకాదు, సింగిల్ లంగ్ వెంటిలేటర్ సహాయంతో ఈ క్లిష్టమైన ఆపరేషన్ చేయడం గుంటూరు జిల్లాలోనే చాలా అరుదుగా జరుగుతున్న శస్త్ర చికిత్సగా వైద్య వర్గాలు అభిప్రాయపడుతున్నాయి. అత్యంత సవాల్‌తో కూడిన శస్త్ర చికిత్సను డాక్టర్ దుర్గాప్రసాద్ (ఎండీ, ఐడీసీసీమ్) ఊపిరితిత్తులు అండ్ క్రిటికల్ కేర్ నిపుణులు, డాక్టర్ కౌశిక్, సర్జికల్ ఆంకాలజిస్ట్, వీఏటీఎస్ సర్జన్, అనస్థీషియాలజిస్ట్ డాక్టర్ ప్రవీణ్, క్రిటికల్ కేర్, పెయిన్ స్పెషలిస్ట్, వీరందరి ఆధ్వర్యంలో అత్యం త నైపుణ్యంతో నిర్వహించారు. డాక్టర్ దుర్గాప్రసాద్ మాట్లాడుతూ శ్రీ అంజలి హాస్పిటల్‌లో అన్నిరకాల ఊపిరితిత్తుల వ్యాధులకు అత్యాధునిక లంగ్‌సర్జరీలు, ఇంటర్వెన్షనల్ పల్మనాలజీ సేవలు అందుబాటులో ఉన్నాయన్నారు. శ్రీఅంజలి హాస్పిటల్ అత్యాధునిక ఊపిరితిత్తుల చికిత్సలకు నమ్మకమైన కేంద్రంగా నిలిచిందని బాలుడి తల్లితండ్రులు సంతోషం వ్యక్తంచేశారు.

21న చలపతిలో 'ఏపీ రాష్ట్ర ఓపెన్ చెస్ టోర్నమెంట్'

- పేర్ల నమోదకు ఈ నెల 20 ఆఖరి తేదీ

విశాలాంధ్ర-గుంటూరువైద్యం: మోతడకలోని చలపతి కాలేజీ ఆఫ్ ఫార్మసి కళాశాలలో ఈ నెల 21 ఆదివారం ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఓపెన్‌చెస్ టోర్నమెంట్-2025 జరగనుందని ఆ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ నల్లాని వెంకట రామారావు పేర్కొన్నారు. ఈ మేరకు గురువారం కళాశాల ప్రాంగణంలో టోర్నమెంట్‌కు సంబంధించిన పోస్టర్‌ను ఆవిష్కరించారు. ప్రతిష్టాత్మకమైన ఈ చెస్ టోర్నమెంట్‌ను ఆనంద్ ఈ చెస్ వింగ్స్ అండ్ ఏపీసీఏ విభాగం వారు ఆర్గనైజ్ చేస్తున్నట్లు తెలిపారు. అన్ని కళాశాలలు, అన్ని వయస్సుల ఈ టోర్నమెంట్‌లో పాల్గొనవచ్చని, రూ.500 ఎంట్రీ ఫీజని, ఈ పోటీల్లో గెలుపొందిన విజేతలకు రూ.50వేలు నగదు బహుమతి అందించబడుతుందన్నారు. ఆసక్తి గల వారు తమ పేర్లను 20వ లోపు నమోదు చేసుకోవాలని కోరారు. చెస్ పోటీల్లో విజేతలుగా నిలిచిన వారికి నగదుబహుమతి ప్రధానం జరుగుతుందని పేర్కొన్నారు.

అంటువ్యాధుల వ్యాప్తిని అరికట్టడంలో వైద్యులు భాగస్వాములు కావాలి

- రాష్ట్ర వైద్య, విద్య సంచాలకులు డాక్టర్ రఘునందన్

విశాలాంధ్ర-గుంటూరు వైద్యం : రాష్ట్రంలో ప్రబలుతున్న అంటు వ్యాధుల వ్యాప్తిని అరికట్టడంలో వైద్యులందరూ భాగస్వాములు కావాలని రాష్ట్ర వైద్య,విద్య సంచాలకులు డాక్టర్ జి.రఘునందన్ విజ్ఞప్తి చేశారు. స్థానిక జీఎంఎ హాలులో సీడ్స్ రాష్ట్ర శాఖ, ఐఎంఏ గుంటూరు శాఖ సంయుక్తంగా 'మెలియోడోసిస్, స్క్రబ్ టైఫస్ అంటువ్యాధుల వ్యాప్తి-లక్షణాలు-వ్యాధి నిర్ధారణ-చికిత్స-నియంత్రణ-నిరోధక చర్యలు' అన్న అంశంపై చర్చా కార్యక్రమం జరిగింది. డాక్టర్ రఘునందన్ మాట్లాడుతూ రాష్ట్రంలో ఎక్కడా కొత్తగా అంటువ్యాధులు వెలుగుచూసిన రాష్ట్ర అధికారులకు ముందుగా గుంటూరు వైద్యులే గుర్తుకు వస్తారన్నారు. వ్యాధి నిర్ధారణ తొలిదశలోనే జరగటం వల్ల అంటువ్యాధుల మరణాలను చాలా వరకు నిరోధించగలిగామన్నారు. ప్రభుత్వం కూడా సత్వర చర్యలు చేపట్టిందని, ఐఎంఏ వైద్యులందరూ కూడా అందుకు సహకరించడం అభినందనీయమని కొనియాడారు. ముఖ్యంగా అంటువ్యాధుల విషయంలో సిడ్స్ ద్వారా డాక్టర్ కళ్యాణ్ చక్రవర్తి ఇస్తున్న సలహాలు రాష్ట్ర ప్రభుత్వానికి ఎంతగానో ఉపయోగపడుతున్నాయని, ప్రభుత్వ వైద్యులు, ప్రైవేట్ వైద్యులు సంయుక్తంగా కృషి చేస్తేనే ఎలాంటి వ్యాధులైన అరికట్టగలమన్నారు. నేషనల్ సెంటర్ ఫర్ డిసీస్ కంట్రోల్ జాయింట్ డైరెక్టర్ డాక్టర్ ఎం.ప్రవీణ్ మాట్లాడుతూ అంటువ్యాధుల్ని గుర్తించిన వైద్యులు ఆ వ్యాధుల సమాచారమును తమకు తెలియజేయాలని కోరారు. ఆ వ్యాధుల నియంత్రణ చర్యలలో కేంద్ర ప్రభుత్వం కూడా పాలుపంచుకోవడం జరుగుతుందన్నారు. ఐఎంఏ రాష్ట్ర మాజీ అధ్యక్షులు డాక్టర్ జి.నందకిషోర్ మాట్లాడుతూ ప్రభుత్వ వైద్యులతో పాటు ఐఎంఏవైద్యులు అంటు వ్యాధుల నిరోధంలో కీలక పాత్ర పోషిస్తున్నారని, ప్రభుత్వానికి కూడా పూర్తి సహకారం అందించటం జరుగుతుందన్నారు. తద్వారా త్వరితగతిన కొత్త వ్యాధుల అధ్యయనానికి, నిర్ధారణకు, చికిత్సకు అవకాశం ఏర్పడుతుందన్నారు. ప్రముఖ వైద్య నిపుణులు డాక్టర్ జి.బాబురావు, డాక్టర్ నాగేంద్రప్రసాద్, డాక్టర్ శ్రీనివాసరావు, డాక్టర్ సిహెచ్ మనోజ్ కుమార్, డాక్టర్ దేబా బ్రతదేశ్, డాక్టర్ వైవిఎస్ ప్రభాకర్, డాక్టర్ వేమూరి రామ తారకనాథ్, డాక్టర్ సుమిత్ర రాయ్, డాక్టర్ రామకృష్ణ, డాక్టర్ హరికృష్ణ, ఐఎంఏ ఉపాధ్యక్షులు డాక్టర్ మోపర్తి శివప్రసాద్, కార్యదర్శి డాక్టర్ బి.సాయికృష్ణ, సంయుక్త కార్యదర్శి డాక్టర్ సిహెచ్ శ్రీనివాసరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

నూతన ఎస్సైగా సత్యన్నారాయణ

విశాలాంధ్ర-పెదనందిపాడు : పెదనందిపాడు నూతన ఎస్సైగా సీహెచ్ సత్యనారాయణ గురువారం బాధ్యతలు స్వీకరించారు. నల్లపాడు పోలీస్ స్టేషన్ నుంచి ఆయన బదిలీపై పెదనందిపాడు పోలీస్‌స్టేషన్‌కు విచ్చేశారు. ఇక్కడ విధులు నిర్వహిస్తున్న ఎస్సై మధు పవన్ నల్లపాడు పోలీసుస్టేషన్‌కు బదిలీ అయ్యారు.

సస్పెన్షన్‌కు గురైన ఉద్యోగులు తిరిగి విధుల్లోకి

- ఏపీ ఎన్జీజీఓ సంఘ రాష్ట్ర అధ్యక్ష, కార్యదర్శులకు అభినందనలు తెలిపిన గణపవరం పీహెచ్‌సీ సిబ్బంది

విశాలాంధ్ర-గుంటూరు వైద్యం : డిసెంబరు 3వ తేదీన కుటుంబ సంక్షేమ శాఖ రాష్ట్ర కమిషనర్ గణపవరం పీహెచ్‌సీని సాయంత్రం 5.30 గంటల తరువాత కస్మికంగా సందర్శించారు. ఆ సమయంలో పీహెచ్‌సీలో సిబ్బంది అందుబాటులో లేరనే కారణం చూపి పీహెచ్‌సీలో పని చేస్తున్న 12 మంది ఉద్యోగులను సస్పెండ్ చేశారు. ఈ సంఘటన వైద్య ఆరోగ్యశాఖ చరిత్రలోనే రాష్ట్ర వ్యాప్తంగా తీవ్ర అలజడిని రేపి ఉద్యోగులను ఆందోళనకు గురిచేసింది. ఈ విషయంపై స్పందించిన ఏపీ ఎన్జీజీఓ అసోసియేషన్ ఉమ్మడి గుంటూరు జిల్లా అధ్యక్షులు ఘంటసాల శ్రీనివాసరావు అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు అలపర్తి విద్యాసాగర్ దృష్టికి తీసుకువెళ్ళారు. దీంతో ఆయన తక్షణమే స్పందించి రాష్ట్ర కమిషనర్‌తో చర్చలు జరిపి కేవలం పక్షం రోజుల వ్యవధిలోనే సస్పెన్షన్‌కు గురైన 11 మంది ఉద్యోగులను తిరిగి విధుల్లోకి తీసుకునేలా ఉత్తర్వులు జారి చేయించారు. ఈ విజయం పూర్తిగా అలపర్తి విద్యాసాగర్ నాయకత్వంలోని ఏపీ ఎన్జీజీఓ సంఘానికి దక్కుతుంది. ఉద్యోగుల హక్కుల పరిరక్షణలో సంఘం చూపిన నిబద్ధతకు ఇది స్పష్టమైన నిదర్శనం. ఏపీ ఎన్జీజీఓ సంఘ రాష్ట్ర అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు అలపర్తి విద్యాసాగర్‌కి, డివి రమణకి గణపవరం పీహెచ్‌సీ సిబ్బంది తరపున పల్నాడు జిల్లా, గుంటూరు జిల్లా ఏపీ ఎన్జీజీఓ సంఘం తరపున హృదయపూర్వక ధన్యవాదాలు, అభినందనలు తెలియజేశారు.

విజ్ఞాన్స్ యూనివర్సిటీ అధ్యాపకుడికి పీహెచ్‌డీ పట్టా

విశాలాంధ్ర-గుంటూరు కలెక్టరేట్ : విజ్ఞాన్స్ యూనివర్సిటీకి చెందిన ఎలక్ట్రానిక్స్ అండ్ కమ్యూనికేషన్ ఇంజినీరింగ్(ఈసీఈ) విభాగం అసిస్టెంట్ ప్రొఫెసర్ గుంటుపల్లిగంగా ప్రసాద్ పీహెచ్‌డీ పట్టా సాధించారని విజ్ఞాన్స్ యూనివర్సిటీ వైస్ చాన్స్‌లర్ కల్నల్, ప్రొఫెసర్ పి.నాగభూషణ్ గురువారం తెలిపారు. కార్యక్రమంలో వైస్ చాన్స్‌లర్ మాట్లాడుతూ గుంటుపల్లి గంగా ప్రసాద్ 'అడాప్టివ్ రౌటింగ్ టెక్నిక్స్ ఫర్ మొబైల్ అడహాక్ నెట్‌వర్క్స్ విత్ అన్‌స్టేబుల్ లింక్స్' అనే అంశంపై విస్తృతమైన పరిశోధన నిర్వహించి, విజయవంతంగా డాక్టరేట్ పూర్తి చేసినట్లు వెల్లడించారు. ఈ పరిశోధనకు విజ్ఞాన్స్ యూనివర్సిటీ ఈసీఈ విభాగానికి చెందిన ప్రొఫెసర్ డాక్టర్ బి.సీతారామాంజనేయులు గైడ్‌గా వ్యవహరించినట్లు తెలిపారు. మొబైల్ అడహాక్ నెట్‌వర్క్స్‌లో లింక్ అస్థిరత వల్ల ఏర్పడే సమస్యలను అధిగమించేందుకు కొత్త రకమైన అడాప్టివ్ రౌటింగ్ విధానాలను ఈ పరిశోధనలో ప్రతిపాదించినట్లు పేర్కొన్నారు. పీహెచ్‌డీ పట్టా సాధించిన అసిస్టెంట్ ప్రొఫెసర్ గుంటుపల్లి గంగా ప్రసాద్‌ను విజ్ఞాన్స్ విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ లావు రత్తయ్య, వైస్ చాన్స్‌లర్ కల్నల్, ప్రొఫెసర్ పి.నాగభూషణ్ తదితరులు అభినందించారు.

చిత్రలేఖనంలో సుమేధ విద్యార్థుల ప్రతిభ

విశాలాంధ్ర-గుంటూరు సిటీ: స్థానిక ఎన్జీవోస్ కాలనీలోని సుమేధ హై స్కూల్ విద్యార్థులు జాతీయ స్థాయిలో రెయిన్బో ఆర్ట్స్ అకాడమీ గుజరాత్ వారు నిర్వహించిన చిత్రలేఖనం పోటీలలో 11 బెస్ట్ పెర్ఫార్మెన్స్, 40 బంగారు, 35 రజత, 24 కాంస్య మొత్తం 110 మెడల్స్ సాధించారు. సుమేధ హైస్కూల్ తరపున అత్యధిక విద్యార్థులు పాల్గొనేలా ప్రోత్సహించిన డైరెక్టర్ మున్నంగి చంద్రశేఖర్ రెడ్డిని కళారత్న అవార్డుతో సత్కరించారు. తమ విద్యార్థులు అధిక సంఖ్యలో మెడల్స్ సాధించడం పట్ల డైరెక్టర్ చంద్రశేఖర్ రెడ్డి హర్షం వ్యక్తం చేసారు. కార్యక్రమంలో ముఖ్య అతిధిగా పాల్గొన్నటువంటి మున్నంగి సంజీవరెడ్డి, విశ్రాంత వ్యాయమ ఉపాధ్యాయులు (సిద్ధార్థ జూనియర్ కాలేజీ, విజయవాడ) విద్యార్థులకు మెడల్స్ సర్టిఫికెట్స్ అందచేసి వారిని అభినందించారు. కార్యక్రమంలో పాఠశాల హెచ్‌ఎం కె.రాంబాబు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

వైరును తొలగించాలి: సీపీఐ

విశాలాంధ్ర-పెదకాకాని : పెదకాకానిసెంటర్‌లో శివాలయంకు వెళ్లేదారిలో గతవారం రోజుల నుంచి వైరురోడ్డుకు అడ్డంగా పడి ఉందని, పాదచారులు, వాహనదారులు భయభ్రాంతులకు గురవుతున్నారు. పొన్నూరు నియోజకవర్గ సీపీఐ కార్యదర్శి పుప్పాల సత్యనారాయణ మాట్లాడుతూ గతవారంరోజుల నుంచి రోడ్డుపై అడ్డంగా తీగ పడిఉందని, తెలియదని, సంబంధిత అధికారులు వెంటనే వైరును తొలగించాలని డిమాండ్ చేశారు.

ముగిసిన 'విద్యార్థుల పరిశోధన అండ్ ఆవిష్కరణ పోటీ(సౌత్ జోన్) అన్వేషణ్-2025'

విశాలాంధ్ర-తుళ్లూరు : రాజధాని అమరావతిలోని వీఐటీ విశ్వవిద్యాలయంలో భారత విశ్వవిద్యాలయాల సంఘం(ఏఐయూ) నిర్వహించిన విద్యార్థుల పరిశోధన అండ్ ఆవిష్కరణ పోటీ(సౌత్ జోన్) అన్వేషణ్-2025 గురువారంతో ముగిసింది. పోటీ 17, 18న వీఐటీ విశ్వవిద్యాలయంలో జరిగింది. ఇదిభారత దేశంలోనే అతిపెద్ద పరిశోధన, ఆవిష్కరణ పోటీ. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మంగళగిరి లోని ఆల్ ఇండియా ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్(ఏఐఐఎంఎస్) ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ డాక్టర్ అహంతెం శాంతా సింగ్ హాజరయ్యారు. ఆయన మాట్లాడుతూ దేశ నిర్మాణంలో యువత నేతృత్వంలోని పరిశోధన ప్రాముఖ్యత, కృత్రిమ మేధా ప్రపంచంలో నైతిక, ఆధారాల ఆధారిత, ప్రభావవంతమైన శాస్త్రీయ విచారణ అవసరాన్ని వివరించారు. జీనియస్ ఫిల్టర్స్ అండ్ సిస్టమ్స్ ప్రైవేట్ లిమిటెడ్ మేనేజింగ్ డైరెక్టర్ పంచుమర్తి లక్ష్మి భీమేష్ హాజరయ్యారు. ఆయన మాట్లాడుతూ విద్యార్థులు తమ పరిశోధనా కార్యకలాపాలను వాస్తవ ప్రపంచ పారిశ్రామిక, సామాజిక సవాళ్లతో అనుసంధానించాలని, ఆవిష్కరణ, స్థిరత్వం, వ్యవస్థాపకత ప్రాముఖ్యతను తెలియజేశారు. అసోసియేషన్ ఆఫ్ ఇండియన్ యూనివర్సిటీస్(ఏఐయూ) జాయింట్ డైరెక్టర్ డాక్టర్ అమరేంద్ర పాణి ప్రత్యేక అతిథిగా హాజరై పాల్గొన్నవారిని అవార్డు గ్రహీతలను అభినందించారు. పరిశ్రమల నుంచి 18 మంది ప్రముఖ నిపుణుల బృందం కఠినమైన బహుళ-స్థాయి మూల్యాంకన ప్రమాణాల ద్వారా నిర్ణయించింది. విద్యార్థి పరిశోధన ప్రాజెక్టులను పోస్టర్ ప్రజెంటేషన్, పోడియం ప్రజెంటేషన్ రెండింటినుంచి ఎంపిక చేశారు. ప్రతి ట్రాక్ నుంచి మొదటి, రెండవ, మూడవ స్థానాల్లో నిలిచిన విజేతలను సత్కరించారు. ఇది దక్షిణ జోన్ అంతటా ప్రాం తీయ విద్యా సహకారాన్ని బలోపేతం చేయ డంలో, పరిశోధనా నైపుణ్యం, ఆవిష్కరణ, విద్యార్థుల సాధికారత సంస్కృతిని ప్రోత్సహించడంలో ఒకముఖ్యమైన మైలురాయిని సూచిస్తుంది. 36 మంది సభ్యులతో కూడిన నిర్వాహక బృందానికి వీఐటీ విశ్వవిద్యాలయ అధ్యాపకులు డాక్టర్ సంతను మండల్ (సమన్వయకర్త) డాక్టర్ సోమ్య రంజన్ సాహూ (సహ సమన్వయకర్త)నాయకత్వం వహించారు.

21, 22 తేదీల్లో 'వివా వీవీఐటీయూ' 2కే25-26

విశాలాంధ్ర-పెదకాకాని : వాసిరెడ్డి వెంకటాద్రి ఇంటర్నేషనల్ టెక్నలాజికల్ యూనివర్సిటీలో ఈ నెల 21, 22 తేదీలలో జాతీయస్థాయి యువజనోత్సవం 'వివా వీవీఐటీయూ 2కే25-26' నిర్వహించనున్నట్లు వీవీఐటీ విశ్వవిద్యాలయం ప్రో-ఛాన్సలర్ వాసిరెడ్డి మహదేవ్ తెలిపారు. విద్యార్థులలో ఆత్మవిశ్వాసాన్ని ప్రోత్సహిస్తూ వారిలో ఉన్న అపరిమిత సామర్థ్యాలు, అంతర్గతశక్తిని గ్రహించాలని తెలియపరిచే విధంగా 'యువర్ పొటెన్షియల్ ఈజ్ ఎండ్‌లెస్ ద మ్యాజిక్ ఈజ్ ఇన్ యు' అనే నినాదంతో 'యానిమి ఇన్ ద స్ట్రీట్ ఆఫ్ చైనా' నేపథ్యంలో ఈ యువజనోత్సవాన్ని నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. స్టూడెంట్ యాక్టివిటీ కౌన్సిల్(శాక్) విద్యార్థి విభాగం ఆధ్వర్యంలో రెండు రోజుల పాటు నిర్వహించు ఈ వేడుకలో విద్యార్థులలో దాగివున్న సృజనాత్మకత, నైపుణ్యం, కళాత్మకతను వెలికితీసే విధంగా సాంకేతిక, క్రీడా, సాంస్కృతిక విభాగాలలో 93 అంశాలలో పోటీలు నిర్వహించనున్నట్లు వివరించారు. ఈ యువజనోత్సవానికి సంబంధించిన ప్రచార ప్రతు లను విద్యార్థులతో కలసి విశ్వవిద్యాలయం ఛాన్సలర్ వాసిరెడ్డి విద్యాసాగర్, ప్రో-ఛాన్సలర్ వాసిరెడ్డి మహదేవ్, రిజిస్ట్రార్ డాక్టర్ వై.మల్లికార్జునరెడ్డి విడుదల చేశారు. యువజనోత్స వంలో పాల్గొను విద్యార్థులు 'వివావివిఐటియు. కామ్' వెబ్‌సైట్‌లో వివరాలను నమోదు చేసుకో వాలని సూచించారు. యువజనోత్సవంలో పాల్గొనే విద్యార్థులకు గుంటూరు, విజయవాడ, తెనాలి ప్రాంతాల నుంచి రవాణా సౌకర్యాలు ఏర్పాటు చేసామని తెలిపారు. ఈ కార్యక్రమంలో అకాడమిక్ డీన్ డాక్టర్ కె.గిరిబాబు, అడ్మిషన్స్ డైరెక్టర్ డాక్టర్ సి.ఉదయ్ కుమార్, విద్యార్థులు పాల్గొన్నారు.

ముత్యాలరెడ్డి నగర్‌లో సీసీ రోడ్డు ప్రారంభం

విశాలాంధ్ర-గుంటూరు కలెక్టరేట్ : గుంటూరు పశ్చిమ నియోజకవర్గ పరిధిలోని 45వ డివిజన్‌లో అభివృద్ధి పనులు వేగంగా కొనసాగుతున్నాయని ఎమ్మెల్యే గళ్ళా మాధవి పేర్కొన్నారు. గురువారం 45వ డివిజన్ ముత్యాలరెడ్డి నగర్ 10వ లైన్‌లో రూ.1.89 కోట్లతో నూతనంగా నిర్మించిన సీసీ రోడ్డు ప్రారంభోత్సవ కార్యక్రమాన్ని, అలాగే హనుమయ్య నగర్‌లో రూ.55 లక్షలతో సీసీ డ్రైన్ నిర్మాణానికి శంకుస్థాపన కార్యక్రమాన్ని ఎమ్మెల్యే ఘనంగా నిర్వహించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ 45వ డివిజన్ ముత్యాలరెడ్డి నగర్ నుంచి చైతన్యపురి కాలనీ వరకు దాదాపు 500 మీటర్లకు పైగా విస్తరించిన ఈ రోడ్డు కోసం అనేక అవరోధాలను ఎదుర్కొన్నామని, మొదట శంకుస్థాపన అనంతరం కాంట్రాక్టర్లు సగం పనులు చేసి వదిలేయడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నార న్నారు. దాదాపు మూడు నెలల పాటు ఈ పనిపై పోరాటం చేసి, మళ్లీ రీ-టెండర్‌కు వెళ్లి కొత్త కాంట్రాక్టర్ల ద్వారా పనులు చేపట్టాల్సి వచ్చిందని చెప్పారు. మొత్తం ప్రక్రియ ఒక చిన్న యుద్ధంలా సాగి, దాదాపు ఆరు నెలల తర్వాత ఈరోజు ప్రజలకు నాణ్యమైన సీసీ రోడ్డు అందించే స్థితికి వచ్చామని తెలిపారు. వడ్లమూడి వెంకటేశ్వరరావు, కొమ్మినేని కోటేశ్వరరావు, దుడికి సాంబయ్య, నాగులు మీరా, షేక్ రఫీ, బెజవాడ కృష్ణారెడ్డి, పాటిబండ్ల విజయ్, సాయి కృష్ణ, బాజీ తదితరులు పాల్గొన్నారు.

వికాస్ హాస్పిటల్స్‌లో సెమీ క్రిస్మస్ వేడుకలు: గుంటూరు నగరంలోని వికాస్ హాస్పిటల్స్‌లో నిర్వహించిన సెమీ క్రిస్మస్ వేడుకలు గురువారం ఘనంగా జరిగాయి. గుంటూరు పశ్చిమ నియోజకవర్గ ఎమ్మెల్యే గళ్ళా మాధవి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఎమ్మెల్యే కేక్ కట్ చేశారు. సమాజ ఆరోగ్య పరిరక్ష ణలో వైద్యులు, వైద్య సిబ్బంది కీలక పాత్ర పోషిస్తున్నారని, వారి సేవలు అభినందనీ యమని కొనియాడారు. గళ్ళా రామచంద్రరావు, హాస్పిటల్ యాజమాన్యం, వైద్యులు, సిబ్బంది పాల్గొన్నారు.

అప్పుల ఊబిలో రైతన్నలు

విశాలాంధ్ర-వట్టిచెరుకూరు : మండల పరిధిలోని కుర్నూతల, పల్లపాడు పలు గ్రామాలలోని రైతన్నలు గిట్టుబాటు ధరలు లేక పంటను ప్రైవేటు వ్యాపారస్తులకు అమ్ముకుంటున్నారు. పత్తి పంటను సీసీఐకి తీసుకువెళ్తే పురుగు ఉందని వెనక్కి పంపించి వేస్తున్నారు. చేసేదేమీ లేక తక్కువ రేటుకు దళారులకు అమ్ముకోవటం వల్ల రైతులు నష్టపోతున్నారు.

కుర్నూతలలో పొలం పిలుస్తోంది

విశాలాంధ్ర-వట్టిచెరుకూరు : ఎండు తెగులు ఆశించిన మొక్కలు ముడుసుకుపోయి చనిపోతాయని మండల వ్యవసాయ అధికారి సునీత తెలిపారు. మండలంలోని కుర్నూతల గ్రామంలో పొలం పిలుస్తుంది కార్యక్రమాన్ని నిర్వహించారు. ఎండు తెగులు ఎక్కువగా ఉన్న పొలంలో వేప పిండితో పాటు పశువుల ఎరువును వాడాలని ఆమె సూచించారు ఈ కార్యక్రమంలో రైతులు పాల్గొన్నారు.

పీపీపీ విధానం రద్దు చేయండి

– జిల్లా కార్యదర్శి మారుతీ వరప్రసాద్

విశాలాంధ్ర – పిడుగురాళ్ల : గత వైసీపీ ప్రభుత్వం వైద్య సీట్లను అమ్ముకుంటే.. నేటి కూటమి ప్రభుత్వం వైద్య కళాశాలలను అమ్మేస్తుందని ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర కార్యదర్శి బందెల నాజర్ జీ ఆరోపించారు. మండలంలోని బ్రాహ్మణ పల్లి ప్రభుత్వ మెడికల్ కాలేజీ వద్ద పీపీపీ విధానానికి వ్యతిరేకంగా సీపీఐ పార్టీ రాష్ట్ర పిలుపుమేరకు చేపట్టిన ధర్నా కార్యక్రమంలో నాజర్ జీ పాల్గొన్నారు. ఈ సందర్భ ంగా ఆయన మాట్లాడుతూ గత వైసీపీ ప్రభుత్వంలో మంజూరైన ప్రభుత్వ వైద్యకళాశాలలో 107,108 జీవోలు తెచ్చి సెల్ఫ్ ఫైనాన్స్ కింద 50 శాతం సీట్లు జగన్మోహన్ రెడ్డి అమ్ముకుంటున్నారని గగ్గోలు పెట్టిన టీడీపీ, జనసేన, బీజేపీ పార్టీలు నేడుచేస్తున్న పనేంటనిప్రశ్నించారు. యువ గళం పాదయాత్రలో నారా లోకేష్ తమ ప్రభుత్వం వచ్చిన 100 రోజుల్లో జీవో 107, 108 రద్దుచేసి పూర్తిగా ప్రభుత్వ ఆధీనంలోనే వైద్యకళాశాలు నిర్వహిస్తామని సొంతనియోజకవర్గం మంగళగిరిలో వేలాది మంది విద్యా ర్థులు, ప్రజల మధ్య ఇచ్చిన హామీని మర్చిపోవడం దురదృ ష్టకరంగా పేర్కొన్నారు. ప్రభుత్వం పునరాలోచించి పీపీపీ విధానాన్ని ఉపసంహరించుకోవాలని నాజర్ జీ డిమాండ్ చేశారు. పేద ప్రజలకు ప్రభుత్వ వైద్యం దూరం చేసేందుకే కూటమి ప్రభుత్వం ప్రైవేటీకరణ వైపు పయనిస్తుందని సీపీఐ జిల్లా కార్యదర్శి మారుతీ వరప్రసాద్ పేర్కొన్నారు. పేదల పిల్లలు వైద్య విద్యను అభ్యసించే వీలు లేకుండా వేలంపాటలు పెట్టే ధోరణి సరైంది కాదని పీపీపీ విధానాన్ని వెంటనే ఉపసంహరించుకోవాలని లేకుంటే సీపీఐతో పాటు విద్యార్థి సంఘాలతో విధ్వంసం సృష్టిస్తా మని, ఆ మేరకు ఆందోళన బాట సిద్ధం చేస్తున్నట్లు మారుతి వరప్రసాద్ పేర్కొన్నారు. వెనుక బండి పలనాటి ప్రాంతంలో ప్రభుత్వం మెడికల్ కాలేజీ వస్తే పేదలకు మెరుగైన ఉచిత వైద్యం అందుతుందని, పేదల పిల్లలు వైద్యులుగా మారేందుకు అందుబాటులో వైద్య విద్య ఉంటుందని ఆశపడ్డామని అలాంటి పరిస్థితికి భిన్నంగా కూటమి ప్రభుత్వం గౌరవిస్తుండటం బాధాకరమని పల్నాడు జిల్లా సహాయ కార్యదర్శి షేక్‌హుస్సేన్ తెలిపారు. పల్నాటి ప్రాంత అభివృద్ధిలో భారత కమ్యూనిస్టు పార్టీ సీనియర్ నాయకులు మందపాటి నాగిరెడ్డి, పులుపుల శివయ్య లాంటి ఎంతోమంది త్యాగాల ఫలితమేనని కాసా రాంబాబు పేర్కొన్నారు. అలాంటి పలనాటి ప్రాంతంలో నిర్మితమవుతున్న ప్రభుత్వ వైద్య కళాశాలలో పేదలకు ఉచిత వైద్యంతో పాటు ఉచిత విద్య కూడా అందేలా కూటమి ప్రభుత్వం పనిచేయాలని కోరారు. ప్రైవేటీకరణ నిర్ణయాన్ని ఉపసంహరించకుంటే సీపీఐ, ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో ఆందోళనలు ఉధృతం చేస్తామని రాంబాబు పేర్కొన్నారు. కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి సుబ్బారావు, రైతు సంఘం నాయకులు ఉలవ పూడి రాములు, పిడుగురాళ్ల మండల కార్యదర్శిబాలయ్య, దాచేపల్లి కార్యదర్శి వెంకట్రావు, మాచవరం కార్యదర్శి యలమంద, సీనియర్ నాయకులు కరిముల్లా, అస్సాన్‌తో పాటు పార్టీ నాయకులు విద్యార్థి విభాగ నాయకులు కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

విశాలాంధ్ర పల్నాడు జిల్లా

టీడీపీ కుటుంబాలకు రూ.5లక్షల చెక్కుల అందజేత

విశాలాంధ్ర- సత్తెనపల్లి: ప్రమాదవ శాస్తూ మృతి చెందిన రాజుపాలెం మండలం నెమలిపూరి గ్రామానికి చెందిన హర్షదుల్లా దూదేకుల తెలుగుదేశం పార్టీ కార్యకర్తల కుటుం బాలకు రూ. ఐదు లక్షల చెక్కును శాసన సభ్యులు కన్నా లక్ష్మి నారా యణ గురువారం అందచేశారు. మృతులకు తెలుగుదేశం పార్టీ సభ్యత్వం ఉండడంతో టిడిపి ద్వారా మంజూరైన రూ. ఐదు లక్షల చెక్కును మృతుల కుటుంబాలకు అందజేసినట్లు అయన తెలిపారు. తెలుగుదేశం పార్టీ సభ్యత్వం కలిగిన ప్రతి కార్యకర్త కుటుంబానికి తెలుగుదేశం పార్టీ అండ ఉంటుందన్నారు.కార్యకర్తల సంక్షేమం కోసం పని చేస్తున్న ఏకైక పార్టీ తెలుగుదేశం పార్టీ అని వారికి అండగా నిలిచేందుకు బీమా సౌకర్యాన్ని కల్పించిందన్నారు.ప్రతి కార్యకర్తకు అండగా నిలిచి వారి అభివృద్ధికి తెలుగుదేశం పార్టీ నిరంతరం కృషి చేస్తుందన్నారు.మృతుల కుటుంబాలకు సహాయం అందించిన ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కి కృతజ్ఞతలు తెలిపారు.

ఇళ్లపై సీపీఐ జెండాలు ఎగురవేయాలి

విశాలాంధ్ర-క్రోసూరు: క్రోసూరు మండల కేంద్రంలో సీపీఐ శాఖ కార్యదర్శి సభ్యులు గ్రామ గ్రామాన శాఖ సమావేశాలు నిర్వహించాలని సీపీఐ మండల కార్య దర్శి పోతుగంటి నాగేశ్వరరావు పిలుపునిచ్చారు, గురువాయం అయన మాట్లా డుతూ డిసెంబర్ 26న సీపీఐ 100 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా అన్ని గ్రామాల్లో సీపీఐ కార్యదర్శులు సభ్యులు ప్రతి ఒక్కరు వారి ఇంటి పైన సీపీఐ జెండాను కట్టి ఒక పండగ చేయాలని కోరారు.

సత్తెనపల్లి నాయకులు ఎస్టీయూ పదవులు

విశాలాంధ్ర-సత్తెనపల్లి:ఎస్టీయూ పల్నాడు జిల్లా కమిటీ ఎంపిక ప్రక్రియ తాజాగా జరిగింది. అందులో సత్తెన పల్లి మండలానికి పలు పదవులు వరించాయి. జిల్లా శాఖ అసోసియేటెడ్ అధ్యక్షుడిగా వి.నాగరాజు (జిల్లా పరిషత్ హైస్కూల్ బృగు బండ) జిల్లా ఉపాధ్యక్షుడిగా కె. సురేష్ (మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల కట్టమూరు). జిల్లా కార్యదర్శిగా టి.రాజు (మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల భృగు బండ) కార్యదర్శిగా టీ.ఎస్‌రహిమాన్ (దాచేపల్లి ఉర్దూపాఠశాల) జిల్లా సిపిఎస్ కన్వీనర్‌గా జె. విజయ్‌ప్రసాద్ (మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల డి డబ్ల్యూ కంకణాలపల్లి) జిల్లా సోషల్ మీడియా కన్వీనర్‌గా జె.వెంకటేశ్వర్లు (మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల ఎల్‌ఈ రెంటపాళ్ల) ఎన్నికయ్యారు. వీరిని ఏటీయూసీ జిల్లా ఉపాధ్యక్షులు కంబాల శ్రీనివాస్, ఏటీయూసీ సత్తెనపల్లి నియోజకవర్గం గౌరవ అధ్యక్షులు న్యాయవాది వేణుగోపాల్, పట్టణ అధ్యక్ష కార్యదర్శులు డియర్ మస్తాన్, ఈసిరెడ్డి అంజిరెడ్డి, ప్రజానాట్య మండలి సత్తనపల్లి నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి వి చెన్నకేశవరావు, యువజన సంఘం నాయకులు కంబాల ఆనంద్, ఎస్ అయ్యప్ప, ఎస్టీయూ సత్తెనపల్లి మండల శాఖ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు పి వెంకయ్య, సుభాని, ఉపాధ్యాయులు తదితరులు అభినందనలు తెలిపారు.

నేడు మహా శైవక్షేత్ర నిర్మాణ కమిటీ ఏర్పాటు

విశాలాంధ్ర-దాచేపల్లి : గామాలపాడులో మహా శైవక్షేత్ర నిర్మాణ కమిటీ ఏర్పాటు కోసం ఈ నెల 19న శుక్రవారం నాడు సమావేశం నిర్వహిస్తున్నట్లు టీటీడీ పాలక మండలి సభ్యుడు జంగా కృష్ణమూర్తి ఒక ప్రకటనలో తెలిపారు.

కోటి సంతకాలు కాదు.. ఓటి సంతకాలు: ప్రత్తిపాటి

విశాలాంధ్ర-చిలకలూరిపేట: రాజకీయ ఉనికి కోసం వైసీపీ కోటిసంతకాల సేకరణ పేరుతో జగన్ ఆడే డ్రామాలను ప్రజలు నమ్మరని. వైసీపీ నేతలు గొప్పగా చెప్పుకుం టున్న కోటి సంత కాలు ముమ్మాటికీ ఓటి సంతకాలేనని ఎమ్మెల్యే, మాజీ మంత్రి ప్రత్తిపాటి పుల్లారావు విమర్శిం చారు. గురువారం ఆయన మీడియాతో మాట్లాడుతూ వాటిలో ప్రజలు స్వచ్ఛం దంగా పెట్టినవి ఎన్నో వైసీపీ శ్రేణులు సృష్టించినవి ఎన్నో త్వరలోనే బయట పడుతుందని, సంతకాల ప్రతులు ఎప్పుడు తమకు చేరుతాయని వీధి వ్యాపారులు ఇప్పటికే ఆత్రుతగా ఎదురుచూస్తున్నారని ఎద్దేవా చేశారు. ప్రపం చం మెచ్చిన డెవలప్ మెంట్ మోడల్ 'పీపీపీ' గురించి సామాన్యులకు అర్థమైనా జగన్‌కు, వైసీపీ నేతలకు దాని విశిష్టత, విస్తృత ప్రయో జనాలు తెలియకపోవడం నిజంగా సిగ్గు చేటన్నారు. మెడికల్ కాలేజీల నిర్మాణం లో పీపీపీ విధానాన్ని తప్పు పట్టడం తమ అజ్ఞానమో, అవకాశవాద రాజకీ యమో వైసీపీ నేతలే చెప్పాలని పీపీపీ విధానాన్ని తప్పుపడుతున్న జగన్ వైసీపీ తమహాయాంలో చేపట్టిన మౌలిక వస తుల ప్రాజెక్టుల్లో ప్రైవేట్ భాగస్వామ్యం, ప్రభుత్వేతర వ్యక్తుల ప్రమేయం లేదని చెప్పగలరా? అని ప్రశ్నించారు.

విధి నిర్వహణలో శానిటరీ ఇనిస్పెక్టర్ మృతి

విశాలాంధ్ర-చిలకలూరిపేట: స్థానిక మున్సిపాలిటీలో సుదీర్ఘకాలంగా సేవలు అందిస్తున్న శానిటరీ ఇన్‌స్పెక్టర్ రమణారావు గురువారం ఉదయం విధి నిర్వహణలో ఉండగానే గుండెపోటుతో అకస్మాత్తుగా మృతి చెందారు. ఈ ఘటనతో మున్సిపల్ కార్యాలయంలోనూ, పట్టణంలోనూ తీవ్ర విషాద ఛాయలు అలుముకున్నాయి.గురువారం ఉదయం ఎప్పటిలాగే రమణారావు తన విధులకు హాజరయ్యారు. పట్టణంలోని పారిశుధ్య కార్మికుల హాజరు (అటెండెన్స్) తీసుకున్న అనంతరం, ఆయన ఒక్కసారిగా ఛాతిలో నొప్పిగా ఉందని సహచరులకు తెలిపారు. పరిస్థితి గమనించిన సిబ్బంది వెంటనే ఆయనను పట్టణంలోని ఓ ప్రైవేట్ ఆసుపత్రికి తరలించారు. అయితే, ఆసుపత్రికి చేరుకునే లోపే ఆయన పరిస్థితి విషమించడంతో చికిత్స పొందుతూ తుది శ్వాస విడిచారు. ఆయన మృతి పట్ల పలువురు తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు.

ఉపాధ్యాయులకు నాట్స్ ప్రతిభా అవార్డులు

విశాలాంధ్ర - దాచేపల్లి : నార్త్ అమెరికన్ తెలుగు సొసైటీ (నాట్స్) ఆధ్వర్యంలో ఉమ్మడి గుంటూరు జిల్లాలోని 35 మందికి పైగా కవులు, ఉపాధ్యాయులు తాజాగా ప్రతిభా పురస్కార అవార్డులను అందుకున్నారు. దీనిలో భాగంగానే పల్నాడు ప్రాంతానికి చెందిన ముగ్గురు ఉపాధ్యాయులకు ఈ అవార్డులు వరించాయి. బెల్లంకొండ ఒకటో ఎంఈఓ రాజకుమారి, దాచేపల్లి ఎస్సీ కాలనీలోని ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయుడు, వారధి ఫౌండేషన్ అధ్యక్షుడు తగరం ఆనంద్ కుమార్, తుమ్మల చెరువులోని పాఠశాల ఉపాధ్యాయుడు షేక్ ఫిరోజ్ బాషా ఉన్నారు. రాజకుమారి గతంలో దాచేపల్లి ఇన్చార్జి ఎంఈఓ గా కూడా చేశారు. ఫిరోజ్ బాషా దాచేపల్లి మండలంలోని తంగెడ తదితర గ్రామాల్లోని వివిధ పాఠశాలల్లో చేశారు. గుంటూరులోని శ్రీవెంకటేశ్వర విజ్ఞాన మందిరంలో జరిగిన ఈ కార్యక్రమంలో ఉత్తర అమెరికా తెలుగు సంఘం చైర్మన్ ప్రశాంత్ పిన్నమనేని, ప్రెసిడెంట్ శ్రీహరి మందాడి, మాజీ ఎమ్మెల్సీ కేఎస్ లక్ష్మణరావు, తదితరులు పాల్గొన్నారు.

జలకాలుష్య నివారణకు చర్యలు

విశాలాంధ్ర-వినుకొండ:ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర చీఫ్ విప్, వినుకొండ శాసన సభ్యులు జీవి ఆంజనేయులు ఆదేశాల మేరకు, మున్సిపల్ చైర్మన్ డా. షేక్ దస్తగిరి, మున్సిపల్ కమిషనర్ సూచనల మేరకు వినుకొండ పట్టణంలో అన్ని గృహ, వ్యాపార సంస్థలు, అపార్ట్మెంట్‌లు సెప్టిక్ ట్యాంకులు ప్రతి మూడు సంవత్సరాలకు ఒకసారి క్లీనింగ్ చేయించుకోవలని, అందు కొరకు మున్సిపాలిటీ పరిధిలోని స్పీరిక్ సేవరేజ్ సిబ్బంది సేవలు ఉపయోగించుకొ వలసినది గా. కోరారు. మున్సిపల్ మరియు సచివాలయ సిబ్బంది, మెప్మా సిబ్బంది కలిసి సర్వే నిర్వహించి మరుగుదొడ్లు లేని, సెప్టిక్ ట్యాంకులు లేని గృహాలు గుర్తించులని, సర్వేను ప్రజలందరూ సహకరించాలని కోరారు. మరుగుదొడ్లు లేని వారు మున్సిపాలిటీ సిబ్బంది సహకారంతో టాయిలెట్ నిర్మాణం కొరకు ముందుకు రావాలన్నారు. మున్సిపల్ శానిటరీ ఇన్స్పెక్టర్ ఇస్మాయిల్, మేనేజర్ వెంకట్రావు, మెప్మా, సచివాలయ సిబ్బంది, సి ఓ లు పాల్గొన్నారు.

ఘనంగా సెమీక్రిస్మస్ వేడుకలు

విశాలాంధ్ర-పెదకూరపాడు:కల్లోల జగతికి శాంతి సందేశాన్ని అందించిన కరుణామయుడు ఏసుక్రీస్తు మార్గంలో ప్రతి ఒక్కరు పయనించాలని బలుసుపాడు ఇమ్మానియేల్ ఇంటర్నేషనల్ మినిస్టర్ చర్చి ఫాస్టర్ శ్రావణ్ కుమార్ అన్నారు. గురువారం మండల పరిధిలోని 75 త్యాళ్లూరు ప్రాథమిక ఆరోగ్యకేంద్రంలో సెమీ క్రిస్మస్ వేడుకలు నిర్వహించారు. 75 తాళ్లూరు పిహెచ్‌సీ వైద్యులు ఆదిత్య, వెలుగొండారెడ్డి, అత్తలూరు పిహెచ్సి వైద్యులు శివరత్నకుమార్, ఇన్చార్జ్ ఏ ఎం ఓ వెంకటేశ్వర్లు, సూపర్వైజర్ దిలీప్ కుమార్ తో కలసి కేకు కోసి సెమీ క్రిస్మస్ వేడుకలను నిర్వహించారు. ఫాస్టర్ శ్రావణ్ కుమార్ క్రిస్మస్ ప్రాముఖ్యతను, ఏసుక్రీస్తు జన్మ వృత్తాంతాన్ని ఈ సందర్భంగా వివరించారు. అనంతరం వైద్య సిబ్బందితో కలసి సామూహిక ప్రార్థనలు నిర్వహించారు.

స్వామినాథ కమిటీ సిఫార్సులు అమలు చేయాలి

విశాలాంధ్ర-రెంటచింతల : అన్నదాతలు పండించే వ్యవసాయ ఉత్పత్తులకు గిట్టుబాటు ధర కల్పించాలంటే స్వామినాథ కమిటీ సిఫార్సులు అమలు చేయాలని రైతు కూలి సంఘం డివిజన్ కమిటీ కార్యదర్శి నాగేశ్వరరావు కోరారు. గురువారం రెంట చింతలలో జరిగిన సమావేశంలో పాల్గొన్నారు. మొక్క జొన్న పంట క్వింటా రూ పులుల చొప్పున ప్రభుత్వమే కొనుగోలు చేయాలని, వరికెపూడిసెల ప్రాజెక్టు పనులు తక్షణమే ప్రారం భించాలని, మాచర్ల నెహ్రూనగర్లో మంచినీటి సదుపాయం కల్పించాలని సమావేశంలో తీర్మానించారు. సదస్సులో నీలమణి, గాలయ్య, రామయ్య, ఆనందరావు పాల్గొన్నారు.

పారిశుద్ధ్య కార్మికుల సేవలు వెలకట్టలేనివి

విశాలాంధ్ర -పెదకూరపాడు: పారిశుద్ధ్య కార్మికుల సేవలు వెలకట్టలేనివని స్ఫూర్తి ఫౌం డేషన్ ప్రతినిధి కడియాల శివ ప్రసాద్ అన్నారు. గురువారం పెద కూరపాడు పంచాయ తీలో పనిచేస్తున్న పారిశుద్ధ్య కార్మికులు, గ్రీన్ అంబాసిడర్లు, పంచాయతీ సిబ్బంది మొత్తం 30 మందికి రగ్గులను అందజేశారు. పెద్దకూరపాడు మేజర్ పంచాయతీ సర్పంచ్ గుడిపూడి రాజు మాట్లాడుతూ చలికాలం నేపథ్యంలో గ్రీన్ అంబాసిడర్లు, పారిశుద్ధ్య కార్మికుల సేవలను గుర్తించి వారికి రగ్గులను సమకూర్చడం అభినందనీయమని ఇటీవల మండల పరిధిలోని 75 తాళ్లూరులో తండ్రిని కోల్పోయిన చిలుకూరి పరమేశ్వరి, శ్రీలక్ష్మి చదువు మధ్యలో నిలిచిపోకుండా వారిని దత్తత తీసుకొని చదివించడం, సిరిపురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను దత్తత తీసుకొని రూ. 35 లక్షలతో పాఠశాలలో మౌలిక వసతులు కల్పించివిద్యాభివృద్ధికి, స్ఫూర్తిఫౌండేషన్‌అందిస్తున్న సహకారం స్ఫూర్తిదాయకమన్నారు.

శ్రీ శ్రీనివాసుని కళ్యాణోత్సవ ఏర్పాట్లను ఎమ్మెల్యే పరిశీలన

విశాలాంధ్ర - పిడుగురాళ్ల : పిడుగురాళ్లలో ఈనెల 20వ తేదీ శనివారం జరగనున్న శ్రీ శ్రీనివాసుని కళ్యాణ మహోత్సవ ఏర్పాట్లను ఎమ్మెల్యే యరపతినేని శ్రీనివాసరావు పరిశీలించారు. తిరుమల తిరుపతి దేవస్థానం ఆధ్వర్యంలో జరుగుతున్న శ్రీనివాసుని కళ్యాణోత్సవాన్ని తిలకించేందుకు నియోజకవర్గ పరిధిలో వివిధ గ్రామాల నుంచి సుమారు 30 వేల మంది వరకు హాజరవుతారనే అంచనాతో ఆమేరకు ఏర్పాట్లు చేసే కార్యక్రమంలో పార్టీ నాయకులను ఎమ్మెల్యే పురమాయించారు. జానపాడు రోడ్డు కన్యకా పరమేశ్వరి దేవాలయం సమీపంలో తిరుపతి వెంకటేశ్వరని సన్నిధిని తలపించేలా కల్యాణ వేడుకను పెద్దలు చేస్తున్నారు. సదరు పనులను ఎమ్మెల్యే తో పాటు యువనేత నిఖిల్ పరిశీలించారు. రోడ్డుకిరువైపులా ఉన్న అడ్డంకులను తొలగించే కార్యక్రమాన్ని నేతలతో పాటు మున్సిపల్ అధికారులు, పోలీసు అధికారులకు అప్పగించారు. కార్యక్రమంలో ఎమ్మెల్యే తో పాటు మున్సిపల్ చైర్మన్ కొత్త వెంకట సుబ్బారావు, పార్టీ సీనియర్ నాయకులు వడ్డవల్లి సర్వేశ్వరరావు, సాంబశివరావు, తురక వీరాస్వామి, పాండురంగ శ్రీను, సీఐ వెంకట్రావు, మున్సిపల్ అధికారులు, జనసేన నాయకులు పాల్గొన్నారు.

హసనాబాద్‌లో ఎమ్మెల్యే పర్యటన

విశాలాంధ్ర-క్రోసూరు:100 రోజులు, 100 గ్రామాలు కార్యక్రమంలో భాగంగా క్రోసూరు మండలం హసనాబాద్ గ్రామంలో గురువారం పర్యటించారు. గ్రామంలోని పలు కాలనీలో పర్యటించి ప్రజా సమస్యలు ప్రత్యక్షంగా తెలుసుకున్నారు. నాయకులు, కార్యకర్తల ఇళ్లకు వెళ్లి వారి కుటుంబాలతో ఆప్యాయంగా మాట్లాడారు. ప్రజా సమస్యలను విని వాటి పరిష్కారానికి కృషి చేస్తామని భరోసాఇచ్చారు. నాయకులకు, కార్యకర్తలకు ఎలాంటి సమస్య వచ్చినా అండగా నిలుస్తామని హామీ ఇచ్చారు. గ్రామంలో రోడ్లు, డ్రైనేజీల నిర్మాణం కోసం కృషి చేస్తున్నామని వెల్లడించారు. గుంటూరు మిర్చి యార్డ్ మాజీ చైర్మన్ వెన్నా సాంబశివరెడ్డి, మండల అధ్యక్షులు, పాల్గొన్నారు.

గీతాంజలి స్కూల్స్‌లో సిల్వర్ జూబ్లీ వేడుకలు

విశాలాంధ్ర - వినుకొండ : స్థానిక గీతాంజలి స్కూల్స్ వారు పాఠశాల ప్రారంభించి 25 వసంతాలు పూర్తి చేసుకున్న సందర్భంగా సిల్వర్ జూబ్లీ వేడుకలు గురువారం ఘనంగా ప్రారంభించారు. వేడుకలు ప్రారంభోత్సవ సందర్భంగా పట్టణంలో హైడ్రోజన్ బలూన్ లను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ప్రిన్సిపాల్ తేళ్ళ కృష్ణవేణి మాట్లాడుతూ.. తమ పాఠశాల ప్రారంభించి ఈ విద్యా సంవత్సరానికి 25 వసంతాలు పూర్తి చేసుకుంటున్న సందర్భంగా సిల్వర్ జూబ్లీ వేడుకలను 2026 జనవరి 9,10,11 తేదిలలో నిర్వహిస్తున్నామని, 9న రెసిడెన్సియల్ విద్యార్థులకు, 10న 25 సంవత్సరాలలో తమ పాఠశాలలో చదివిన పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం, 11న డే -స్కాలర్స్ కొరకు నిర్వహిస్తున్నా మన్నారు. అలాగే తమ విద్యార్థుల తల్లిదండ్రులు అందరూ తప్పక విచ్చేసి ఈ వేడుకలు జయప్రదం చెయ్యాలని కోరారు. ఈ వేడుకలు ప్రారంభోత్సవ సందర్భంగా చిన్నారులు సిల్వర్ జూబ్లీ చిహ్నంగా వేసిన 25 అను మానవహారం చూపరులను విశేషంగా అలరించింది. ఈ కార్యక్రమంలో డైరెక్టర్ యెండ్లూరి శేషగిరిరావు, కారాస్పాండంట్ యెండ్లూరి లక్ష్మణ కిషోర్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

టీడీపీ బూత్ ఇన్‌ఛార్జ్‌ల సమావేశం

విశాలాంధ్ర-యడ్లపాడు: మండలంలోని సందెపూడి గ్రామంలో సర్పంచ్ మద్దినీడి శివరామ కృష్ణ ఆధ్వర్యంలో టిడిపి క్లస్టర్, యూనిట్, బూత్ ఇంచార్జిల సమావేశం గురువారం నిర్వహించారు. కార్యక్రమంలో పలు సమస్యల గురించి చర్చించి మండల నాయకుల దృష్టికి తీసుకెళ్ళగా ముఖ్య అతిథిగా పాల్గొన్న మండల పార్టీ అధ్యక్షులు కామినేని సాయిబాబు మాట్లాడుతూ సమస్యలను శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు దృష్టికి తీసుకుని వెళ్లి పరిష్కరించే విధంగా కృషి చేస్తానని హామీ ఇచ్చారు. సీనియర్ నాయకులు కుర్రా రత్తయ్య, పార్టీ జిల్లా కార్యదర్శి పోపూరి వెంకయ్య, తెలుగు రైతు జిల్లా అధ్యక్షులు మద్దూరి వీరారెడ్డి, మాజీ ఎంపీపీ కందిమళ్ల రఘు రామారావు, సొసైటీ ఛైర్మన్ సుబ్బారావు, జాలాది నీటి సంఘం అధ్యక్షులు పోపూరి రాఘవయ్య, క్లస్టర్, యూనిట్, బూత్ ఇంచార్జిలు పాల్గొన్నారు.

పెద్దారపు శ్రీనివాసరావును పరామర్శించిన బొడ్డుపల్లి

విశాలాంధ్ర-మాచర్ల : తీవ్ర అనారోగ్యంతో బాధపడుతున్న బీసీ నాయకులు పెద్దాపురం శ్రీనివాసరావును బిసి నవ చైతన్య వేదిక నియోజక వర్గ అధ్యక్షులు బొడ్డుపల్లి ఈశ్వరయ్య గురువారం పరామర్శించారు. కార్యక్రమంలో ఎస్విజెపిపిఎస్ అధ్యక్షులు గురజాల అప్పారావు, బత్తిన వెంకటేశ్వర్లు, తదితరులు పాల్గొన్నారు.

ఫోక్స్ చట్టంపై ప్రజలకు అవగాహన

విశాలాంధ్ర - బొల్లాపల్లి : వినుకొండ నియోజకవర్గం లోని వెల్లటూరు గ్రామంలో వినుకొండ రూరల్ సిఐ బ్రహ్మయ్య, బొల్లాపల్లి ఎస్సై సమీర్ భాష సమక్షంలో పబ్లిక్ తో అవేర్నెస్ ప్రోగ్రామ్ నిర్వహించారు. గ్రామాలలో ఫ్యాక్షన్ లేకుండా ఎటువంటి గొడవలకి వెళ్లకుండా జాగ్రత్తగా ఉండాలని సూచించారు. సైబర్ నేరాల గురించి కొత్త చట్టాల గురించి మైనర్ పిల్లలపై జరుగు నేరాల గురించి ఫోక్సు చట్టం గురించి అవగాహన కల్పించారు. రోడ్డు భద్రత లో భాగంగా ద్విచక్ర వాహనాలు నడుపు వారందరూ తప్పకుండా హెల్మెట్ ధరించాలని, మద్యం త్రాగి వాహనాలు నడపరాదని, డ్రైవింగ్ లైసెన్స్ తీసుకోవాలని, మైనర్ పిల్లలకు టూ వీలర్స్ ఇవ్వకూడదని హెచ్చరించారు. ప్రతి వాహనానికి ఇన్సూరెన్స్ తప్పనిసరి అని, గ్రామాలలో ఎక్కడన్నా గంజాయి సేవించడం గాని వాటిని దగ్గరలో ఉన్న అటవీ ప్రాంతంలో మొక్కలను పెంచడం గాని తెలియజేస్తే వారి యొక్క వివరాలను గోప్యంగా ఉంచుతామని ఈ సందర్భంగా ప్రజలకు వినుకొండ రూరల్ సిఐ బ్రహ్మయ్య, బొల్లాపల్లి ఎస్సై సమీర్ భాష తెలిపారు. సిఐ నెంబర్:9440796226, ఎస్ఐ నెంబర్ :9440796249లకు సమాచారం అందించాలన్నారు.

అమ్మవారి పూజా పుస్తకాల ఆవిష్కరణ

విశాలాంధ్ర-దాచేపల్లి : శ్రీలక్ష్మీ తిరుపతమ్మ అమ్మవారి పూజలకు సంబంధించిన పుస్తకాలను గురువారం ఆవిష్కరించారు. దాచేపల్లిలో ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. తాజాగా మండల దీక్ష మాల ధారణ చేపట్టారు. అదేవిధంగా వచ్చే నెల 5న అర్ధ మండల దీక్ష, 16న 11 రోజుల దీక్ష చేపట్టనున్నట్లు శ్రీతిరుపతమ్మ అమ్మవారి మాలధారణ ప్రచార సేవా సమితి జాతీయ అధ్యక్షుడు తోకా కృష్ణస్వామి, రాష్ట్ర అధ్యక్షుడు అన్నం సైదులు తెలిపారు. ఈ అవిష్కరణ కార్యక్రమంలో అర్చకులు మర్రెబోయిన సూరిబాబు, శ్రీనివాసరావు, ప్రసాద్, రెడ్డి శివ వెంకట అనిల్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్ర వీర శైవ లింగాయత్ కార్పొరేషన్ చైర్ పర్సన్‌కు ఘన సన్మానం

విశాలాంధ్ర-నాదెండ్ల: పట్టణంలోని వీరభద్ర సేవ దేవస్థానంలో గురువారం రాష్ట్ర వీరశైవ లింగాయత్ కార్పొరేషన్ చైర్ పర్సన్ తుల్జాపూర్ స్వప్నతో వీరశైవ లింగాయత్‌ల ఆత్మీయ సమ్మేళనం జరిగింది. ఈ కార్యక్ర మంలో వీరశైవ లింగాయత్ సభ్యులందరూ పాల్గొని రాష్ట్ర వీర శైవ లింగాయత్ కార్పొరేషన్ చైర్మన్‌ను ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో సంఘం సభ్యులు గంతా నాగలింగం, కోయిల గుంట చంద్రశేఖర్, శీలం విశ్వనాథ్, గంతా ఉమామహేశ్వర లింగం, సంగిశెట్టి బాల రాజేష్, సంఘం సభ్యులు మహిళలు పాల్గొన్నారు.

వాసవి క్లబ్ అధ్యక్షులుగా చుండూరు సత్యనారాయణ

విశాలాంధ్ర-మాచర్ల : వాసవి క్లబ్ మాచర్ల చెన్నకేశవ అధ్యక్షులుగా చుండూరు సత్యనారాయణను గురువారం సభ్యులు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. స్థానిక వాసవి క్లబ్ కార్యాలయంలో నూతన కమిటీ ఎన్నిక జరిగింది. అధ్యక్షులుగా చుండూరు సత్యనారాయణ ప్రధాన కార్యదర్శిగా బొచ్చు రాజకుమార్ కోశాధికారిగా, బత్తుల వీరబ్రహ్మం ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. నూతనంగా ఎన్నికైన సభ్యులకు వాసవి క్లబ్ ఇంటర్నేషనల్ డిస్ట్రిక్ 204ఏ గవర్నర్ సూరే వెంకట కోటిలింగం నియామక పత్రం అందజేశారు. ఈ సందర్భంగా కమిటీ సభ్యులు మాట్లాడుతూ వాసవి క్లబ్ సేవా కార్యక్రమాలను విస్తృత పరుస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో వాసవి క్లబ్ రీజనల్ చైర్మన్ ఓరుగంటి చెన్నకేశవరావు జోన్ చైర్మన్ భవనారి సత్యనారాయణ ముప్పవరపు చిన్న ఆదినారాయణ రిటైర్డ్ ఎల్ఐసి డిఓ బిక్షాల నాయక్ తదితరులు పాల్గొన్నారు.

ప్రజా సమస్యల పరిష్కార వేదిక

విశాలాంధ్ర- సత్తెనపల్లి: సత్తెనపల్లి కార్యాలయం లో ప్రజా సమస్యల పరిష్కార వేదిక(ప్రజా దర్బార్) కార్యక్రమంలో సత్తెనపల్లి నియోజకవర్గ శాసన సభ్యులు కన్నా లక్ష్మి నారాయణ పాల్గొన్నారు.ప్రజలు తాము ఎదుర్కొంటున్న సమస్యలపై వినతి పత్రాలు అందించారు. ప్రజల నుండి నేరుగా ఫిర్యాదులను శాసనసభ్యులు కన్నా స్వీకరించారు.ప్రతి ఒక్కరి విజ్ఞప్తిని పరిశీలించి సత్వర పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. గత ప్రభుత్వం మాదిరిగా కాకుండా ప్రజలకు అందుబాటులో ఉండి సమస్యలు పరిష్కరిస్తామని భరోసా ఇచ్చారు. ప్రజలు నా దృష్టికి కొన్ని సమస్యలు, గృహ,పెన్షన్, వైద్యం,పలు సమస్యలు తీసుకొచ్చారు. సమస్యల తక్షణ పరిష్కారానికి అధికారులకు ఆదేశాలు జారీ చేశారు.

విద్యతో పాటు క్రీడల్లో రాణించాలి

విశాలాంధ్ర-రాజుపాలెం: విద్యార్థులు విద్యతోపాటు క్రీడలలో కూడా రాణించాలని హెచ్ఎం పి.శైలజ అన్నారు. ఈనెల 16,17,న విజ్ఞాన్ బాల మహోత్సవ్ జిల్లా పరిషత్ హై స్కూల్ సుగాలి సత్తెనపల్లిలో అండర్-16,అండర్17, బాలురు, బాలికల ఆటల పోటీలు జరిగాయని, ఈ పోటీలలో మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ హై స్కూల్ కు చెందిన విద్యార్థులు అండర్14 వాలీబాల్ బాలుర విభాగంలో ద్వితీయ స్థానంలో నిలిచారని వెల్లడించారు. 800,మీటర్ల పరుగు పందెంలో బాలికల విభాగంలో వి.సుజాత గోల్డ్ మెడల్ తో పాటు నగదు అందుకుందని, అండర్ 14లో 800, పరుగు పందెంలో ఓ. నాగచరణ్ సిల్వర్ మెడల్ మెరిట్ సర్టిఫికెట్,ట్రోఫీని సాధించడం చాలా సంతోషకరంగా ఉందన్నారు.

జర్నలిస్టు రాంబాబుకు సన్మానం

విశాలాంధ్ర-మాచర్ల : మాచర్లకు చెందిన సీనియర్ జర్నలిస్ట్ మాగులూరి రాంబాబు నేషనల్ కౌన్సిల్ సభ్యులుగా ఎన్నికయ్యారు. ఈ మేరకు ఏపీయూడబ్ల్యూజే రాష్ట్ర కార్యదర్శి విద్యాధరణి మురళి ఆధ్వర్యంలో మన సన్మానం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా రాంబాబును పలువురు సీనియర్ జర్నలిస్టులు, యూనియన్ నాయకులు పూలమాలలు, శాలువలతో ఘనంగా సత్కరించారు. మాగులూరి రాంబాబు మాట్లాడుతూ తనకు ఐజేయులో నేషనల్ కౌన్సిల్ సభ్యునిగా చోటు దాకటం సంతోషకరమన్నారు. తన నామినేషన్ను ఆమోదించిన ఐజయు జాతీయ అధ్యక్షులు శ్రీనివాసరెడ్డికి, ఏపీయూడబ్ల్యూజే రాష్ట్ర అధ్యక్షులు ఐ.వి సుబ్బారావు, రాష్ట్ర కార్యదర్శి విద్యాదానిని మురళి, పల్నాడు జిల్లా అధ్యక్షులు దాసరి భువన్, గౌరవ అధ్యక్షులు నంద్యాల జగన్మోహన్ రెడ్డి, కార్యదర్శి పి నాగరాజు, జిల్లా కార్యవర్గ సభ్యులు పఠాన్ జాన్ ఖాన్, పులుసు శ్రీనివాసరెడ్డి, నియోజకవర్గ అధ్యక్షులు కొత్తమాసు శ్రీరామమూర్తి తోపాటు బలపరిచిన పలువురు జర్నలిస్టు మిత్రులకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో సీనియర్ నాయకులు ఎంఎస్ నాగేశ్వరరావు, బాలబోయిన పాపారావు, ఉప్పుతోళ్ల రమేష్, టీవీ9 ఖాసీం, దాసరి రాధాకృష్ణమూర్తి, మొక్కంటి, చంద్రారెడ్డి, బాహోటం శేషు మాణిక్యం, ఖమ్మం పాటి మోహన్రావు, బొట్ల శ్రీనివాసరావు, చెన్నారెడ్డి, షేక్ బాషా, పుణ్యమూర్తి వెంకటేశ్వర్లు, సత్యనారాయణ, తదితరులు పాల్గొన్నారు.

లక్ష్య సాధన దిశగా పసుమర్రు విద్యార్థుల అడుగు!

విశాలాంధ్ర-చిలకలూరిపేట: పసుమర్రు శ్రీ మద్ది కామయ్య జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పదో తరగతి విద్యార్థులను ప్రోత్సహించేందుకు ఆంగ్ల ఉపాధ్యాయులు షేక్ మొహమ్మద్ యాసీన్ ఒక వినూత్న కార్యక్రమం చేపట్టారు. గత రికార్డుల కంటే మెరుగైన మార్కులు సాధిస్తామని మాట ఇచ్చిన 11 మంది విద్యార్థుల ఫోటోలతో ప్రత్యేక పోస్టర్లను ముద్రించి ఇచ్చారు. విద్యార్థులు తమ లక్ష్యాన్ని నిరంతరం గుర్తుంచుకోవడానికి ఈ పోస్టర్లను తరగతి గదిలో, వారి ఇళ్లలో అంటించుకోవాలని సూచించారు. ఈ పోస్టర్ల రూపకల్పనలో సహకరించిన వ్యాయామ ఉపాధ్యాయులు కే. నాగరాజును వారు ప్రత్యేకంగా అభినందించారు.

విద్యార్థులు నైతిక విలువలతో నడవాలి

విశాలాంధ్ర-వినుకొండ : ప్రతి విద్యార్థి నైతిక విలువలు అలవర్చుకొని దేశభక్తితో ముందుకు నడవాలని ప్రభుత్వ చీఫ్ విప్ సీనియర్ శాసనసభ్యులు జీవి ఆంజనేయులు కోరారు. శివశక్తి లీలా అండ్ అంజన్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో స్థానిక లయోలా స్కూల్ ఆవరణలో జరిగిన రైజ్ ఇండియా విజన్ 2047 కార్యక్రమానికి చీఫ్ విప్ జీవి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా విద్యార్థులను ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ దేశం కోసం పోరాడిన అల్లూరి సీతారామరాజు, ప్రకాశం పంతులు లాంటి మహనీయులను ఆదర్శంగా తీసుకొని విద్యార్థులు దేశభక్తితో విద్యలో రాణిస్తూ ఉన్నత శిఖరాలను అధిరోహించి వికసిక్ భారత్, స్వర్ణాంధ్ర విజన్ 2047 దేశాభివృద్ధిలో భాగస్వామ్యం కావాలని సూచించారు. పాఠశాల స్థాయి నుంచే విద్యార్థులు నీతి, నిజాయితీ, దయ, ధర్మం, బాధ్యత, గౌరవం వంటి విలువలను అలవర్చుకొని ముందుకు సాగే వారే జీవితంలో రియల్ హీరోలని వివరించారు. వికసిత్ భారత్, స్వర్ణాంధ్ర విజన్ 2047 ప్రతి విద్యార్థి అర్థం చేసుకొని దేశాభివృద్ధిలో చురుకైన పాత్ర పోషించాలని సూచించారు. నైతిక విలువలతో విద్యలో ఉన్నత శిఖరాలు అధిరోహించి ప్రతి ఒక్కరూ భావి భారత పౌరులుగా ఎదగాలని ఆయన ప్రభుత్వ చీఫ్ విప్ జీవి ఆకాంక్షించారు. అధికారులు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

వేలం ప్రకటన

మహారాజశ్రీ నరసరావుపేట ఇవ అదనపు సివిల్ జడ్జి (జూనియర్ డివిజన్) కోర్టు వందు

E.P. No. 76 / 2023 in O.S. No. 243/2020

బిట్వీన్,

గుర్రం శివ ...డి. హెచ్. ఆర్.

మరియు

అరిటాకుల అచ్యుత రామయ్య ...జె.డి.ఆర్.

ఈ దిగువ ఉదహరించిన జె.డి.ఆర్. తాలూక అనగా అరిటాకుల అచ్యుత రామయ్య తాలూక షెడ్యూలు దాఖలా ఆస్తిని శ్రీ కోర్టువారు ఉత్తర్వుల ప్రకారం పై కోర్టువారి ఎదుట ది.09-01-2026వ తేదిన ఉ॥గం॥ 10-30ని॥ల నుండి శ్రీ కోర్టువారు వేలం నిర్వహించబడును. గాన వేలం పాట పాడుకొన దలచిన వారు హాజరు కావలసిందిగా కోరడమైనది. వేలం కావాల్సిన షెడ్యూలు ఆస్తి వివరము.

షెడ్యూలు : పల్నాడు జిల్లా, నరసరావుపేట రి.డి., వినుకొండ స.డి॥, ఈపూరు(మం), ఊడిజర్ల గ్రామ రెవిన్యూ, అగ్నిగుండాల గ్రామ సర్వే నెం.450/3లోని మొత్తం విస్తీర్ణం 19-10లో య.2-19సెంట్ల మెట్టభూమికి హద్దులు. తూర్పు: యన్.యస్.పి.కాలువ, దక్షిణం:బిట్టారి భాస్కరమ్మ భూమి, పడమర: బిట్టారి భాస్కరమ్మ భూమి, ఉత్తరం: కొమ్మినేని ప్రసాదరావు భూమి. పై హద్దుల మధ్య 2 ఎకరాల 19 సెంట్ల మెట్టభూమి.

డి. హెచ్. ఆర్. విలువ : 10,95,000/-

అమీనా విలువ : 10,00,000/-

మార్కెట్ విలువ: 13, 14,000/-

శ్రీ కోర్టువారి ఉత్తర్వుల ప్రకారం

వేలం వాయిదా తేది : 09-01-2026

కె. బిచ్చి దంతాచారి, డి.హెచ్.ఆర్.తరపు న్యాయవాది

నరసరావుపేట, సెల్ నెం : 9441655377

మెడికల్ క్యాంపు

విశాలాంధ్ర-గుడివాడ : నాట్స్ సంఘం ద్వార ఇప్పటికే అనేక సేవ కార్యక్రమలు నిర్వహించారని, పుట్టిన ఊరు గుడివాడకు మంచి చేయాలనే ఉద్దేశంతో పేదప్రజలకు ఉచితంగా మెడికల్ క్యాంపుల ద్వారా ఉచితంగా మందులు కుడా అందజేస్తున్నట్లు ఉత్తర అమెరిక తెలుగు సంఘం చైర్మన్ పిన్నమనేని ప్రశాంత్, అధ్యక్షుడు మందాడి శ్రీహరి, గుడివాడ ఐఎంఏ అధ్యక్షుడు డాక్టర్ మాగంటి శ్రీనివాస్, యడ్లపల్లి శ్రీహర్ష, అడుసుమిల్లి రమేష్‌లు తెలిపారు. గురువారం స్థానిక ఐఎంఏ హాల్‌లో ఏర్పాటు చేసిన విలేకర్లు సమావేశంలో వారు మాట్లాడుతూ గుడివాడను వదలి 25 సం॥లు అయిందన్నారు. పట్టిన ఊరుకు ఏదైన సేవాను చేయలనే ఉద్దేశంతో 33 మల్టీస్పేషాలిటి అసుప్రతుల వైద్యులచే ప్రతేకంగా వైద్య టేస్టులు చేయడం జరిగిందన్నారు. టెస్టులను ప్రజల ఫోనులకు రిపోర్టులను పంపించడం జరుగుందన్నారు. ఇప్పటి వరకు సుమారు 100 మన దేశంలోనే కాకుండ ఇతర ప్రాంతాలలో మెడికల్ క్యాంపులు నిర్వహించడం జరిగిందన్నారు. తమకు సహయ సహకారలను అందించిన ఐఎంఏకు ప్రతేక ధన్యావాదలు తెలిపారు. ఈ సమావేశంలో మందాడి కిరణ్, సజ్జా సునీల్, నిమ్మగడ్డ సత్యసాయి, తదితరులు పాల్గొన్నారు.

మెడ్‌టెక్‌లో ఎస్ఎస్ ఇన్నోవేషన్స్ భారీ ముందడుగు

విశాలాంధ్ర-విజయవాడ: ఎస్ఎస్ ఇన్నోవేషన్స్ ఇంటర్నేషనల్.ఇంక్ అనేది భారతదేశానికి చెందిన స్వదేశీ సర్జికల్ రోబోటిక్ రంగంలో అగ్రగామి సంస్థ, నేడు ఒక చారిత్రక మైలురాయిని ప్రకటించింది. సంస్థ తన నెక్స్ట్-జెనరేషన్ ఎస్ఎస్ఐ మంత్ర సర్జికల్ రోబోటిక్ సిస్టమ్ కోసం అమెరికా ఫుడ్ అండ్ డ్రగ్ అడ్మినిస్ట్రేషన్ (ఎఫ్‌డీఏ)లో 510(కే) ప్రీ-మార్కెట్ నోటిఫికేషన్ దాఖలు చేసింది. ఈ దరఖాస్తు 5 డిసెంబర్ 2025న పూర్తయింది. ఇందులో జనరల్ సర్జరీ, యూరాలజీ, కొలోరెక్టల్, గైనకాలజీ, కార్డియాక్ వంటి అధిక డిమాండ్ ఉన్నసర్జికల్ స్పెషాలిటీలు ఉన్నాయి. ఇది భారతదేశంలో అభివృద్ధి చేసిన సర్జికల్ రోబోటిక్ ప్లాట్‌ఫామ్ ఒకటి ఇప్పటివరకు చేపట్టిన అత్యంత ముఖ్యమైన అంతర్జాతీయ నియంత్రణ చర్యలలో ఒకటిగా నిలుస్తోంది. దీని ద్వారా ఇప్పటివరకు అంతర్జాతీయ సంస్థల ఆధిపత్యంలో ఉన్నఈ రంగంలో భారత్‌కు ప్రముఖ స్థానం లభిస్తోంది. ఎస్ఎస్ ఇన్నోవేషన్స్ వ్యవస్థాపకుడు, చైర్మన్, సీఈఓ డాక్టర్ సుధీర్ శ్రీవాస్తవ మాట్లాడుతూ, "ఎఫ్‌డీఏకి 510(కే) నోటిఫికేషన్ సమర్పించడం ఎస్ఎస్ ఇన్నోవేషన్స్‌కే కాదు, అధునాతన వైద్య సాంకేతికతల రంగంలో భారత్ గ్లోబల్ నాయకత్వంగా ఎదుగుతున్న దిశలో కూడా ఒక నిర్ణాయక ఘట్టం. ఎస్ఎస్ఐ మంత్రను చవకగా, అందుబాటులో ఉండేలా, సాంకేతికంగా ప్రత్యేకతతో రూపకల్పన చేశామని అన్నారు.

సిమెంట్ తయారీదారుల సంఘం (సీఎమ్ఏ) నూతన అధ్యక్షునిగా పార్థ్ జిందాల్

విశాలాంధ్ర-విజయవాడ: సిమెంట్ తయారీదారుల సంఘం (సిమెంట్ మాన్యుఫ్యాక్చరర్ అసోసియేషన్ సీఎంఏ) నూతన అధ్యక్షునిగా భారతదేశంలోని ప్రముఖ సిమెంట్ తయారీ సంస్థ జేఎస్ డబ్ల్యూ సిమెంట్ లిమిటెడ్ మేనేజింగ్ డైరెక్టర్ పార్థ్ జిందాల్‌ను ఎన్నుకున్నట్టు ఆ అసోసియేషన్ ప్రతినిధులు వెల్లడించారు. అదే విధంగా సీఎంఏ ఉపాధ్యక్షుడిగా జెకె సిమెంట్ లిమిటెడ్ మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ రాఘవపత్ సింఘానియా ను ఎన్నుకున్నట్టు చెప్పారు. ఈ మేరకు గురువారం జరిగిన సీఎంఏ వార్షిక జనరల్ బాడీ సమావేశంలో వీరిద్దరిని ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్టు తెలిపారు. సీఎంఏ చరిత్రలో తొలిసారిగా, అసోసియేషన్ యువ తరానికి చెందిన ప్రెసిడెంట్ మరియు వైస్ ప్రెసిడెంట్ నేతృత్వంలో నడుస్తుందని, దీని డైనమిక్ ఔట్‌లుక్ మరియు ఫార్వర్డ్ లుకింగ్ ఆలోచనలు సీఎంఏ మరియు దాని సుస్థిరత ఎజెండాను మరింత బలోపేతం చేస్తాయని తెలిపారు. నూతన అధ్యక్షునిగా ఎన్నికైన భారతీయ సిమెంట్ పరిశ్రమ ఎదుర్కొంటున్న కీలక సవాళ్లను పరిష్కరించడానికి కొత్త శక్తిని మరియు దృక్పథాన్ని తీసుకురావడానికి నూతన కార్యవర్గం నాయకత్వంలో తామంతా పనిచేస్తామని వెల్లడించారు. అధ్యక్షుడిగా తన పాత్రలో జిందాల్ సీఎంఏ యొక్క పాలసీ ఎజెండాను పాలసీ రూపకర్తలు, రెగ్యులేటర్లు మరియు ఇతర వాటాదారులతో నడిపించడానికి బాధ్యత వహిస్తారు, స్థిరమైన ఉత్పాదక పద్ధతులు, శక్తి పరివర్తన (డీకార్బనైజేషన్) మరియు లాజిస్టిక్స్ ఆప్టిమైజేషన్, సీఎంఏ ఇండస్ట్రీలో సామూహిక స్వరం మరియు ప్రాధాన్యతలను ప్రదర్శించడం. మెంబర్‌షిప్ బేస్‌ను విస్తరించడం కూడా కీలకమైన ప్రాధాన్యతగా ఉంటుంది. తన ఎన్నికపై, సిమెంట్ తయారీదారుల సంఘం (సీ ఎం ఏ) అధ్యక్షుడు పార్థ్ జిందాల్ మాట్లాడుతూ, అధ్యక్షుడిగా బాధ్యతలు స్వీకరించడం నాకు సంతోషంగా ఉంది.సిమెంట్ పరిశ్రమ ప్రస్తుతం సుస్థిరత ఆవశ్యకాలతో వేగవంతమైన మౌలిక సదుపాయాల వృద్ధిని సాగిస్తోంది. నా దృష్టి కేంద్ర మరియు రాష్ట్ర స్థాయిలో విధాన నిర్ణేతలతో లోతైన సహకారాన్ని పెంపొందించుకోవడం, భారతదేశ దీర్ఘకాలిక అభివృద్ధి లక్ష్యాలకు దాని సహకారంలో స్థిరంగా ఉంటూనే భారతీయ సిమెంట్ పరిశ్రమ ప్రపంచవ్యాప్తంగా పోటీతత్వాన్ని కలిగి ఉండేలా చూసుకోవడంపైనే ఉంటుంది అని చెప్పారు.సిమెంట్ తయారీదారుల సంఘం (సీ ఎం ఏ) వైస్ ప్రెసిడెంట్ డాక్టర్ రాఘవపత్ సింఘానియా మాట్లాడుతూ, "సిమెంట్ తయారీదారుల సంఘం వైస్ ప్రెసిడెంట్ బాధ్యతలను స్వీకరించడం నాకు గౌరవంగా ఉంది. సుస్థిరత, ఆవిష్కరణ మరియు పోటీతత్వం సమష్టిగా పురోగమించాల్సిన కీలకమైన దశలో భారత సిమెంట్ పరిశ్రమ నిలుస్తోంది. సీ ఎం ఎ 2070 నాటికి నికర జీరోగా ఉండాలనే భారత ప్రభుత్వ దార్శనికతకు అనుగుణంగా ఉందన్నారు. చర్య కోసం మా పాలసీ ఎజెండాను ముందుకు తీసుకెళ్లడానికి మరియు భారతదేశ వృద్ధి మరియు దేశ నిర్మాణానికి మా నిరంతర భాగస్వామ్యాన్ని కొనసాగించడానికి సీ ఎం ఎ సభ్య సంస్థలతో కలిసి పనిచేయడానికి నేను ఎదురుచూస్తున్నాను అని అన్నారు.

పండుగ సీజన్‌లో ఫ్లిప్‌కార్ట్ ఇయర్ ఆన్ ఇయర్ 24 శాతం వృద్ధి

విశాలాంధ్ర-విజయవాడ (వన్‌టౌన్): భారతదేశపు స్వదేశీ ఇ-కామర్స్ మార్కెట్ ప్లేస్ ఫ్లిప్‌కార్ట్, తమ 2025 పండుగ సీజన్ కు సంబంధించి కీలక మైలురాళ్లను ప్రకటించింది. వ్యాప్తి, వేగం, సామాజిక ప్రభావాన్ని ఇది వెల్లడి చేసింది. దాని బలమైన లాజిస్టిక్స్ నెట్‌వర్క్ ద్వారా శక్తిని పొందిన బిగ్ బిలియన్ డేస్ రికార్డు వాల్యూమ్‌లను ఫుల్ ఫిల్ చేసింది. దాదాపు తక్షణ డెలివరీలను సాధ్యం చేసింది. దాని ప్రాంతీయ కార్యకలాపాలను గణనీయంగా విస్తరించింది. దాదాపు 4 లక్షలకు పైగా సీజనల్ ఉద్యోగ అవకాశాలు సృష్టించబడ్డాయి. ఒకే రోజు, మరుసటి రోజు డెలివరీలలో 44 శాతం వృద్ధి, టైర్ 2-3 నగరాల నుండి పెరిగిన డిమాండ్‌తో, ఫ్లిప్‌కార్ట్ సరఫరా చైన్ భారతదేశ పండుగ మూమెంటంలో సాంకేతికత, ప్రజలను కేంద్రంగా ఉంచింది.

బాడ్మింటన్ విజేతకు ఎమ్మెల్యే అభినందనలు

విశాలాంధ్ర-పెనమలూరు జాతీయ స్థాయి బాడ్మింటన్ క్రీడలో కాంస్య పతకాన్ని సాధించిన కానూరు చిన్నారి సుహాస్‌ను ఎంఎల్యే బోడే ప్రసాద్ అభినందించారు. 13 యేళ్ళ కందేపి సుహాస్ ఢిల్లీ పబ్లిక్ స్కూల్లో చదువుకుంటూ జేబీఎస్ బాడ్మింటన్ అకాడమీలో శిక్షణ పొంది అండర్ 13 విభాగంలో యునక్స్ సన్‌రైస్ 37వ సబ్ జూనియర్ బాడ్మింటన్ ఛాంపియన్షిప్ 2025 నందు పాల్గొని కాంస్య పతకాన్ని గెలుపొందడం పై ఎంఎల్యే బోడే అభినందించారు. సుహాస్ ఆశక్తిని గుర్తించి ప్రోత్సహించిన తల్లితండ్రులను అభినందించిన ఎంఎల్యే అద్భుతమైన క్రీడా ప్రదర్శనతో జాతీయ స్థాయిలో పెనమలూరు నియోజకవర్గానికి గుర్తింపు తీసుకువచ్చారని కొనియాడారు.

మున్సిపాలిటీ అభివృద్ధి ప్రణాళికపై సమీక్ష

విశాలాంధ్ర-పెనమలూరు : తాడిగడప మున్సిపాలిటీ అభివృద్ధి ప్రణాళిక పై సమీక్ష అవసరమని ఎంఎల్యే బోడే ప్రసాద్ అన్నారు. గురువారం పోరంకి బోడే ప్రసాద్ కార్యాలయంలో మున్సిపాలిటీ అధికారులతో సమీక్షా కార్యక్రమంను ఎంఎల్యే నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంఎల్యే రోడ్ల నిర్మాణం, డ్రైనేజీల ఏర్పాటు, సమయానికి శానిటేషన్ నిర్వాహణ పై అధికారులతో చర్చించారు. సమీక్ష అనంతరం ఎంఎల్యే మాట్లాడుతూ నూతనంగా నిర్మించిన 1500 గృహాల పై రూ రెండు కోట్ల నిధులు సమకూరుతాయని, వీటితో అభివృద్ధి పనులు చేయవచ్చని తెలిపారు. 2024 మరియు 2025 ఇప్పటి వరకు సాధారణ నిధుల నుండి రూ 58 కోట్లతో 53 పనులను చేపట్టినట్లు తెలిపారు. ఎస్‌డిఆర్‌ఎఫ్ నుండి రూ కోటి 52 లక్షల నిధులతో 7 పనులను చేపట్టామని, డిఎంఎఫ్ నిధులు రూ 9 కోట్లతో 29 పనులను, 15 వ ఆర్థిక సంఘం నిధులు 11 కోట్లతో అభివృద్ధి కార్యక్రమాలు చేయించడం జరిగిందని తెలిపారు. సుమారు రూ 4 కోట్ల నీటి కుళాయిల బకాయిలు, సుమారు రూ 12 కోట్ల 28 లక్షల ఇంటి పన్ను బకాయిలు ఉన్నాయని వాటిని వెంటనే వసూలు చేసేందుకు అధికారులకు ఆదేశాలు జారీ చేయడం జరిగిందని తెలిపారు. నిధుల సక్రమ వినియోగంతో పాటు కూటమి ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ఆధ్వర్యంలో పలు సంక్షేమ పథకాలతో అభివృద్ధిని ప్రజలకు అందించేందుకు అన్ని విధాల కృషి చేస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో కమీషనర్ నజీర్, అసిస్టెంట్ కమీషనర్ కిరణ్ వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

గుడ్లవల్లేరు ఇంజినీరింగ్ కాలేజీలో ఇన్నోట్రైబ్

విశాలాంధ్ర-గుడ్లవల్లేరు: స్థానిక శేషాద్రి రావు గుడ్లవల్లేరు ఇంజనీరింగ్ కాలేజీలో రతన్ టాటా ఇన్నోవేషన్ హబ్ (ఆర్.టి.ఐ.హెచ్.), విజయవాడ ఇన్నో ట్రైబ్ కార్యక్రమ ప్రారంభానికి శ్రీకారం చుట్టారు. ఈ కార్యక్రమానికి కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ బుర్రా కరుణ కుమార్ అధ్యక్షత వహించారు. ముఖ్య అతిథిగా ఆర్.టి.ఐ.హెచ్., విజయవాడ ఛీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ జి. కృష్ణ మరియు విశిష్ట అతిథులుగా విజయవాడ నుండి ఆ సంస్థ ఇన్నోవేషన్ హబ్ హెడ్ దోనేపూడి రవితేజ, పార్ట్నర్షిప్ హెడ్ టి.నందన్ లు విచ్చేశారు. ఎస్.ఆర్.జి. ఈ.సి. రతన్ టాటా ఇన్నోవేషన్ హబ్ తో ఇప్పటికే ఎం.వో.యు. కుదుర్చుకున్న విషయాన్ని ప్రిన్సిపాల్ డాక్టర్ బుర్రా కరుణ కుమార్ గుర్తుచేశారు. ఈ కార్యక్రమాన్ని కళాశాల ఆర్ అండ్ డి విభాగము, ఇన్నోవేషన్ అండ్ ఇంక్యుబేషన్ సెల్ మరియు ఆర్.టి.ఐ.హెచ్. విజయవాడ, ఆంధ్ర ప్రదేశ్ సంయుక్తంగా నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. " స్పార్క్ : టర్నింగ్ ఐడియాస్ ఇన్ టూ వైయబుల్ వెంచర్స్" పేరిట స్వయం ప్రతిపత్తి కలిగిన ప్రముఖ కళాశాలలతో ఆర్టిఐ హెచ్ విజయవాడ కలిసి పని చేస్తూ ఆవిష్కరణ ఆధారిత ఆంధ్రప్రదేశ్ అనే భావనను కలుగజేస్తుందని ముఖ్యఅతిథి ఆర్.టి.ఐ. హెచ్. ఛీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ జి.కృష్ణ అన్నారు. ఈ భాగస్వామ్యాల ద్వారా విద్యా సంబంధిత వ్యవస్థలో ఆవిష్కరణ మరియు వ్యాపారాత్మకతను పెంపొందించడం సాధ్యపడుతుందనీ, విద్యార్థులలో దాగివున్న ఆవిష్కరణ మరియు సాంకేతిక ఉద్యమకర్తలను ప్రోత్సహించడం, వారికి అవసరమైన నిధుల సహాయాన్ని కల్పించడం, హ్యాకథాన్లు, స్టార్టప్ బూట్ క్యాంపులు నిర్వహించడం మరియు ఇన్నోవేషన్ సవాళ్లను ఎదుర్కొనే నైపుణ్యం పై అవగాహన మరియు తర్ఫీదు ఇచ్చే కార్యక్రమాలను నిర్వహించడం ఐ.ఆర్.టి. హెచ్. లక్ష్యాలని పేర్కొన్నారు. రాష్ట్ర స్థాయి విద్యార్థి ఆవిష్కరణల ఉద్యమాన్ని రతన్ టాటా ఇన్నోవేషన్ హబ్ విజయవాడ రాష్ట్ర ప్రభుత్వం చే విస్తృతంగా చేపట్టే ఏర్పాటు జరిగిందని అందుకొరకు ఆసక్తి కలిగిన ఉత్సాహవంతలైన విద్యార్థులు తమ పేర్లను ntrrtih@gmail.com నందు నమోదు చేసుకోవాలన్నారు.

ముగిసిన ఏఎన్ఆర్‌సి వజ్రోత్సవాలు: కొల్లి

విశాలాంధ్ర-పెదపారుపూడి : అక్కినేని నాగేశ్వరరావు కాలేజీ ని నిర్మించి 75 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా ఆ కాలేజీ అభివృద్ధి కమిటీ ఆధ్వర్యంలో గత మూడు రోజులుగా వజ్రోత్సవాలు నిర్వహించారని భూషణగుళ్ల గ్రామానికి చెందిన టిడిపి సీనియర్ నేత, ఆ కాలేజీ అభివృద్ధి కమిటీ బాధ్యుడు కొల్లి రమణకుమార్ గురువారం పేర్కొన్నారు. ఈ సందర్భంగా రమణబాబు మాట్లాడుతూ కాలేజీ అభివృద్ధి కోసం అక్కినేని నాగార్జున రూ.2 కోట్లు, మాజీ ఎంపీ కావూరి సాంబశివరావు రూ.1 కోటి, చెరుకూరి కిరణ్ రూ.50 లక్షల విరాళంగా ప్రకటించారని కొల్లి అన్నారు. ఏఎన్ఆర్‌సి వజ్రోత్సవాలు ముగింపు కార్యక్రమానికి భారత దేశ మాజీ ఉపరాష్ట్రపతి ముప్పవరపు వెంకయ్యనాయుడు, ఎమ్మెల్యే వర్ల కుమార్ రాజా, ఎమ్మెల్యే వెనిగండ్ల రాము, మాజీ మంత్రులు పిన్నమనేని వెంకటేశ్వరరావు, కామినేని శ్రీనివాస్, గిడ్డంగుల రాష్ట్ర చైర్మన్ రావి వెంకటేశ్వరరావు, టిడిపి మండల మాజీ అధ్యక్షుడు సూరపనేని వెంకట రమణబాబు, మాజీ ఎంపీపీ పునుకొళ్ళు వెంకట రత్న ప్రసాద్, వెంట్రప్రగడ పిఎసిఎస్ సొసైటీ అధ్యక్షుడు కూచిపూడి సుబ్బయ్య చౌదరి, నాయకులు సంపంగి శ్రీకాంత్, గోగం రామారావు, కాలేజీ అభివృద్ధి కమిటీ, పూర్వ విద్యార్థులు, ప్రస్తుత విద్యార్థులు పాల్గొన్నారు.

ధర్మకర్తల మండలి సమావేశం

విశాలాంధ్ర-పెడన: ఈ నెల 4 వ తేదీన ప్రారంభమై 14వ తేదీ వరకు జరిగిన గ్రామ దేవత పైడమ్మ జాతర ముగింపును పురస్కరించుకుని ఈనెల 21వ తేదీ ఆదివారం ఆలయ ప్రాంగణంలో జరగాల్సిన భారీ అన్న సమారాధన కార్యక్రమం వాయిదా పడిందని ఆలయ ఈవో గోవాడ వెంకట కృష్ణారావు తెలిపారు. ఈ మేరకు గురువారం ఆలయ ప్రాంగణంలో ఆలయ ధర్మకర్తల మండలి సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ఇకనుంచి అమ్మవారి జాతర మహోత్సవం అయిపోయిన తర్వాత ప్రతి సంవత్సరం నెల సంబరం నాడు అన్న సమారాధన ఏర్పాటు చేద్దామని తీర్మానం చేయటం వలన అన్న సమారాధన కార్యక్రమం 03/01/2026 తేదీ శనివారం పౌర్ణమి నాటికి వాయిదా పడిందని కావున భక్తులందరూ ఈ విషయాన్ని గమనించి 3 వ తేదీ నెల సంబరం రోజు జరిగే అన్న సమారాధన కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని ఆలయ ఈవో గోవాడ వెంకటకృష్ణారావు, వంశపారంపర్య ధర్మకర్త దాసు వాయునందరావు దాసు.శ్యామ్(ఆసాది) ధర్మకర్తల మండలి సభ్యులు విజ్ఞప్తి చేశారు.

ఆధునిక పరిజ్ఞానంతో

డొంకరోడ్డు నిర్మాణ పనులు

విశాలాంధ్ర,ఉయ్యూరు : ఉయ్యూరు మండలం చినఓగిరాల పరిధిలో ఆధునిక పరిజ్ఞానంతో నిర్మించనున్న డొంకరోడ్డు పనుల పరిశీలనకు ఉప ముఖ్య మంత్రి, పంచాయతీరాజ్ శాఖ మంత్రి పవన్‌కళ్యాణ్ శుక్రవారం విచ్చేయనున్నట్టు సమాచారం. చినఓగిరాల నుండి పెదఓగిరాల వెళ్లే ఫ్యాక్టరీ డొంకరోడ్డు వంద మీటర్ల మేర ఆధునిక పరిజ్ఞానంతో అభివృద్ధి పరచేందుకు అధికారులు పనులు చకాచకా కొనసాగిస్తున్నారు. సున్నము, సిమెంట్, మట్టి కలిపి సాయిల్ స్టెబి లైజేషన్ సిస్టం (నేల స్వాభవం మార్చిబలవంతం చేసే ప్రక్రియతో పరిశోధాత్మకంగా చేపట్టనున్న రోడ్డు నిర్మాణ పనులు పరిశీలించేందుకు మంత్రి విచ్చేయనున్నట్టు సమచారం. డొంక రోడ్డులో పనులను పంచాయతీరాజ్ డీఈ శ్రీనివాస్ ఇతర అధికారులు దగ్గరుండి పర్యవేక్షించారు. డీపీఓ అరుణ ఇతర అధికారులు గ్రామానికి విచ్చేసి మంత్రి పర్యటనకు సంబంధించి ఉద్యోగులకు పలు సూచనలు చేశారు.

విద్యావృద్ధితో మెరుగైన సమాజం

పిఎంఎస్ఆర్ఐ రూ 41 లక్షల నిధులతో అదనపు తరగతి గదులకు శంకుస్థాపన

విశాలాంధ్ర-పెనమలూరు : విద్యా వృద్ధితో మెరుగైన సమాజాన్ని మనం నిర్మిద్దామని ఎంఎల్యే బోడే ప్రసాద్ తెలిపారు. గురువారం పోరంకి జెడ్‌పిహై స్కూల్ నందు పిఎంఎస్ఆర్ఐ రూ 41 లక్షల నిధులతో అదనపు తరగతి గదుల నిర్మాణానికి శంఖుస్థాపనను చేపట్టారు. ఈ సందర్భంగా ఎంఎల్యే బోడే మాట్లాడుతూ విద్యాశాఖా మంత్రి నారా లోకేష్ ఆలోచనల మేరకు పాఠశాలలల్లో విద్యాప్రమాణాలను పెంపొందించడం ద్వారా ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్యను పెంచేలా కృషి చేస్తున్నామన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు, డిప్యూటీ సిఎం పవన్ కళ్యాణ్ నాయకత్వంలో అభివృద్ధిలో రాజీలేకుండా ప్రజలకు మౌళిక సదుపాయాలు కల్పిస్తున్నామని తెలిపారు. నిర్మాణ స్థలం చదును చేయకపోవడం, బూటు కాళ్ళతో శంఖుస్థాపన కార్యక్రమాలు నిర్వహించడం పై ప్రజలు అసహనం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో దుర్గ గుడి కమీటీ సభ్యులు వెలగపూడి శంకరబాబు, మున్సిపాలిటి టిడిపి అధ్యక్షులు అనుమోలు ప్రభాకరరావు, మండలాధ్యక్షులు కోయా ఆనంద్, కూటమి నాయకులు, కార్యకర్తలు, అధ్యాపకులు పాల్గొన్నారు.

యలమంచిలి శ్రీకాంత్ చట్ట విరుద్ధ కార్యకలాపాలకు పాల్పడుతున్నాడు

- మంత్రులను, ప్రజాప్రతినిధులను, రాష్ట్ర ప్రభుత్వాన్ని తప్పుదారి పట్టిస్తున్నాడని ఆరోపణ

-ఆంధ్రప్రదేశ్ కబడ్డీ అసోసియేషన్ అధ్యక్షుడు జి. వెంకటరెడ్డి

విశాలాంధ్ర - విజయవాడ, స్పోర్ట్స్: ఆంధ్రప్రదేశ్ కబడ్డీ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శిగా చెప్పుకుంటున్న యలమంచిలి శ్రీకాంత్ చట్ట విరుద్ధమైన కార్యకలాపాలకు పాల్పడుతున్నాడని ఆంధ్రప్రదేశ్ కబడ్డీ అసోసియేషన్ అధ్యక్షుడు జి. వెంకటరెడ్డి గురువారం విడదల చేసిన ప్రకటనలో పేర్కొన్నారు. యలమంచిలి శ్రీకాంత్ చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడుతూ మంత్రులను, ప్రజాప్రతినిధులను, రాష్ట్ర ప్రభుత్వాన్ని తప్పుదారి పట్టిస్తున్నాడని ఆరోపించారు.ఆంధ్రప్రదేశ్ హైకోర్టు ఆదేశాల ప్రకారం రిట్ పిటిషన్ నెం.14519/2025లో భాగంగా, 2025 మే 17న నిర్వహించిన ఆంధ్రప్రదేశ్ కబడ్డీ అసోసియేషన్ ఎన్నికలపై స్టే విధించబడిందని, అలాగే 2023 మే 31న ఎన్నికైన ఆంధ్రప్రదేశ్ కబడ్డీ అసోసియేషన్ కార్యవర్గమే కొనసాగాలని హైకోర్టు మధ్యంతర ఉత్తర్వులు జారీ చేసిందని తెలిపారు.ఇలాంటి పరిస్థితుల్లో హైకోర్టు మధ్యంతర ఉత్తర్వులతో కొనసాగుతున్న రాష్ట్ర కబడ్డీ అసోసియేషన్ (నమోదు నెం.115/2010) కార్యవర్గాన్ని సంప్రదించకుండా, అధ్యక్షుడికి సమాచారం ఇవ్వకుండా 51వ జాతీయ బాలుర కబడ్డీ ఛాంపియన్‌షిప్ నిర్వహణకు యలమంచిలి శ్రీకాంత్ సిద్ధమవుతున్నాడని పేర్కొన్నారు. అసోసియేషన్ నియమ నిబంధనల ప్రకారం రాష్ట్రంలో ఎలాంటి క్రీడా కార్యక్రమాలు నిర్వహించాలన్నా అధ్యక్షుడికి తెలియజేయాల్సి ఉంటుందని, అలాగే ఆంధ్రప్రదేశ్ హైకోర్టు స్పష్టమైన ఆదేశాలు లేకుండా 51వ జాతీయ బాలుర కబడ్డీ ఛాంపియన్‌షిప్ నిర్వహించడం సాధ్యం కాదని జి. వెంకటరెడ్డి తెలిపారు. కోర్టు వ్యవహారాన్ని ప్రభుత్వ పెద్దలకు, ప్రజాప్రతినిధులకు తెలియజేయకుండా జాతీయ బాలుర కబడ్డీ ఛాంపియన్‌షిప్ పేరుతో నిధుల సేకరణకు యలమంచిలి శ్రీకాంత్ పాల్పడుతున్నట్లు తమకు సమాచారం అందిందని ఆయన పేర్కొన్నారు. కోర్టు ఉత్తర్వుల ప్రకారం కొనసాగుతున్న ఆంధ్రప్రదేశ్ కబడ్డీ అసోసియేషన్ కార్యవర్గానికి వ్యతిరేకంగా, ధనార్జన లక్ష్యంగా చట్ట విరుద్ధ కార్యకలాపాలకు పాల్పడుతున్న యలమంచిలి శ్రీకాంత్‌కు ఎటువంటి సహాయ సహకారాలు అందజేయవద్దని గౌరవనీయులైన క్రీడాశాఖ మంత్రి మరియు ప్రభుత్వ పెద్దలను జి. వెంకటరెడ్డి కోరారు. రాష్ట్ర కబడ్డీ క్రీడాకారుల భవిష్యత్తును దృష్టిలో పెట్టుకుని, అసోసియేషన్ నియమాలు, కోర్టు ఉత్తర్వులను అతిక్రమించే యలమంచిలి శ్రీకాంత్ లాంటి వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని ఆయన విజ్ఞప్తి చేశారు.

నగరంలో 'గాంధీ పర్వతం బ్యాడ్ గాళ్స్' చిత్ర యూనిట్ సందడి

విశాలాంధ్ర విజయవాడ లబ్బీపేట : విజయవాడలో ప్రసిద్ధిగాంచిన గాంధీ పర్వతాన్ని బ్యాడ్ గాళ్స్ చిత్ర యూనిట్ సందర్శించింది.గాంధీ పర్వతం నుంచి సిటీ అందాలను వీక్షించి సెల్ఫీలు దిగారు. గాంధీ పర్వతానికి వచ్చిన సందర్శకులు చిత్ర యూనిట్ తో సెల్ఫీలు దిగేందుకు పోటీపడ్డారు. అనంతరం చిత్ర ప్రమోషన్ లో భాగంగా ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ప్రముఖ మ్యూజిక్ డైరెక్టర్ అనుకు రూబెన్స్ మాట్లాడుతూ దర్శకుడు మున్నా ధూళిపూడి ఒక చక్కటి సందేశాత్మక చిత్రాన్ని నిర్మించడం జరిగిందన్నారు. ఈ చిత్రానికి ఆస్కార్ అవార్డు గ్రహీత చంద్ర బోస్ అద్భుతమైన పాటలు రచించగా వాటికి తనదైన శైలిలో సంగీతాన్ని అందజేయడం జరిగిందన్నారు. ఈ చిత్రానికి సంబంధించి ఇప్పటికే విడుదలైన రెండు పాటలకు ప్రేక్షకుల నుంచి విశేష స్పందన లభించడం ఎంతో సంతోషంగా ఉందని తెలిపారు. 30 రోజుల్లో ప్రేమించడం ఎలా అనే చిత్రంలో నీలి నీలి ఆకాశం పాట సక్సెస్ అయిందని ప్రేక్షకులు ఆ పాటను ఎంతగానో ఆదరించాలని చెప్పారు. బ్యాడ్ గర్ల్స్ చిత్రంలో కూడా అన్ని పాటలు వినసొంపుగా ఉంటాయని, ప్రతి ఒక్కరిని అలరిస్తాయని ఆయన తెలియజేశారు. తాను విజయవాడలోని గాంధీ పర్వతాన్ని మొదటిసారి వీక్షించానని, గాంధీ పర్వతం పైనుంచి సిటీని చూస్తుంటే చక్కగా ఉందని తాను కూడా సెల్ఫీ దిగానని విజయవాడ గాంధీ హిల్ ను ఎప్పటికీ మర్చిపోలేనని ఆయన పేర్కొన్నారు.. అనంతరం చిత్ర దర్శకుడు మున్నా ధూళిపూడి మాట్లాడుతూ నేటి సమాజంలోని ఎంతోమంది అమ్మాయిల నిజజీవిత కథలతో స్ఫూర్తి పొంది ఈ చిత్రాన్ని తీయడం జరిగిందన్నారు. ఇంటి నుంచి పారిపోయిన నలుగురు అమ్మాయిలు సింగపూర్లో ఎలా ఎంజాయ్ చేశారు ఆ తర్వాత జరిగే పరిణామాలు ఏంటి అనేది చిత్ర కథాంశమని అన్నారు.బ్యాడ్ గాళ్స్ చిత్రానికి పేరు పెట్టామని అయితే ఈ చిత్రంలో ఏ విధమైన అసభ్యకర సన్నివేశాలు ఉండవని, ప్రేమ కామెడీ సన్నివేశాలు పుష్కలంగా ఉన్నాయని ప్రతి ఒక్కరూ చూడదగ్గ చిత్రమని ఆయన వివరించారు. విజయవాడ నగరం నుంచి తమ చిత్ర ప్రమోషన్ ప్రారంభించామని తొలుత దుర్గమ్మను దర్శించుకోవడం జరిగిందన్నారు. విజయవాడలో ప్రసిద్ధిగాంచిన గాంధీ పర్వతాన్ని వీక్షించడం తమకు ఆనందంగా ఉందని, విజయవాడ సిటీ అత్యద్భుతంగా ఉందన్నారు.... అనంతరం హీరోయిన్స్ పాయల్ చెంగప్ప ,రోషిని మాట్లాడుతూ దర్శకుడు మున్నా చెప్పిన కథ విన్న వెంటనే ఈ చిత్రంలో హీరోయిన్స్ గా నటించేందుకు అంగీకరించినట్లు తెలిపారు. చిన్నచిన్న పాత్రలకే పరిమితమైన తమకు ఈ చిత్రం ద్వారా హీరోయిన్స్ అవకాశం లభించడం తమకెంతో సంతోషంగా ఉందన్నారు. అనంతరం హీరో లు మోయిన్, రోషన్ సూర్య మాట్లాడుతూ దర్శకుడు మున్నా బ్యాడ్ గాళ్స్ చిత్రంలో హీరోలుగా నటించే అవకాశం ఇచ్చారని అన్నారు. ఈ చిత్రంలో కామెడీ ప్రేమ సన్నివేశాలు ప్రేక్షకులను అలరిస్తాయని పేర్కొన్నారు. కుటుంబ సమేతంగా ఈ చిత్రాన్ని వీక్షించ వచ్చని వారు తెలియజేశారు. డిసెంబర్ 25వ తేదీన తమ చిత్రం ప్రేక్షకుల ముందుకు రానుందని అఖిలాంధ్ర ప్రేక్షకులు చిత్రాన్ని వీక్షించి విజయవంతం చేయాలని వారు కోరారు.

సాంస్కృతిక పోటీల్లో కేబీఎన్ ప్రతిభ

విశాలాంధ్ర-విజయవాడ (వన్‌టౌన్): ఇటీవల విశ్లేషక్ 2 కె 25 పేరుతో పి.బి.సిద్ధార్థ ఆర్ట్స్ అండ్ సైన్స్ కాలేజీ నిర్వహించిన అంతర కళాశాలల సాంస్కృతిక పోటీల్లో తమ విద్యార్థులు పలు విభాగాల్లో బహుమతులు గెలుచుకున్నట్లు కేబీఎన్ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ జి.కృష్ణవేణి చెప్పారు. గురువారం కళాశాలలో జరిగిన అభినందన కార్యక్రమంలో ఆమె మాట్లాడుతూ జానపద నృత్య విభాగంలో తమ విద్యార్థులు అలీ, హాసిని, బాలు, సుధీర్ ప్రథమ బహుమతి పొందినట్లు చెప్పారు. శాస్త్రీయ నృత్య విభాగంలో వై.కావ్య ద్వితీయ బహుమతి, రీల్స్ మేకింగ్ పోటీలో సాయిలత, శ్రావ్య, గౌతమి, నిఖిత, తన్మయి ద్వితీయ బహుమతి గెలుచుకున్నట్లు చెప్పారు. విజేతలను కళాశాల కార్యదర్శి డాక్టర్ టి.శ్రీనివాసు అభినందించారు. వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ కె.రామకృష్ణ, డ్రమటిక్ అసోసియేషన్ కో ఆర్డినేటర్ మణి కార్యక్రమంలో పాల్గొన్నారు.

ఏడు గంటలలోపే స్వీపింగ్ పూర్తి కావాలి : కమిషనర్

విశాలాంధ్ర-గుంటూరుసిటీ: గుంటూరు నగర ంలో ఉదయం 7 గంటలలోపే మెయిన్ రోడ్ల స్వీపింగ్ పూర్తి కావాలని, 7 తర్వాత ఇంటింటి చెత్త సేకరణ జరగాలని నగర కమిషనర్ పులి శ్రీనివాసులు ప్రజారోగ్య అధికారులను ఆదేశిం చారు. బుధవారం సంగడి గుంట, కాకాని రోడ్, వాసవి నగర్, సాయి నగర్, బస్టాండ్, నందివెలుగు రోడ్ తదితర ప్రాంతాల్లో పర్యట ించి పారిశుధ్య, అభివృద్ధి పనులను పరిశీలించి, సంబందిత అధికారు లకు తగు ఆదే శాలు జారీ చేశారు. ఉదయం 7 గంటల తర్వాత ట్రాఫిక్ పెరుగుతుందని, కనుక ఆ సమ యంలోపే మెయిన్ రోడ్ల శుభ్రం పూర్తి అయ్యేలా కార్యదర్శులు, ఇన్స్పెక్టర్లు బాధ్యత తీసు కోవాలన్నారు. నంది వెలుగు రోడ్ లో రైల్వే ట్రాక్ నుండి జాతీయ రహదారి వెంబడి డ్రైన్, రోడ్ ఆక్రమణలను తొలగించాలన్నారు. శాంతి నగర్ వైపు పీకలవాగు పై కల్వర్ట్ నిర్మాణ పనులు వేగంగా చేపట్టాలని డిఈఈ వెంకటరమణను ఆదేశించారు. డిఈఈలు కళ్యాణ రావు, హనీఫ్, వెంకటరమణ, ఆర్ఓ సాదిక్ బాష, ఎస్ఎస్ సాం బయ్య, ఇంజినీరింగ్, ప్రజారోగ్య, పట్టణ ప్రణాళిక అధికారులు, సచివాలయ కార్యదర్శులు పాల్గొన్నారు.

సెమీ క్రిస్మస్ వేడుకల్లో వితంతువులకు దిలీప్‌రాజా సాయం

విశాలాంధ్ర, తెనాలి : పెన్నీ మినిస్ట్రీస్ స్వచ్ఛంద సేవా సంస్థ సెమీ క్రిస్టమస్ వేడుకలు గురువారం రూరల్ మండలం పెదరావూరులోని సంస్థ ఆవరణలో జరిగాయి. సంస్థ వ్యవస్థాపకులు, సినీదర్శకుడు దిలీప్‌రాజా వితంతువులకు నూతన వస్త్రాలు, నిత్యావసరాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా జరిగిన సమావేశానికి సంస్థ డైరెక్టర్ ప్రదీప్ దోనూపూడి అధ్యక్షత వహించారు. వితంతువులను ఆదరించమని, నిన్ను వలె నీ పొరుగువారిని ప్రేమించమని క్రీస్తు బోధనల్లో ఉన్నాయని దిలీప్‌రాజా చెప్పారు. లేనివారికి సహాయం చేయడంలోనే నిజమైన క్రిస్టమస్ దాగివుందని ఆయన పేర్కొన్నారు. సంస్థ డైరెక్టర్ ప్రదీప్ దోనేపూడి మాట్లాడుతూ ఇప్పటికి రెండు దశాబ్దాలుగా పెన్నీ మంత్రిత్వశాఖలు మినిస్ట్రీస్ స్వచ్ఛంద సేవాసంస్థ కుష్ఠురోగులకు, ఎయిడ్స్ వ్యాధిగ్రస్తులకు, వితంతువులకు సహాయం చేస్తూనే వుందని తెలిపారు. కార్యక్రమంలో సహాయ దర్శకుడు నరేష్ దోనె, ఏషయ్య తదితరులు పాల్గొన్నారు.

గుండెపోటుతో లైన్ మెన్ మృతి

విశాలాంధ్ర-తాడేపల్లి : మంగళగిరి తాడేపల్లి కార్పొరేషన్ పరిధిలోని తాడేపల్లి విద్యుత్ శాఖలో లైన్ మెన్‌గా విధులు నిర్వహిస్తున్న సురేంద్ర(53) గురువారం తెల్లవారుజామున గుండెపోటుతో కన్నుమూశారు. ఆయన మరణ వార్త తెలుసుకున్న ఎలక్ట్రికల్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ సంజీవరావు, డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ సురేష్ బాబు, అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ లక్ష్మీనారాయణ సురేంద్ర భౌతికకాయాన్ని సందర్శించి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారి కుటుంబానికి ప్రగాఢ సంతాపాన్ని తెలియజేశారు. ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ సంజీవరావు మాట్లాడుతూ ఎలక్ట్రికల్ లైన్ మెన్ సురేంద్ర గుండెపోటుతో చనిపోవడం బాధాకరమని అన్నారు. వారి కుటుంబానికి డిపార్ట్మెంట్ అండగా ఉంటుందని అన్నారు. వారి కుటుంబంలో ఒకరికి ప్రభుత్వ ఉద్యోగం ఇవ్వనున్నట్లు తెలిపారు. మట్టి ఖర్చులకు రూ. 25 వేల ఆర్థిక సహాయం అందజేసినట్లు తెలిపారు. ఆయనకు భార్య, ఇద్దరు పిల్లలు ఉన్నారు. నివాళులర్పించిన వారిలో తాడేపల్లి, కుంచనపల్లి విద్యుత్ శాఖ సిబ్బంది ఉన్నారు.

ముఠా వర్కర్స్ యూనియన్ మహాసభ

విశాలాంధ్ర- తెనాలి : తెనాలిలో డాల్‌మిల్ ముఠా వర్కర్స్ యూనియన్ 5వ మహాసభ గురువారం చెంచు పేటలోని ప్రజా సంఘాల కార్యాలయంలో జరిగింది. ఈ సభకు చుక్కపల్లి శేషగిరిరావు అధ్యక్షత వహిం చారు. సిఐటియూ నాయకుడు కొల్లిపర బాబూ ప్రసాద్ మాట్లాడుతూ కార్మికులు తమ హక్కుల సాధన కోసం ఐకమత్యంగా పోరాడాలని పిలుపునిచ్చారు. పాలకులు యాజమాన్యాలకు అనుకూలంగా నిర్ణయాలు చేస్తూ కార్మికులను ఇబ్బందులకు గురి చేస్తున్నా రని ఆయన విమర్శించారు. లేబర్ కోడ్‌లు అమలు అయితే కార్మికులకు సమ్మె చేసే అవకాశం వుండదని చెప్పారు. ఈ నెల 31 నుండి జనవరి 4,2026 వరకు వైజాగ్‌లో 18వ అఖిల భారత మహాసభలు జరుగుతున్నవని అందులో దేశవ్యాప్తంగా కార్మికులు యెదురుకొంటున్న సమస్యలు చర్చించి పరిష్కా రానికి నిర్ణయాలు తీసుకోవడం జరుగుతుందని చెప్పారు. ఈ మహాసభలో కార్మికులు అందరూ పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. కార్యక్రమంలో వెంకటసుబ్బయ్య, వీరాంజనేయులు, చంద్రశేఖర్‌రావు, వాసు, శివనాగేశ్వరరావు, శ్రీనివాసరావు, చంద్రశేఖర్, తేజరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

నల్లబర్లీ పొగాకు సాగు చేస్తే కఠిన చర్యలు

విశాలాంధ్ర-వట్టిచెరుకూరు: పొగాకు సాగును ప్రభుత్వం నిషేధించిందని, ప్రభుత్వం జారీ చేసిన జీవో నెంబర్ 740ని అతిక్రమించి నల్లబర్లీ పొగాకు సాగుచేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని, రైతులు ఎవరు నల్లబర్లీ సాగు చేయవద్దని జిల్లా వ్యవసాయ అధికారి పద్మావతి తెలిపారు. మండల టాస్క్‌ఫోర్స్ టీం, ఆర్ఎస్కె సిబ్బంది ద్వారా నల్ల బర్లి సాగు చేయరాదని శిక్షణా కార్యక్రమాలు, కరపత్రాలు పంపిణీ, వివిధ మాధ్యమాల ద్వారా రైతులకు తెలియపరచినప్పటికీ ఇంకా కొంతమంది రైతులు నల్ల బర్లీ సాగు చేస్తున్నారు అని సమాచారం అందిందని గురువారం పెదనందిపాడు మండలం వరగాని, ప్రత్తిపాడు మండలం మల్లాయపాలెం గ్రామాల్లో వ్యవసాయ శాఖ జాయింట్ డైరెక్టర్ పర్యటించి రైతుల పేర్లను సేకరించి జిల్లా టాస్క్ ఫోర్స్ టీంకు పంపించడం జరుగుతుందని వారు తీసుకునే చర్యలు కు బాధ్యులు అవుతారని తెలిపారు. ఎవరు కూడా నల్లబర్లీ పొగాకు సాగు చేయరాదని రైతులకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మార్క్ ఫెడ్ మేనేజర్ నరసింహారెడ్డి, గుంటూరు సహాయ వ్యవసాయ సంచాలకులు ఎన్ మోహన్ రావు, మండల తహసిల్దార్ హేనప్రియా రైతులు పాల్గొన్నారు.

ఉరి వేసుకుని కౌలు రైతు ఆత్మహత్య

విశాలాంధ్ర-ఫిరంగిపురం : చెట్టుకు ఉరి వేసుకుని కౌలు రైతు ఆత్మహత్య చేసుకున్న సంఘటన మండలంలోని మేరికపూడి గ్రామ పొలాల్లో బుధవారం రాత్రి జరిగింది. స్థానికుల వివరాల ప్రకారం మేరికపూడి గ్రామానికి చెందిన షేక్ మస్తాన్‌వలి(బాబు)(69) ఐదు ఎకరాలు పొలం కౌలుకు తీసుకుని రెండు ఎకరాలలో పత్తి, మూడు ఎకరాలలో మిరప పంటలు పండించాడు. వాతావరణ ప్రభావం కారణంగా వేసిన పంటలు చేతికి రాకపోవడంతో పంటలు పండించేందుకు రూ.12 లక్షలు వరకు అప్పులు తీసుకువచ్చి పెట్టుబడి పెట్టాడు. పంట చేతికి రాకపోవడంతో అప్పుల బాధ తాళలేక గ్రామంలోని కౌలు పొలంలో చెట్టుకు ఉరి వేసుకుని మృతి చెందాడు. రాత్రి నుంచి పగలు వరకు మస్తాన్‌వలి ఇంటికి రాకపోవడంతో బంధువులు వెతికారు. మస్తాన్‌వలి పొలంలో ఉరి వేసుకుని మృతి చెందినట్లు సమాచారం తెలుసుకుని బంధువులు, భార్య, పిల్లలు కన్నీరుమున్నీరు అయ్యారు. మస్తాన్‌వలికి భార్య మహబూబి, ఇద్దరు కుమార్తెలు, ఒక కుమారుడు ఉన్నారు. అలాగే బుధవారం మధ్యాహ్నం గొల్లపాలెం గ్రామంలో మర్రి బొల్లయ్య(36) యువకుడు అప్పుల బాధ తట్టుకోలేక పురుగు మందు తాగి మృతి చెందిన సంఘటన అందరికీ విధితమే. కౌలు రైతులు వరుస మరణాలను రైతులు మండల ప్రజలు జీర్ణించుకోలేకపోతున్నారు. మృతి చెందిన కౌలు రైతుల కుటుంబాలను ప్రభుత్వం ఆదుకోవాలని గ్రామ ప్రజలు కోరుతున్నారు.

పాఠశాలకు క్రీడా పరికరాలు అందజేత

విశాలాంధ్ర - వినుకొండ : సుబ్బరాయుడు సులోచన మెమోరియల్ సేవా ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు టి.కృష్ణమోహన్ సభ్యుల ఆధ్వర్యంలో గురువారం స్థానిక నరసరావుపేట రోడ్డులోని మహాత్మ జ్యోతిబాపూలే బిసి గురుకుల పాఠశాల విద్యార్థులకు క్రీడా పరికరాలు అందజేశారు. ఈ సందర్భంగా ఫౌండేషన్ అధ్యక్షులు కృష్ణ మోహన్ మాట్లాడుతూ. పేద విద్యార్థులకు చదువుతోపాటు క్రీడలు కూడా ఎంతో అవసరమని, తద్వారా విద్యార్థులు శారీరకంగా, మానసికంగా దృఢంగా ఉంటారని, వారిలోని క్రీడా నైపుణ్యాలు వెలికి తీయాలంటే వారికి తగిన క్రీడా సామాగ్రి అవసరమని అన్నారు. అందువల్లే ఫౌండేషన్ ద్వారా క్రీడా పరికరాలు అందజేయడం జరిగిందన్నారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు వెంకటేశ్వర ప్రసాద్ మాట్లాడుతూ దాతల సహకారంతో విద్యార్థులకు క్రీడా పరికరాలు అందజేయడం అభినందనీయమన్నారు. ఎస్.కె మౌలాలి, ఏటీపీ యోగయ్య, పి ఈ టి. జోనా నాయక్, విద్యార్థులు మరియు ఉపాధ్యాయినీ, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

స్వయం ఉపాధి యువతకు అవగాహన నిర్వహించాలి : కమిషనర్

విశాలాంధ్ర-గుంటూరు సిటీ: రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు ప్రతి నెల 3వ శనివారం జరిగే స్వర్ణాంధ్ర-స్వచ్ఛ ఆంధ్ర (సాసా) కార్యక్రమం శనివారం పర్యావరణ రంగంలో ఉపాధి అవకాశాలు అంశంపై స్థానిక శ్రీవెంకటేశ్వర విజ్ఞాన మందిరంలో జరుగుతుందని, ఆయా డిపార్ట్మెంట్ల నుండి యువతకు ఉపాధి అవకాశాలు కల్పించే అంశాలను ప్రతిబింబించేలా నమూనాలు సిద్ధం చేసుకోవాలని కమిషనర్ పులి శ్రీనివాసులు తెలిపారు. గురువారం సాసా కార్యక్రమ ఏర్పాట్లపై జిల్లా అధికారులు, డిప్యూటీ కమిషనర్లు, విభాగాధిపతులతో నగరపాలక సంస్థ కమిషనర్ చాంబర్ లో సమావేశం జరిగింది. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ, స్వర్ణాంధ్ర-స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమాల్లో భాగంగా పర్యావరణ రంగంలో స్వయం ఉపాధి, వ్యవస్థాపకత మరియు ఆవిష్కరణలను బలోపేతం చేయడంపై యువతకు అవగా హన కార్యక్రమాలు చేయాలని ప్రభుత్వం మార్గదర్శకాలు జారీ చేసింద న్నారు. విద్యార్థులకు ఆయా అంశాలపై వ్యాస రచన పోటీలు కూడా నిర్వహించాలన్నారు. తెలిపారు. జిల్లా అధికారులు తమ శాఖలకు సంబంధించిన స్టాల్స్‌ని ఏర్పాటు చేసుకోవాలని తెలిపారు. సమా వేశంలో అదనపు కమిషనర్ చల్లా ఓబులేసు, ఏపిపిసిబి, ఎస్సీ కార్పో రేషన్, ఎస్ఈఈడిఏపి, మెప్మా, విద్యాశాఖ, ఏపిసిపిడిసిఎల్, అగ్రికల్చర్, హార్టి కల్చర్, నెహ్రూ యువ కేంద్రం జిల్లా అధికారులు, ఐటీసి ఫినిష్ నారాయణ, జిఎంసి డిప్యూటీ కమిషనర్లు, విభాగాధి పతులు, సాలిడ్ వేస్ట్ మేనేజ్మెంట్ స్పెషలిస్ట్ అనిల్ కుమార్ పాల్గొన్నారు.

ఈ-ఆఫీస్ ఫైల్స్ పరిష్కారంలో జీఎంసీ కమిషనర్‌కి మొదటి స్థానం

విశాలాంధ్ర-గుంటూరు సిటీ: రాష్ట్ర స్థాయిలో కార్పోరేషన్ల కేటగిరిలో 11,348 ఈ-ఆఫీస్ ఫైల్స్ ని అతి తక్కువ సమయంలో, అధిక సంఖ్యలో పరిష్కరించి, గుంటూరు నగరపాలక సంస్థ కమిషనర్ పులి శ్రీనివాసులు మొదటి స్థానాన్ని దక్కించుకున్నారు. గురువారం రాష్ట్ర పురపాలక ముఖ్య కార్యదర్శి సురేష్ కుమార్ రాష్ట్ర సచివాలయంలో ఈ-ఆఫీస్ ఫైల్స్ పరిష్కారంపై రాష్ట్ర స్థాయిలో కమిషనర్ల ర్యాంక్ నివేదికని ప్రకటించారు. ఫైల్స్ నిర్వహణ, పరిష్కారంలో పారదర్శకతకై రాష్ట్ర ముఖ్యమంత్రి ఆదేశాల మేరకు ఈ-ఆఫీస్ వినియోగంలో రాష్ట్ర స్థాయిలో గుంటూరు నగరపాలక సంస్థ కమిషనర్ పులి శ్రీనివాసులు 1 రోజు 6 గంటల వ్యవధిలేనే అధిక మొత్తంలో ఎక్కువ ఫైల్స్ ని పరిష్కరించి రాష్ట్రంలోని నగర కమిషనర్లలో మొదటి స్థానంలో ఉన్నారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ గతంలో నగరపాలక సంస్థ విభాగాల నుండి మ్యానువల్ ఫైల్స్ నిర్వహణకు అధికారులు, సిబ్బంది అలవాటు పడి ఉన్నారని, ప్రభుత్వ నిర్దేశిత మార్గదర్శకాలకు అనుగుణంగా ఎప్పటికప్పుడు అధికారులు, సిబ్బందికి అనేక మార్లు అవగాహన కల్గించి, పూర్తి స్థాయిలో అన్ని ఫైల్స్ ఈ-ఆఫీస్ ఫైలింగ్ విధానాన్ని నూరు శాతం అమలులోకి తెచ్చామన్నారు.

రోప్ స్కిప్పింగ్ పోటీలో కుంచనపల్లి క్రీడాకారుల ప్రతిభ

విశాలాంధ్ర-తాడేపల్లి : ఈ నెల 12 తేదీ నుంచి 14 తేదీ వరకు ముంబై రాష్ట్రంలోని రాయగడ జిల్లా అలీబాగ్ నగరంలోని ఆర్‌సీఎఫ్ స్పోర్ట్స్ కాంప్లెక్స్‌లో ఐఆర్ఎస్ఎఫ్ ఇండియన్ రోప్ స్కిప్పి ంగ్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో జరిగిన జాతీయ స్థాయి స్కిప్పింగ్ పోటీలలో కుంచనపల్లి గీతాంజలి స్కూ లుకు చెందిన చెందిన సిహెచ్ మోక్ష అండర్ 12 బాలికల విభాగంలో స్పీడ్ డబుల్ అండర్ ఈవెం ట్‌లో సిల్వర్ ఫ్రీస్టైల్ ఈవెంట్‌లో గోల్డ్, డబుల్ డచ్ టీం ఈవెంట్‌లో గోల్డ్ మెడల్ సాధించింది. టి.హేమ శివశంకర్ అండర్ 12 బాలుర విభాగంలో ఫ్రీస్టైల్ ఈవెంట్‌లో బ్రోంజ్ మెడల్, స్పీడ్ అండ్ డబుల్ అండర్ రిలేలో గోల్డ్ మెడల్ సాధించారని కోచ్, జిల్లా రోప్ స్కిప్పింగ్ కార్యదర్శి తిరుపతిరావు తెలియచేస్తూ వారికి అభినందనలు తెలిపారు.

క్రీస్తు బోధనలు అనుసరణీయం: డీఎంహెచ్ఓ

విశాలాంధ్ర-మంగళగిరి : మంగళగిరి గణపతి నగర్‌లోని ఇందిరానగర్ యూపీహెచ్‌సీలో గురువారం హెల్త్ సెంటర్ ఆధ్వర్యంలో సెమీ క్రిస్టమస్ వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా జరిగిన వేడుక సభకు హెల్త్ సెంటర్ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ పి. అనూష అధ్యక్షత వహించారు. ముఖ్యఅతిథిగా డీఎంహెచ్ఓ డాక్టర్ కె.విజయలక్ష్మి హాజరయ్యారు. ఈ సందర్భంగా క్రిస్మస్ కేక్ కట్ చేశారు. అనంతరం ఆమె మాట్లాడారు. యేసుక్రీస్తు ప్రపంచ మానవాళికి శాంతి సందేశాన్ని ఇస్తూ ఎన్నో బోధనలు చేశారని క్రీస్తు బోధనలు ప్రతిఒక్కరూ అనుసరణీయమ న్నారు. డిప్యూటీ డీఎంహెచ్ఓ డాక్టర్ అన్నపూర్ణ మాట్లాడుతూ ప్రేమ, కరుణ, జాలి, దయ, క్షమాగుణం, ఓర్పు, సహనంతో కొనసాగిన ఏసు జీవితం అందరికీ అనుసరణీయమని అన్నారు. ఈ కార్యక్రమంలో డీపీఎంఓ డాక్టర్ సుజాత, ఎన్సీడీసీడీ ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ రోహిణి, లెప్రసీ డీపీఎంఓ జోసెఫ్, కుప్పురావు కాలనీ యూపీహెచ్‌సీ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ శ్రీనివాస్, డాక్టర్ గిరిధర్ తదితరులు పాల్గొన్నారు.

తాళ్లూరు గ్రామాల్లో పొలం పిలుస్తోంది

విశాలాంధ్ర -పెదకూరపాడు: మండల పరిధిలోని బలుసుపాడు తాళ్లూరు గ్రామాలలో పొలం పిలు స్తుంది కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్ర మంలో వ్యవసాయ అధికారి డి క్రిష్ణయ్య పాల్గొని మాట్లాడుతూ రబీ మొక్కజొన్న, మినుము పంట పొలాలను పరిశీలించారు. రబీ లో వేయదగిన పంటలు, స్థానిక అనుకూల రకాలు గురించి వివరించారు. నీటి లభ్యత ఆధారంగా పంటల సరళి ఉండాలని, మార్కెట్ అవకాశలను బట్టి పంటలు నాటలని సూచించారు. నల్లమేకల సాంబశివరావు(సర్పంచ్), రాయ వరపు ఉమామహేశ్వరరావు (ఎం పి టి సి), గంటా పాపయ్య,గ్రామ వ్యవసాయ సహాయకురాలు కోనూరు ఫణిశ్రీ,గ్రామ ఉద్యాన సహాయకులు కొలికపూడి పవన్ కళ్యాణ్, ఆయాగ్రామ రైతు పాల్గొన్నారు.

భక్తిశ్రద్ధలతో మహాన్యాస పూర్వక ఏకాదశి రుద్రాభిషేకం

విశాలాంధ్ర - పెదకూరపాడు: మండల పరిధిలోని 75తాళ్లూరు అవధూత అయోధ్య స్వామి ఆశ్రమంలో కాశి అన్న పూర్ణేశ్వర విశ్వేశ్వర స్వామి ఆలయములో గురువారం భక్తిశ్రద్ధలతో భక్తులచే వేద పండితులు ఆదిత్య శర్మ, నుదురుపాటి హనుమంత శర్మ ఆధ్వర్యంలో మహాన్యాస పూర్వక ఏకాదశి రుద్రాక్షకాలు భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఉదయం గణపతి పూజతో ప్రారంభించి శివలింగానికి ఏకాదశి దుద్రాభిషేకాలు పంచామృత శాఖాలు, అన్నాభిషేకాలు, పోలాభిషేకాలతో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం విచ్చేసిన భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆశ్రమ కమిటీ నిర్వాకులు ఆలయ కమిటీ నిర్వాహకులు పాల్గొన్నారు.

పాఠశాలలకు పరికరాల వితరణ

విశాలాంధ్ర-.యడ్లపాడు: లింగరావుపాలెం లోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు గ్రామానికి చెందిన నంబూరు నరసింహారావు రూ. 15 వేల విలువైన క్రీడా సామాగ్రిని గురువారంఅందజేశారు. గ్రామంలోని ప్రాథమిక పాఠశాలకు రూ. 15 వేల విలువైన సౌండ్ సిస్టం స్పీకర్ బాక్స్‌ను అందజేశారు. ఈ సందర్భంగా నరసింహారావు మాట్లాడుతూ పాఠశాలలోని విద్యా ర్థులు దాతలు అందించిన సౌకర్యాలను వినియోగించు కొని వృద్ధిలోకి రావాలని ఆకాంక్షించారు. జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యా యులు కేవీ రామిరెడ్డి, ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు షేక్ నజీర్ అహ్మద్, నంబూరు నరసింహారావు, నంబూరు శివరామకృష్ణ, తోకల సత్యనారాయణ, ఉపాధ్యాయులు వి. శ్రీనివాసరావు, ఎస్. వర ప్రసాద్ రెడ్డి, ఎం. కిరణ్ కుమార్, కే. హేమలత, వి విజయ హారతి , కోటేశ్వరమ్మ తదితరులు పాల్గొన్నారు.

పల్స్ పోలియో కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి

విశాలాంధ్ర-రాజుపాలెం: ఈనెల 21న జరిగే పల్స్ పోలియో కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని డాక్టర్ రవితేజ నాయక్ అన్నారు. మండల ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలోని సిబ్బందికి గురువారం అవగాహన సదస్సు కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మండలంలో 3985,మంది 5,ఏళ్ళలోపు చిన్నారులకు 23,పల్స్ పోలియో బూత్ లలో ఆరోగ్య సిబ్బంది పల్స్ పోలియో చుక్కలను వేస్తారని తెలిపారు. ఒకవేళ ఎవరైనా చిన్నారులకు పోలియో చుక్కలు వేపించడం మరిచిపోయి ఉంటే 22,23, తేదీల్లో ఇంటింటికి తిరిగి ఆరోగ్య సిబ్బంది వేస్తారని చెప్పారు. సంచార జాతులు,నిర్మాణ స్థలాలు,ఇటుక బట్టీలు, ప్రాంతాల్లో ఉన్న చిన్నారులకు పోలియో చుక్కలు వేయడానికి ఒక ప్రత్యేకమైన మొబైల్ టీం ను ఏర్పాటు చేశామని చెప్పారు. ఈ కార్యక్రమంలో కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ వసంతరావు, మండల ఆరోగ్య పర్యవేక్షకులు పి.జీవన రావు, ఏఎన్ఎంలు ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

ప్రజా సమస్యలు పరిష్కరించేందుకే సర్వసభ్య సమావేశం

విశాలాంధ్ర-ఫిరంగిపురం : మండలంలో ఆయా గ్రామాల్లో ప్రజా సమస్యలు పరిష్కారానికి మండల అభివృద్ధిపై దృష్టి సారించేందుకు ప్రభుత్వ సూచనల మేరకు సర్వసభ్య సమావేశం నిర్వహించాల్సిన అవసరం ఎంతైనా ఉందని సర్వసభ్య సమావేశానికి గైర్హాజరు కాకుండా ఎంపీటీసీలు, సర్పంచ్‌లు, వివిధ శాఖలకు చెందిన అధికారులు, మండల అధికారులు ఐక్యంగా పాల్గొని అభివృద్ధి దిశగా ముందుకు సాగాలని ఎంపీపీ షేక్ సహేలా నర్గీస్ అన్నారు. గురువారం ఎంపీపీ అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో ఆయా గ్రామాలకు చెందిన ఎంపీటీసీలు, సర్పంచ్‌లు పలు అంశాలపై చర్చించారు. అదేవిధంగా వివిధ శాఖలకు చెందిన మండల స్థాయి అధికారులు మండలంలో సీసీ రోడ్లు, పచ్చదనం, పరిశుభ్రత, సీజనల్ వ్యాధులు పలు కీలక అంశాలపై చర్చించారు. సమావేశంలో అందరూ సానుకూల స్పందన ఇచ్చినట్లు ఎంపీడీఓ శివసుబ్రమణ్యం అభినందనలు తెలిపారు. స్థలం ఉండి ఇంటి నిర్మాణం చేసుకునే వారు, స్థలం లేని వారు ఈ నెల 28వ తేది లోపు ఆయా గ్రామ సచివాలయాల్లో దరఖాస్తులు అందజేయాలని ఎంపీడీఓ సూచించారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ జె.ప్రసాదరావు, డిప్యూటీ ఎంపీడీఓలు కొల్లి విష్ణువర్ధన్ రావు, వెంకటేశ్వర్లు, ఆయా గ్రామాలకు చెందిన సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, ఎంఈఓ సుభాని, ఏపీఎం నాగేశ్వరరావు, ఏపీఓ కిరణ్మయి, పంచాయితీ రాజ్ శాఖ ఏఈ వెంకటేశ్వరరావు, ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

పేద వృద్ధులకు అన్నదానం

విశాలాంధ్ర- దుర్గి: మండల కేంద్రమైన దుర్గిలో శ్రీసత్యసాయి మందిరంలో గురువారం జాతీయ నారా యణ సేవా కార్యక్రమం వైభవంగా నిర్వహిం చారు. మందిరంలో ఉదయం ఓంకా రమ్, సుప్రభాతం, మందిరం చుట్టూ స్వామివారి నామ సంకీర్తన, మధ్యా హ్నం భజన,నారాయణ సేవ కార్యక్రమాలు చేపట్టారు. పిడుగురాళ్ళ వ్యవసాయా ధికారి సంధ్యారాణి, మురళీ కృష్ణ కుమారులు దినేష్ సాయి, మోక్ష సాయి,గోపవరపు వెంకటరత్నం (ముటుకూరు)వృద్ధులకు అన్నదానం చేయగా అరిగెల వెంకటనర్సయ్య (ధర్మవరం),దార్ల వీరభద్రస్వామి(దుర్గి) గారెలు, స్వీట్లు పంపిణీ చేశారు. నారాయణ సేవ పథక నిర్వాహకులు పలుచూరి వెంకట సుబ్బారావు, నగేష్,శ్రీదేవి,శకుంతల, పి.శ్యామల, తదితరులు పాల్గొన్నారు.

గ్రాండ్ క్రిస్మస్ వేడుకల్లో పాల్గొన్న శాసనసభ్యులు కన్నా

విశాలాంధ్ర- సత్తెనపల్లి : సత్తెనపల్లి పట్టణం ఐ ఎం ఏ ఫంక్షన్ హాల్ లో పట్టణ పాస్టర్లు ఏర్పాటు చేసిన. గ్రాండ్ క్రిస్మస్ వేడుకలో ఎమ్మెల్యే కన్నా లక్ష్మి నారాయణ పాల్గొన్నారు. క్రిస్మస్ కేక్ కట్ చేసి ప్రజలకు శుభాకాంక్షలు తెలిపారు. ప్రేమ, కరుణ క్రీస్తు బోధనలు అనుసరణీయమన్నారు. అందరు ఆనందంగా పండుగ జరుపుకోవాలని కోరారు. ఈ కార్యక్రమం లో సీనియర్ నాయకులు డి నాగేశ్వరరావు, కెవి భాస్కర్ రెడ్డి, కె. శ్రీనివాసరావు, రాజు, సిహెచ్ శ్రీనివాసరావు,మస్తాన్ వలి, అంబిక వివిధ హెూదాల్లో వున్న రాష్ట్ర జిల్లా నియోజకవర్గ పట్టణ వార్డు మండల గ్రామ నాయకులు కార్యకర్తలు, మత పెద్దలు పాల్గొన్నారు.

టైఫాయిడ్ టీకాలు సద్వినియోగం చేసుకోండి

విశాలాంధ్ర- మాచర్ల : ఇండియన్ మెడికల్ అసోసియేషన్, లైన్స్ క్లబ్ ఆఫ్ చెన్నకేశవ మరియు రోటరీ క్లబ్ ఆఫ్ మాచర్ల వారిచే సంయుక్తంగా ఏర్పాటు చేయబడిన ప్రత్యేక వ్యాధి నిరోధక టైఫాయిడ్ టీకా శిబిరాన్ని కిడ్స్ పాఠశాలలో ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు రామకృష్ణ శాస్త్రి, ఇండియన్ మెడికల్ అసోసియేషన్ ప్రెసిడెంట్ డాక్టర్ కొండవీటి రామకోటయ్య, లైన్స్ క్లబ్ ఆఫ్ చెన్నకేశవ అధ్యక్షులు జి. రాజశేఖర్ రెడ్డి, కార్యదర్శి మేడం పుల్లారావు, రోటరీ అధ్యక్షులు తుమ్మల సత్యప్రసాద్, భారత్ బయోటిక్ లిమిటెడ్ ప్రతినిధి రాజశేఖర్ హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కేవలం రూ. 100లకు పాఠశాలలోని విద్యార్థులకు టైఫాయిడ్ టీకాలను అందుబాటులో ఉంచినట్టు తెలిపారు. ఈ టీకా వలన పిల్లలకు వ్యాధి నిరోధక శక్తి పెరిగి, జ్వరాలు రాకుండా ఉంటాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో రోటరీ ఎలక్ట్ ప్రెసిడెంట్ పఠాన్ నాగూర్ వలి, కొమెరా నాగేశ్వరరావు, పాఠశాల ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులు, పిల్లల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

స్వర్ణాంధ్ర స్వచ్ఛాంధ్ర నూతన వాహనం ప్రారంభం

విశాలాంధ్ర -సత్తెనపల్లి : సత్తెనపల్లి పట్టణం రఘురామ్ నగర్ ప్రజావేదిక లో గురువారం ముప్పాళ్ల మండలానికి చెందిన స్వర్ణాంధ్ర స్వచ్ఛాంధ్ర నూతన వాహనాన్ని శాసన సభ్యులు కన్నా లక్ష్మి నారాయణ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ బాధ్యతగా మీ పరిసరాలను పరిశు భ్రంగా ఉంచుకోవాలన్నారు.గత ప్రభుత్వంలో చెత్త పై పన్ను వేశారు కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే చెత్త పై పన్ను తొలగించారన్నారు.స్వచ్ఛాంధ్రకోసం ప్రతి ఒక్కరు ముందుకు రావాలన్నారు.ప్లాస్టిక్ కవర్లు ప్లాస్టిక్ డబ్బాల నివారణకు స్వచ్ఛందంగా ప్రజలు చైతన్యంతో కట్టడి చేయాలన్నారు.కాలుష్య నివారణకు ప్రతి ఒక్కరూ ఒక మొక్కను నాటాలన్నారు. వివిధ హెూదాల్లో వున్న ప్రభుత్వ అధికారులు మరియు రాష్ట్ర జిల్లా నియోజకవర్గ పట్టణ వార్డు మండల గ్రామ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.